

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 317 పేజీలు: 12 వెల: 8.00



రాజ్యాంగాన్ని విమర్శించిన సావర్కర్: రాహుల్ గాంధీ

జమిలి బిల్లుకు అంత తొందర దేనికి?: అఖిలేష్ 9లో


## పాఠశాల విద్యలో 4 రకాల బడులు



### మెరుగైన ఫలితాల సాధనకే విద్యాసంస్కరణలు

### ప్రతి నాలుగు గ్రామాలకు ఒక మోడల్ స్కూలు: మంత్రి లోకేష్

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాల సాధనే ధ్యేయంగా విద్యా సంస్కరణలు అమలు చేయాలని మానవ వనరుల శాఖమంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.సంస్కరణల అమలులో పొరపాట్లు జరిగితే సంబంధిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి వెనుకాడమన్నారు. ఫలితాల విషయంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు స్కూళ్లతో పోటీపడాలని సూచించారు. ఇప్పుడు అమలు చేయకపోతే రాబోయే పదేళ్లల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు.ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఉపాధ్యాయుల సహకారంతోనే అది సాధ్యమవుతుందన్నారు. జీఓ117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, వంద రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మంత్రి ఉండవల్లి నివాసంలో నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. సంస్కరణల అమలులో కొన్ని పొరపాట్లు జరిగితే సంబంధిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి తాము వెనకాడమని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతిఏటా తగ్గుతూ వస్తోందని, డ్రాపవుట్స్ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ముస్లిం కుటుంబాల్లో ఈ సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. మృతి చెందిన ఉపాధ్యాయుల >>2

## జమిలి వచ్చినా ఎన్నికలు 2029లోనే

### ఒక దేశం, ఒకే ఎన్నికకు పూర్తి మద్దతు

### రాష్ట్రాన్ని ఎనర్జీహబ్‌గా మారుస్తున్నాం

### విజన్ 2047 డాక్యుమెంట్‌పై విస్తృత చర్చ జరగాలి: సీఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:**జమిలి అమల్లోకి వచ్చినా, ఎన్నికలు జరిగేది 2029లోనేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ముచ్చటించారు. జమిలిపై అవగాహన లేని వైఎస్సార్సీపీ పబ్బం గడుపుకోవటానికి ఏది పడితే అది మాట్లాడుతోందని ఆయన మండిపడ్డారు. వైఎస్సార్సీపీ నేతల మాటలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారన్నారు. వాళ్ల చేసే డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం అన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలతోపాటు ప్రతి చోటా దీనిపై చర్చ జరగాలని, విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలని అన్నారు.భవిష్యత్ తరాల బాగు కోసం చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు.తాను 1978 నుంచి అనేక ఎన్నికల్లో పోటీచేశాను కానీ, 93 శాతం సక్సెస్ రేటు, 57 శాతం ఓటు బదిలీని 2024 ఎన్నికల్లో మాత్రమే చూశానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సభలో అన్నారు. పవన్ కళ్యాణ్ వంటి మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. పాలన చేపట్టాక చూస్తుంటే మా ఊహలకన్న ఎక్కువ విధ్వంసం జరిగిందని తెలిసిందన్నారు. గాడితప్పిన పరిపాలనను చక్కదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని అన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం మూడువేల డాలర్ల కంటే తక్కువగా ఉందని, 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో హైటెకిసిటీ ప్రాంతానికి వెళ్లినప్పుడల్లా మేమందరం రాళ్లు మాత్రమే చూశామని.. మీరు మాత్రం అందులో ఒక విజన్ చూశారని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అంటుంటారని గుర్తుచేశారు. ఆ రోజు తాను అక్కడ ఒక సింగపూర్‌ను, దుబాయ్‌ను చూశానని.. న్యూయార్క్ వంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదనే ఆలోచన చేసి, ముందుకెళ్లాను అని చెప్పారు. 1996 నాటి ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు, 2020 నాటి పరిస్థితులు బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరి కళ్లకూ కనిపిస్తున్నాయన్న సీఎం,2047లోనూ ఇదే పునరా >>2

## తెలుగుజాతి ఖ్యాతి ఎన్టీఆర్

### రామారావు చలనచిత్ర వజ్రోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

### ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం శ్రమిస్తాం: సిఎం

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు జాతి ఉన్నంత వరకూ గుర్తుండే పేరు "ఎన్టీఆర్" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సినిమాల్లో ఎన్టీఆర్ అనేక పాత్రలు పోషించి మెప్పించారని చంద్రబాబు కొనియాడారు.ఆయనకు భారత రత్న అవార్డు కోసం కృషి చేస్తామన్నారు. రాముడు, కృష్ణుడు వంటి అనేక పాత్రలు పోషించి తెలుగువారు పూజించే స్థాయికి ఆయన ఎదిగారని చెప్పారు. ఎన్టీఆర్ రూపంలోనే దేవుళ్లను చూస్తున్నామని చంద్రబాబు అన్నారు. సుమారు 300 సినిమాల్లో నటించి ప్రజలను ఆయన అలరించాలని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విజయవాడ మురళీ రిసార్ట్స్‌లో జరుగుతున్న ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా "తారక రామం'- అన్నగారి అంతరంగం అనే పుస్తకాన్ని సీఎం చంద్రబాబు కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కలిసిఆవిష్కరించారు..ఎన్టీఆర్ గుర్తింపు కలిగిన కీలక పాత్రలో నటించిన తొలి సినిమా మన దేశం 1949లో విడుదలై ఇప్పటికి 75వత్సరాలు పూర్తయింది.ఈ సందర్భంగా ఈ పుస్తకాన్ని అభిమానులు ముందుకు తీసుకుని వచ్చారు.ఎన్టీఆర్ లిటరేచర్,సావనీర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ చైర్మన్ టీడీపీ సీనియర్ నేత,మాజీ ఎంఎల్‌సీ తొండెపు దశరధ్ జనార్దన్ తదితరులు ఈ పుస్తకాన్ని ప్రతిష్టాత్మకంగా కూర్పు చేసారు. అనేకాంశాలు ఈ పుస్తకాలు ఉన్నాయి.ఇంటర్ చదివే రోజుల్లో ఎస్ఆర్ఆర్ >>2

## 48గంటలు భారీ వర్ష సూచన

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలియచేసింది. ఆదివారం నాటికి ఇది అల్పపీడనంగా మారే సూచనలు ఉన్నట్టు ఐఎండీ అంచనా వేస్తోంది. అరేబియా సముద్రం దక్షిణ అండమాన్ మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉంది. డిసెంబర్ 15 నాటికి >>2

## ఎస్సీ ఉపవర్గీకరణపై రాజీవ్‌రంజన్ కమిటీ

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలలోని ఉప వర్గీకరణపై విచారణ చేసేందుకు గానూ ఏపీ ప్రభుత్వం విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ ఈ నెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జిల్లాల్లో సమావేశాలు నిర్వహించనున్నట్లు కమిషన్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ జిల్లాలలో కమిషన్ పర్యటిస్తుంది. దీనిలో భాగంగా జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఉప కులాల వర్గీకరణ అంశంపై వ్యక్తులు లేదా సంస్థల నుంచి నేరుగా వినతి పత్రాలను స్వీకరిస్తుందని పేర్కొంది. నేరుగా వినతులు సమర్పించలేని వారు విజయవాడ మొగల్రాజపురంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కార్యాలయాన్ని వ్యక్తిగతంగా లేదా తిరుగు రసీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా లేదా ఈ మెయిల్ ద్వారా జనవరి 9వ తేదీలోగా పంపాలని సూచించింది.

## సభ్యత్వ నమోదులో టిడిపి రికార్డు

**విజయవాడ, డిసెంబరు 14,ప్రభాత వార్తప్రతినిధి:** సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించిందని పార్టీ అధినేత, ఏపీ సీఎం,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సంఖ్య 73 లక్షలకు చేరుకుందని చెప్పిన ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను ఆయన అభినందించారు. టాప్5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు ఉన్నాయన్నారు.భారీగా కొత్త సభ్యత్వాలకు తోడుగా పెద్ద సంఖ్యలో యువత, మహిళల సభ్యత్వాలు నమోదైనట్లు చంద్రబాబు తెలిపారు. క్యాడర్ సంక్షేమంతో పాటు అందరి ఎదుగుదలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.

శనివారం ఉం డవల్లిలోని తన నివాసంలో అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన వారికే పదవులు దక్కుతాయని చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. పని తీరు ఆధారంగానే గుర్తింపు, పదవులు ఉం టాయని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. పార్టీలో ఊరికే ఉన్నామంటే కుదరదని, అలాంటి నేతలు ఎటువంటి పదవులు ఆశించకూడదని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు. టీడీపీ పార్టీని బలోపేతం చేస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొన సాగుతారని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రభుత్వ పనులు ఆపకుండానే టీడీపీ పార్టీకి ఈసారి సమయం కేటాయిస్తున్నట్లు చంద్ర బాబు చెప్పుకొచ్చారు. అలాగేపదవుల్లో ఉన్న నేతలు లేని నాయకులు సైతం నియో జకవర్గ స్థాయిలో పార్టీ కోసం కష్టపడాలని ఆయన సూచించారు. అలాంటి నాయకులనే గుర్తించి పైకి తీసుకొస్తామని ఆయన చెప్పుకొచ్చారు.



## మన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

### 75 సవరణలు తెచ్చిన కుటుంబ పార్టీ కాంగ్రెస్: లోక్‌సభ ప్రత్యేక చర్చలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశానికి కాంగ్రెస్‌చేసిన నష్టం అంతా ఇంతాకాదని, మాటల్లో చెప్పలేమని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాం గాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోడీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఇవి దేశం గర్వపడే లక్షణాలని అన్నారు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో రకాలుగాప్రయత్నించిందని విమర్శలుచేసారు. దేశాభివృద్ధిలో మహిళలపాత్ర ఎంచలేమని దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నిక య్యారన్నారు. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని, దేశం అభివృద్ధిచెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని, ఈ దేశాన్ని వికసిత్‌భారత్‌గా మా ర్చాలని, ప్రజలమధ్య ఐకమత్యం, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషి స్తున్నదని భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్పవిధానమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత స్వార్థ పరులవల్ల అనేక కష్టాలుపడ్డామని బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారన్నారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు మరికొందరు విషబీజాలు వేసారని ప్రధాని ధ్వజమెత్తారు.

## వైద్యసేవల్లో నిర్లక్ష్యంపై కొరడా

### క్రిమినల్ కేసులు సైతం పెడతాం

### సమష్టి కృషితో మాతా, శిశుమరణాల పూర్తిస్థాయి నియంత్రణ: కలెక్టర్ డా.లక్ష్మీశ

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాణంకంటే విలువైనది ఏదీ లేదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వ్యాఖ్యానించారు.వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ మాతా, శిశు మరణాలు సంభవించకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణతో అనేక పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నాయన్నారు. సమష్టి కృషితో మాతా, శిశు మరణాల పూర్తిస్థాయి నియంత్రణపై దృష్టిపెట్టాలని, వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ జి.లక్ష్మీశ . వైద్య, ఆరోగ్యశాఖ జిల్లాస్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో మాతా, శిశుమరణాలపై సమీక్ష నిర్వహించారు. గత అక్టోబర్‌లో నమోదైన ఒక మాతృ, రెండు శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించి, కారణాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసి, అమలు చేయాలన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా, పోషకాహారం తీసుకునేలా, వైద్య సేవలు పొందేలా ఆశా, ఏఎన్ఎం, అంగన్వాడీ, వైద్యులు.. ఇలా ప్రతిఒక్కరూ బృందంగా పనిచేయాలన్నారు. గ్రామస్థాయి సిబ్బంది గర్భిణీల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం, మందులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణీల ఆరోగ్యం వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, ముప్పు అధికంగా (హైరిస్క్) ఉన్నవారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అత్యంత అనుభవమున్న వైద్య నిపుణులతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఏ దశలోనైనా ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రుల వైద్యసేవల్లో నిర్లక్ష్యం రుజువైతే క్రిమినల్ కేసులు పెట్టేందుకూ వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డీజీ), స్వర్ణాంధ్ర 2047 సాకారానికి చేసే కృషిలో భాగంగా జిల్లాలో ప్రసూతి మరణాల రేటు (ఎంఎంఆర్)ను 15కంటే తక్కువకు చేర్చేలా కృషిచేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత పీహెచ్‌సీల వైద్యులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని మాతా, శిశు మరణాలను గణనీయంగా తగ్గించి, ఎన్‌టీఆర్ జిల్లాను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ఐ.ఇందుమతి, లైజనింగ్ అధికారి డా. ఎస్.పద్మావతి, డీపీహెచ్ఎన్‌వో డా. లిడియా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాతా, శిశు మరణాల పూర్తిస్థాయి నియంత్రణపై సమీక్షలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఇతర అధికారులు



శనివారం మీడియాతోన మాట్లాడుతున్న అల్లు అర్జున్

## చట్టాన్ని గౌరవిస్తా..

### అరెస్టు, జైలుపై ఏమీ మాట్లాడను..

### సంధ్య థియేటర్ ఘటనలో నా ప్రమేయం ఏదీ లేదు

### ఆ మహిళ కుటుంబాన్ని ఆదుకుంటా

### చంచల్‌గూడ జైలునుంచి విడుదలైన అనంతరం మీడియాతో అల్లు అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్ వద్ద పుష్ప సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం అరెస్టయిన టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. ఉదయం 6.40గంటలకు అల్లుఅర్జున్‌ను జైలు అధికారులు విడుదల చేయగా జైలు బయట అల్లు అర్జున్ అభిమానులు, సినీ ప్రముఖులు వేచివుండగా బన్నీ మాత్రం రెండవ గేట్ నుంచి తన తండ్రి అల్లు అరవింద్ కారులో నేరుగా జూబ్లీ హిల్స్‌లోగల గీతా ఆర్ట్స్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ కొంతసేపు వుండి బెయిలు ప్రక్రియకు సంబంధించిన విషయాలను న్యాయవాదులతో మాట్లాడి అనంతరం ఇంటికి వచ్చారు. తన ఇంటి వద్ద మీడియాతో మాట్లాడిన అల్లు అర్జున్ తన అరెస్టు తరువాత తనపై ప్రేమ చూపిన అభిమానులకు ధన్యవాదాలు చెబుతున్నానని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టవశాత్తూ జరిగిందేనని ఆయన మరోసారి తెలిపారు. ఇందులో తన ప్రమేయం లేదని, అయితే తాను చట్టాన్ని గౌరవిస్తానని ఆయన చెప్పారు. తన అరెస్టు, జైలుకు తరలింపు విషయంలో తాను ఏమీ మాట్లాడడనని బన్నీ తెలిపారు. ఈ విషయంలో చాలా మాట్లాడాలని వున్నా పరిధులకు లోబడి వుంటున్నానని ఆయన తెలిపారు. తాను 20యేళ్లుగా సంధ్య థియేటర్‌కు సినిమాలు చూసేందుకు వెళుతున్నానని, ఇప్పటివరకు 30 సార్లు థియేటర్‌కు వెళ్లివుంటానని ఆయన అన్నారు. ఇటువంటి దుర్ఘటన ఎన్నడూ జరగలేదని ఆయన తెలిపారు. ఈఘటనలో మరణించిన మహిళ కుటుంబాన్ని తాను వ్యక్తి గతంగా కలిసి పరామర్శిస్తానని, మాట ఇచ్చినట్లు సహాయం చేస్తానని ఆయన వెల్లడించారు. మరోవైపు అల్లు అర్జున్‌కు పరామర్శలు కొనసాగాయి. బాలకృష్ణ స్వయంగా ఫోన్‌చేసి అల్లు అర్జున్‌ను పరామర్శించారు. ప్రముఖ దర్శకులు, నిర్మాతలు దగ్గుబాటి సురేష్ బాబు, దిల్ రాజు, బిఎస్ఎ ప్రసాద్, సంగీత దర్శకుడు తమన్ అల్లు అర్జున్ ఇంటికి వచ్చి ఆయనను కలిసి పరామర్శించారు. ఎపికి చెందిన మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్‌లు కూడా అల్లు అర్జున్‌ను కలిసి పరామర్శించారు. వీరితో పాటు చిరంజీవి సతీమణి బన్నికి స్వయాన మేనత్త అయిన సురేఖ కూడా అల్లు అర్జున్‌ను కలిసి పరామర్శించారు.

**చంచల్‌గూడ జైలు నుంచి విడుదల ఆలస్యం కావడం వెనుక:** ఇదిలావుండగా చంచల్‌గూడ జైలు నుంచి అల్లు అర్జున్ విడుదల కావడం ఆలస్యం అయ్యేందుకు బెయిల్ ఉత్తర్వులు జైలు అధికారులకు ఆలస్యంగా అందడం కారణంగా హోంశాఖ చెబుతోంది.

## కాదంబరి అరెస్టులో గత సిఎంఒ కుట్ర!

### అడ్వొకేట్ జనరల్ వాదన

**విజయవాడ డిసెంబరు14 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ నటి కాదంబరీ జెత్వానీని అక్రమంగా అరెస్టు చేయడం వెనుక గత ముఖ్యమంత్రి కార్యాలయం కేంద్రంగా కుట్ర జరిగిందని అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. ఈ కుట్రలో పోలీసు ఉన్నతాధికారులు భాగస్వాములయ్యారని, సీఎంవో స్థాయిలో జరిగిన కుట్రకోణాన్ని వెలికితీయాలంటే పిటిషనర్లను అదుపులోకి తీసుకొని విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చట్ట నిబంధనలను పాటించాల్సిన పోలీసు ఉన్నతాధికారులు ఉల్లంఘనలకు పాల్పడినందున వారికి ముందస్తు బెయిలు ఇస్తే సమాజానికి తప్పుడు సంకేతాలు వెళతాయన్నారు. బెయిల్ పిటిషన్లను కొట్టేయాలని కోరారు. బాధితురాలు జెత్వానీ తరపు న్యాయవాదుల వాదనల కొనసాగింపునకు పిటిషనర్ల ప్రతివాదనల కోసం కేసు విచారణ ఈ నెల 19కి వాయిదా పడింది.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. పిటిషనర్ల విషయంలో తొందరపాటు చర్యలొద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యం తర ఉత్తర్వులను పొడిగించారు. తనపై తప్పుడు కేసు నమోదు చేసి వేధించారంటూ నటి జెత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఐపీఎస్‌లు కాంతిరాణా తాతా, విశాల్ గున్ని, విజయవాడ వెస్ట్‌జోన్ అప్పటి ఏసీపీ హనుమంతురావు ఇబ్రహీంపట్నం అప్పటి సీఐ/ఐఓ ఎం.సత్యనారాయణ, న్యాయవాది ఇనకొల్లు వెంకటేశ్వర్లు హైకోర్టులో పిటిషన్లు సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిం చారు. వైకాంగ్రెస్‌పార్టీ నేత కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు అందక ముందే జెత్వానీని కేసులో అక్రమంగా అరెస్టు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు వ్యూహం రచించారని పేర్కొన్నారు.



శనివారం 'తారక రామం'- అన్నగారి అంతరంగం పుస్తకాన్ని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో కలిసి ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు,పుస్తక కూర్పు టీడీ జనార్దన్

# తెలుగుజాతి ఖ్యాతి ఎన్టీఆర్

>> విజయవాడ కళాశాల విద్యార్థిగా ఉన్న ఎన్టీఆర్ మీసాలు ధరించి రూప్సి లక్ష్మీబాయిగా నటించి మెప్పించిన విశేషంతో సహా అనేకాంశాలు సృజించారు.ఎన్టీఆర్ నిర్మించిన ప్రయోగాత్మక చిత్రాలు పిచ్చి పుల్లయ్య,తోడుదొంగలు చిత్రాలతో పాటు,ఆయన నటించిన పౌరాణిక పాత్రలు,సామాజిక చైతన్య చిత్రాలు ఈ పుస్తకంలో ప్రస్తావించారు.ఎన్టీఆర్ దానవీర శూరకర్ణ నుంచి ఆయన చివరి పౌరాణిక చిత్రం శ్రీరామపట్టాభిషేకం,చారిత్రక చిత్రం సామ్రాట్ అశోక్, మధుర కవి శ్రీనాథ కవిసార్వభౌముడు, వాణి జ్యుడిగా మేజర్ చంద్రకాంత్ వంటి చిత్రాల గురించి విశ్లేషణాత్మక వ్యాసాలు ఇందులో సచిత్రాలతో ఉన్నాయి.ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఎన్టీఆర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని సీఎం చంద్రబాబు అన్నారు. 1945మద్రాసు రైలు ఎక్కిన తర్వాత ఎన్టీఆర్ జైత్రయాత్ర ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. ఆ రోజుల్లో ఎన్టీఆర్ 10సార్లకు పైగా సినిమాల్లో నటించేవారని చెప్పారు. ఓ వైపు రాముడు, కృష్ణుడు వంటి దేవుళ్ల పాత్రలు చేస్తూనే మరోవైపు రావణాసురుడు, దుర్యోధనుడు వంటి పాత్రలను సైతం పోషించి మెప్పించారని కొనియాడారు. దాన వీర సూర కర్ణలో మూడు పాత్రలు చేసి అందరి మన్ననలు పొందారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. బిఏ సుబ్బారావు,ఆయనతో పనిచేసిన ప్రముఖ దర్శకులు,నిర్మాతలు,నటులు,సాంకేతిక నిపుణులు,పాత్రికేయులు,రచయితలు వెల్లడించిన అంశాలు బిఏ సుబ్బారావు, ఆట్లూరి పుండరీకాక్షయ్య, కృష్ణకుమారి, సి.నారాయణ రెడ్డి,సేకేటి శివరాం,తాతినేని ప్రకాశరావు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్, పీతాంబరం, రామలక్ష్మీఆర్వుద్ర.డీవీఎస్ రాజు,బీఎన్‌రెడ్డి, కొంపెల విశ్వం,గుడిపూడి శ్రీహరి,బిక్కి కృష్ణ,సత్తెనపల్లి రామ్మోహనరావు, బాపు-రమణ, మోహన్ గోటేటి, వినాయకరావు వంటి వారు రాసిన వ్యాసాలు ఇందులో ఉన్నాయి.ఈ సభలో తెలుగు వారి ఆత్మగౌరవ పతాక,నటునకు బాష్యం చెప్పిన చరిత్ర లిఖిత అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు.ఇక చంద్రబాబు వక్తలకు అనుసరణీయం మాట్లాడుతూ జగద్విఖ్యాత మహానటుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించే అవకాశం తన అదృష్టమన్నారు. నందమూరి తారకరామారావు తొలి చిత్రం మనదేశం విడుదలై 75 ఏళ్లయిన సందర్భంగా ఈ వేడుక జరుపుకుంటున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మనదేశం చిత్ర నిర్మాత కృష్ణవేణి హాజరవడం విశేషమని అన్నారు. ఆమెకు ఇప్పుడు 102సంవత్సరాలని, ఆమె పట్టుదలను మెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంతో పట్టుదలతో రావడమే కాకుండా, ఎలాంటి డిప్రెషన్ లేకుండా ప్రశాంతంగా కూర్చున్నారని వివరించారు. దగ్గుబాటి సురేశ్, మాజీ ఎంపీ జయప్రద, ప్రభ, కృష్ణంరాజు అర్ధాంగి శ్యామల, ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, కేఎస్ రామారావు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో సమర్థంగా నిర్వహిస్తున్నందుకు టీడీ జనార్దన్ ను అభినందిస్తున్నానని తెలిపారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ లేకపోతే ఈ కార్యక్రమంలేదని అన్నారు. ఇదొక అపూర్వ ఘట్టం. గతేడాది ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు జరుపుకున్నాం. సంవత్సరంపాటు ఉత్సవాలు జరుపుకున్నాం. ఒక యుగపురుషుడు జన్మించినప్పుడు చరిత్ర అతడిని మర్చిపోదు. అందుకు ఎన్టీఆర్ ఒక ఉదాహరణ. ఒక దేశంలో అని కాదు... ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆయన శతజయంతి వేడుకలు జరుపుకున్నాం. మరోసారి ఆయన పేరిట సినీ వజ్రోత్సవ వేడుక ఏర్పాటు చేసుకోవడం,ఆయన గురించి మాట్లాడుకోవడం సంతోషదాయకమని అన్నారు.

**రాజకీయాల్లోనూ ఆయన హీరో:** సినిమాల్లో హీరోగా చేసినట్లే... రాజకీయాల్లోనూ నిజమైన హీరో అనిపించుకున్నారు. నేను ఆయనను కలిసిన తర్వాత నా పెళ్లి జరిగింది. ఆ తర్వాత ఆయనతో ఓసారి చర్చ జరిగింది. అప్పుడు ఆయన ఏం చెప్పారంటే 60 ఏళ్లు నేను కుటుంబం కోసం బతికాను. ప్రజలు నన్ను ఆదరించారు. తిరిగి నా శేషజీవితాన్ని ఈ ప్రజలకు అంకితం చేయాలనుకుంటున్నానని చెప్పి, రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఇప్పటికే 73 లక్షల మంది సభ్యత్వాలు తీసుకోవడం టీడీపీ శక్తికి నిదర్శనం. తెలుగుజాతి ఆత్మగౌరవం, పౌరుషం అంటే ఎన్టీఆర్ గుర్తొస్తారు. మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడు మేం కూడా ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరిక నిర్మూలనకు కృషి చేయడమే కాకుండా... ఆర్థిక అసమానతలను తగ్గించే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది" అంటూ చంద్రబాబు స్పష్టం చేశారు.

# జమిలి వచ్చినా ఎన్నికలు 2029లోనే

>> వృతం అవుతుందని అభిప్రాయపడ్డారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసే కార్యక్రమం కాదన్న ఆయన, భవిష్యత్తు తరాల బాగు కోసం చేసే ఈ ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రేపటి తరం భవిష్యత్తు కోసమే ఈ విజన్ 2047 అని స్పష్టంచేశార సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని తెలిపారు. ఈసారి పెట్టే కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఎన్నో మార్పులు తీసుకొస్తామని అన్నారు. సుదీర్ఘ సమీక్షలకు తావివ్వ కుండా ప్రశ్నలు సమాధానాల రూపంలో దీనిని నిర్వహిస్తామని తెలిపారు. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చించాల్సిన అంశాలపై అజెండా పంపి వాటిపై సమాధానాలు కోరతామన్నారు. తద్వారా సమయాన్ని సద్వినియోగం జరగటంతో పాటు మంత్రులు అధికారుల మధ్య ఇంట్రాక్షన్ పెరుగుతుందని అన్నారు. ఆనాడు చేసిన విజన్, పునాది కారణంగా హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే రాష్ట్రంగా తయారైందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. 1997లో 14 టాస్క్‌ఫోర్స్‌లు వేశాం. గంటల తరబడి కూర్చున్నాం. దేశంలో తొలిసారి ఓ విజన్ డాక్యుమెంట్‌ను తయా రుచేశాం. విజన్2020ను 1999, జనవరి 26న ఆవిష్కరించాం. దాని ఫలితాలను ఈ రోజు చూస్తున్నాం అని ముఖ్యమంత్రి అన్నారు. ఇదేవిధంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకార మవుతుందని, అందుకు మీరందరూ ప్రత్యక్ష సాక్షులు కావాలని కోరుకుంటున్నానని చెప్పారు. విజన్ డాక్యుమెంట్ ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలంటూ మేము ఒక పిలుపునిస్తే ఏకంగా 17 లక్షల మంది ఆన్‌లైన్లో తమ అభిప్రాయాలు తెలియజేశారని వివరించారు. 4.50లక్షల మంది పాఠశాల విద్యార్థులు, 38 వేల మంది కళాశాల విద్యార్థులు విజన్‌పై నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలు వెల్లడించారని, పారిశ్రామికవేత్తలు, నీతి ఆయోగ్, ఇంకా పలు సంస్థల సభ్యులతో దీనిపై సమీక్ష చేసి, అందరం కలిసి ఈ విజన్ డాక్యుమెంట్‌ను తయారుచేశామని వివరించారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగం, టెక్ ఇలా దేనికి సంబంధించిన ఉత్పత్తి అయినా ప్రపంచ మార్కెట్లో పోటీపడేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తామని ముఖ్యమంత్రి అన్నారు. స్వచ్ఛాంధ్ర మన జీవితంలో భాగం కావాలని, స్వచ్ఛమైన రాష్ట్రంతో పాటు స్వచ్ఛమైన ఆలోచనలూ ముఖ్యమని పేర్కొన్నారు. ఆలోచనలు కలుషితమైతే వాతావరణం కూడా కలుషితమవుతుందని పేర్కొన్నారు. డేటా భవిష్యత్‌లో గొప్ప సంపద అని పేర్కొన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని పనిచేయగలిగితే మన ఉత్పాదకత పెరుగుతుందని, సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. వీటన్నింటినీ సాకారం చేసేందుకు విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు తీసుకొచ్చామని వివరించారు. జాబ్ ఫస్ట్ విధానంతో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, సెమీ కండక్టర్ పాలసీ, ప్రైవేటు పార్కు పాలసీ, క్లీన్ ఎనర్జీ పాలసీ, డ్రోన్ పాలసీ, డేటా సెంటర్ పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, టూరిజం పాలసీలను తీసుకొచ్చామని వివరించారు. త్వరలో పర్యాటకానికి కొత్త ఊపు వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కనీసం 20 నుంచి 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రావాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నట్టు చెప్పారు. 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో విజన్ డాక్యుమెంట్ తయారు చేశామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో అధికార వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు పెడుతున్నామని తెలిపారు. వీటివల్ల 5 లక్షల మందికి ఉపాధి వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రం ఎనర్జీ హబ్‌గా తయారవుతుందని, ఇందులో 10 లక్షల కోట్లు పెట్టుబడులు రావాలని, 7 లక్షల 50 వేల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు వివరించారు. అమరావతి నిర్మాణంలో భాగస్వాములవుతూ ప్రభుత్వాన్ని నమ్మి 33 వేల ఎకరాలు భూమి రైతులు ఇచ్చిన ఘనత అమరావతి రైతులదని పేర్కొన్నారు. రైతులు గత అయిదేళ్లు బాధపడ్డారని, వారిపై కేసులను విత్‌డ్రా చేయడమే కాకుండా పాలసీలను పునరుద్ధరించి ఆ రైతులను అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఎక్కడైనా పరిశ్రమలు వస్తే రైతులను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. అగ్రీ టెక్ విధానాలతో రైతులకు న్యాయం చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సంకల్పించామని, అన్ని వాహనాలను ఈవీ వాహనాలుగా తయారు చేయాలని చూస్తున్నట్టు తెలిపారు. కరెంటు ఛార్జీల్లో ఆప్టిమైజేషన్ తీసుకురావాలని చూస్తున్నామని,గతేడాది 5 రూపాయల 19 పైసలుగా ఉన్న ప్రొక్యూర్‌మెంట్ సగటు వ్యయాన్ని ఈ ఏడాదికి నాలుగు రూపాయల 80 పైసలకు తగ్గించామని, ఇంకా తగ్గించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. నందమూరి తారకరామారావుని ఒకసారి గుర్తుచేసుకో వాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలుచేసి దేశ ఆర్థిక స్థితిని మార్చిన వ్యక్తి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప వారసత్వం మన దగ్గర ఉందన్నారు. ఇండియన్స్ ఇప్పటికే గ్లోబల్ లీడర్స్ అయ్యారని, గ్లోబల్ సిటిజన్స్ అయ్యే పరిస్థితికి వచ్చారని చెప్పారు. వివిధ దేశాల ప్రభుత్వాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ రాజ్యంలో కూడా మనవాళ్లే ముందున్నారని అన్నారు. 18 ఏళ్ల దొమ్మరాజు గుకేష్ అతి చిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్ కావడం తెలుగుజాతి సత్తాకు ప్రతీకన్నారు.

**అద్వానీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా :** ఆసుపత్రిలో చేరిన అద్వాణీ త్వరగా కోలుకోవాలని సీఎం ఆకాంక్షించారు. అద్వాణీతో తనకు దశాబ్దాల ఆస్పత్రిలో చేరిన అద్వానీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. అద్వానీ నాకు దశాబ్దాలుగా అనుబంధం ఉంది.



శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దిన ప్రత్యేక కార్యక్రమాల ముందస్తు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మంత్రి పార్థసారథి, ఐ అండ్‌పీఆర్ డైరెక్టర్ హిమాన్షు

# నేడు విజయవాడలో పొట్టి శ్రీరాములు సంస్మరణ

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఈనెల 15వ తేదీ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఆత్మార్పణ దినంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి శనివారం తుమ్మలపల్లివారి శ్రీక్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి తోపాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజలు తదితరులు హాజరవుతారు. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుందని.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు, అధికారులు, సిబ్బందికి సూచించారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా.. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# 48గంటలు భారీ వర్ష సూచన

>> ఇది అల్పపీడనంగా మారి 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ప్రభావంతో సోమవారం ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. మంగళవారం కోస్తా, రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు, చాలా చోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ, మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ చెప్పారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వల్ల ఆకాశం మేఘావృతం అవుతుండటంతో బాపట్ల జిల్లా తీర ప్రాంత రైతుల్లో గుబులు మొదలయింది. ఇటీవల కురిసిన వర్షాలకు నగరం, రేపల్లె, చెరుకుపల్లి, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో కోతకు వచ్చిన వరి పంట నేల వాలింది. కొద్ది రోజుల తరువాత మరోసారి వాయుగుండం ప్రభావం ఉందని హెచ్చరికలు వస్తుండటంతో రైతులు యంత్రాలతో పంట కోయించి ధాన్యాన్ని రహదారుల పైనే ఆరబెడుతూ పట్టాలు కప్పుకుంటున్నారు. కోత కోయించిన మరి కొందరు రైతులు వడ్లు ఆరకముందే వేగంగా కుప్పలు వేసేస్తున్నారు. రైతులు అందరూ ఒకే సారి కుప్పలు వేయించేందుకు ముందుకు వస్తుండటంతో కూలీల కొరత పెరిగింది. మరో వైపు పడిపోయిన వరి ని కోసేందుకు అధికంగా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. ఇంత చేసి ధాన్యం అమ్ముదామంటే గిట్టు బాటు ధర లేదని, గత ఏడాది కంటే ధర భారీగా తగ్గిందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు. రెండో పంట వేసే పరిస్థితులు లేవని వాపోతున్నారు.

# అల్లు అర్జున్‌ను ఫోన్ లో పరామర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ సీఎం చంద్రబాబు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఫోనో లో పరామర్శించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అరెస్టై బెయిల్‌పై జైలు నుంచి విడు దలైన ఆయన్ను ఫోన్‌లో సీఎం పరామర్శించారు. నిన్న అల్లు అరవింద్‌కు కూడా ఫోన్ చేసిన చంద్ర బాబు ధైర్యంగా ఉండాలని సూచించారు.

# పాఠశాల విద్యలో 4 రకాల బడులు

>> కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు. 300 పాఠశాలల్లో జీరో అడ్మిషన్లు నమోదయ్యాయని ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయుల సహకారం అవసరమని స్పష్టం చేశారు. ప్రభుత్వవిద్యలో ఎక్కడ లోపాలున్నాయో తెలుసుకొని సరిదిద్దుతామన్నారు. చిన్న పిల్లలు నాలుగైదు కిలోమీటర్ల నుంచి బడులకు రావడం కష్టమవుతున్నందునే జీఓ 117ను రద్దుచేసి, ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించామని చెప్పారు. ఉపాధ్యాయులపై అనవసరమైన యాప్‌ల భారం తగ్గించామన్నారు. ఇంకా అమలులో ఉన్న నాన్ అకడమికమ్ యాప్ ల బాధ్యతను తొలగించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ప్రతి నాలుగు గ్రామాలకు ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.కూటమి ప్రభుత్వంలో ఒక్క ప్రభుత్వ స్కూలు కూడా మూతపడకూడదు. ఒక్క టీచర్ సైతం తగ్గకూడదని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఫలితాల సాధన, హాజరుశాతం పెంపుదలకు ఉపాధ్యాయులు కృషిచేయాలని స్పష్టం చేశారు. ప్రవేశాలు పెంచేందుకు గ్రామాల పరిధిలోని బడిఈడు పిల్లల సమాచారంతో రిజిస్టర్ నిర్వహిస్తే బాగుంటుందని, గతంలో ప్రధానోపాధ్యాయులు చేసేవారని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల బదిలీల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని, ఏప్రిల్, మే నెలల్లో బదిలీలు, పదోన్నతులు నిర్వహిస్తామని డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. తరగతికి ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి నాలుగైదు గ్రామాలకు ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేసేలా కసరత్తు చేస్తున్నామని చెప్పారు. మెరుగైన ఫలితాల కోసం వందరోజుల పాఠ్యప్రణాళికను పకడ్బందీగా అమలుచేయాలని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యలో విధ్వంసం సృష్టించిన ఉత్తర్వులు-117 ను రద్దు చేసి, కొత్త విధానాన్ని తీసుకొచ్చేందుకు పాఠశాల విద్యాశాఖ ముసాయిదాను సిద్ధం చేసింది. ప్రస్తుతం ఉన్న ఆరు రకాల బడుల స్థానంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి నాలుగు రకాల పాఠశాలల వ్యవస్థను ప్రవేశపెటనున్నారు. ప్రాథమిక పాఠశాలలే మూడు రకాలుగా ఉండనున్నాయి. ప్రాథమికోన్నత , హైస్కూల్ ప్లస్ విధానాలను రద్దుచేసే అవకాశం ఉంది. ప్రస్తుతం హైస్కూల్ ప్లస్ పేరుతో 3-12 తరగతులు నిర్వహిస్తున్నారు. మండలానికి రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలంటూ గత ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకొచ్చింది. వీటిల్లో విద్యార్థుల ప్రవేశాలు తక్కువగా ఉండగా ప్రయోగశాలలు లేవు . రెగ్యులర్ అధ్యాపకులను నియమించలేదు. గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 117 కారణంగా ప్రాథమిక పాఠశాలల నుంచి 3,4,5 తరగతులను ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు మార్చేశారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 3448 ప్రాథమికోన్న , ఉన్నత పాఠశాలల్లోని 3,4,5 తరగతులకు చెందిన 2,43,540 మంది విద్యార్థులను తరలించారు. దీంతో 12,247 ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ పాఠశాలలు ఏకోపాధ్యాయ బడులుగా మారిపోయాయి. దీంతో చాలామంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటుకు వెళ్లిపోయారు. ఉన్నత, ప్రాథమికోన్నత బడులకు వెళ్లిపోయిన 3,4,5 తరగతులను తిరిగి వెనక్కి తీసుకురానున్నారు. పూర్వ ప్రాథమిక విద్య-1,2 , ఒకటి, రెండు తరగతులను కలిపి ఫౌండేషన్ స్కూల్‌గా పిలుస్తారు. వీటిలో 30 మంది విద్యార్థులకు ఒక సెకండరీ గ్రేడ్ టీచర్ చొప్పున కేటాయిస్తామని అధికారులు ప్రతిపాదించారు. కానీ ఉపాధ్యాయ సంఘాలు మాత్రం ప్రస్తుతం ఉన్న 20మందికి ఒక టీచర్ విధానాన్ని కొనసాగించాలని కోరాయి. పూర్వ ప్రాథమిక విద్య-1,2 ఒకటి నుంచి ఐదు తరగతులున్నవి బేసిక్ ప్రాథమిక పాఠశాలలు, విద్యార్థులు బడికి వెళ్లే మార్గంలో నదులు, వాగులు, వంకలు, జాతీయ రహదారులను దాటి వెళ్లాల్సి వచ్చినప్పుడు సామాజిక కేటగిరి కాలనీల్లో వీటిని నిర్వహిస్తారు. పాఠశాల యాజమాన్య కమిటీలు, గ్రామస్థుల అనుమతి మేరకు నిర్ణయం తీసుకుంటారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండే పూర్వ ప్రాథమిక విద్య-1,2 ఒకటి నుంచి ఐదు తరగతులను కలిపి మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా ఏర్పాటు చేస్తారు. వీటిలో ప్రతి తరగతికీ ఒక్కో టీచర్ చొప్పున గరిష్ఠంగా ఐదుగురిని ఇస్తారు. పిల్లల సంఖ్య 120 మించితే ప్రధానోపాధ్యాయుడి పోస్టు కేటాయిస్తారు. 6-10 తరగతులతో ఉన్న పాఠశాలలు ఉంటాయి. అంగన్‌వాడీలు పూర్వ ప్రాథమిక విద్య-1, 2 తో శాటిలైట్ ఫౌండేషన్ బడులుగా కొనసాగుతాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1-8 తరగతులు ఉండే ప్రాథమికోన్నత బడుల విధానాన్ని రద్దు చేయాలని ప్రతిపాదించారు. 6,7,8 తరగతుల్లోని విద్యార్థులను సమీపంలోని ఉన్నత పాఠశాలలకు తరలిస్తారు. ఒకవేళ ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్నత పాఠశాల లేకపోయినా, విద్యార్థులు వేళ్లేందుకు సహజ, కృత్రిమ అవరోధాలు ఏమైనా ఉంటే స్థానికంగానే ప్రాథమికోన్నత పాఠశాల నిర్వహిస్తారు. 6,7,8 తరగతుల్లో 30 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉంటే వాటిని ప్రాథమిక బడులుగా మారుస్తారు. ఇక్కడ ఉండే 6,7,8 తరగతుల విద్యార్థులను సమీపంలోని ఉన్నత పాఠశాలలకు తరలిస్తారు. ఒకవేళ 31 నుంచి 59 మంది విద్యార్థులు ఉన్నప్పుడు దాని గ్రేడ్ తగ్గించడమా? పెంచడమా? అనే దాన్ని స్థానిక పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. హైస్కూల్ ప్లస్‌లోని ఇంటర్మీడియట్‌ను ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖకు అప్పగిస్తారు. దీంతో హైస్కూల్ ప్లస్ విధానం ఉండదు.

**పదోన్నతులు కల్పించాలన్న ఉపాధ్యాయ సంఘాలు:** సెకండరీ గ్రేడ్ టీచర్లు 20ఏళ్లు పని చేసినా స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయుల పదోన్నతితోనే ఆగిపోతున్నారని, లెక్చరర్లు, డిప్యూటీ ఈవో స్థాయి వరకు పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విన్నవించారు. నాలుగైదు గ్రామాలను కలిపి ఏర్పాటు చేసే మోడల్ స్కూలుకు రవాణా సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక బడుల్లో తెలుగు మాధ్యమం అమలు చేయాలని పీఈటీలను నియమించాలని, అంతర జిల్లా బదిలీలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, అశోక్‌బాబు, వేపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 14/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 476091
2nd Prize Rs.7000/- 46085
3rd Prize Rs.3500/-
10773 19690 28285 36775 50412
52271 63780 69524 84413 89528
4th Prize Rs.200/-
1311 1323 2046 2197 3608
4021 5090 6328 7140 9796
5th Prize Rs.100/-
1898 1962 2296 3071 3105
4459 5140 6251 6272 8386
6th Prize Rs.50/-
0031 2177 3369 4654 6316 8526
0073 2362 3380 4677 6393 8546
0080 2391 3432 4815 6419 8727
0135 2415 3486 4856 6587 8736
0221 2462 3533 4916 6669 8839
0406 2477 3534 5235 6704 8953
0544 2518 3673 5263 6759 8956
0625 2603 3697 5333 6871 8984
1066 2618 3743 5337 6873 9082
1354 2838 3899 5394 7497 9408
1396 2911 3915 5558 7974 9435
1494 2992 4012 5767 8026 9750
1531 3134 4256 5896 8297 9813
1679 3174 4289 5921 8412 9895
1772 3189 4337 5981 8433 9901
1887 3191 4533 6011 8442
1980 3214 4597 6026 8465

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 038730
2nd Prize Rs.7000/- 58571
3rd Prize Rs.3500/-
01738 02190 11435 29414 29482
34732 39283 46462 62736 91374
4th Prize Rs.200/-
0957 3137 3345 5396 5581
6090 6911 8760 8780 9693
5th Prize Rs.100/-
0177 1398 2979 4432 4808
5498 6020 6813 7387 7571
6th Prize Rs.50/-
0110 2015 3903 5696 7218 8843
0385 2391 4170 5887 7224 8944
0400 2759 4207 6088 7279 8980
0423 2762 4473 6106 7425 9027
0535 2782 4728 6171 7690 9083
0594 2938 4836 6212 7700 9274
1044 2956 4860 6278 7705 9282
1183 3347 4894 6759 7902 9290
1364 3382 4960 6789 7966 9372
1377 3395 4999 7005 8170 9453
1669 3429 5088 7048 8319 9490
1716 3619 5165 7051 8399 9590
1742 3702 5438 7101 8541 9711
1769 3740 5495 7158 8553 9729
1905 3771 5551 7182 8633 9805
1929 3824 5562 7184 8686
1969 3840 5610 7215 8697

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 344767
2nd Prize Rs.7000/- 82997
3rd Prize Rs.3500/-
20018 30361 38058 58240 67445
74900 79433 79618 79905 90664
4th Prize Rs.200/-
2699 3578 3841 4268 4747
7522 8269 8590 8596 9197
5th Prize Rs.100/-
1316 3053 3902 5450 5648
5949 6383 6646 8862 9167
6th Prize Rs.50/-
0280 1923 3374 4996 6318 8680
0376 2041 3431 5163 6457 8814
0614 2212 3458 5165 6538 8905
0632 2339 3556 5185 6630 8936
0777 2353 3701 5426 6664 9053
0801 2363 3713 5480 6861 9064
0812 2554 3804 5570 6904 9157
0854 2621 3897 5650 6939 9372
0961 2700 3951 5716 7040 9502
1060 2717 4028 5808 7381 9532
1163 2794 4138 5811 7514 9579
1234 2830 4152 5816 7774 9580
1235 2870 4163 5822 7901 9680
1432 2991 4391 5905 7953 9686
1450 3105 4576 5946 8094 9890
1508 3138 4992 5986 8258
1748 3263 4995 6189 8588

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 682180
2nd Prize Rs.7000/- 17056
3rd Prize Rs.3500/-
17488 37445 37656 57228 57473
62619 64426 71310 87818 90440
4th Prize Rs.200/-
1471 3462 4187 5029 5635
5977 7091 8396 9044 9657
5th Prize Rs.100/-
0321 1257 1527 1561 1651
6829 8273 8804 9180 9366
6th Prize Rs.50/-
0005 1861 3645 5123 7209 8576
0033 1952 3677 5153 7231 8581
0291 2081 3776 5215 7262 8602
0422 2115 3827 5376 7298 8796
0430 2278 3836 5752 7337 8908
0817 2325 3929 5895 7428 8989
0957 2329 3941 5904 7490 9093
1122 2609 4062 5931 7638 9099
1261 2615 4110 6239 7748 9139
1369 2685 4190 6283 7806 9253
1417 2751 4298 6437 7893 9257
1467 3072 4572 6480 8192 9335
1730 3111 4619 6678 8259 9528
1749 3116 4859 6685 8264 9743
1756 3229 4932 6777 8307 9866
1819 3272 4973 7190 8445
1848 3310 5061 7201 8534

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 722622
2nd Prize Rs.7000/- 76265
3rd Prize Rs.3500/-
08636 09120 21452 49244 57539
58221 61194 62874 82859 97045
4th Prize Rs.200/-
0627 4065 4792 5427 5960
7022 7611 8539 8743 9618
5th Prize Rs.100/-
0584 5072 5858 6735 7432
7549 8287 8365 9041 9809
6th Prize Rs.50/-
0042 1845 4252 5485 7138 8862
0178 2022 4293 5507 7423 8876
0359 2047 4309 5588 7445 8879
0558 2250 4472 5667 7489 9158
0617 2352 4477 5748 7493 9197
0697 2460 4490 6058 7739 9213
0715 2559 4570 6104 7898 9284
0718 2765 4672 6134 8016 9365
0783 2802 4765 6153 8045 9721
0861 2871 4785 6368 8244 9753
0878 2924 4821 6374 8490 9755
1235 3196 4929 6755 8528 9813
1315 3458 4941 6850 8532 9896
1320 3845 4950 6944 8537 9933
1400 3891 5140 7002 8691 9984
1634 4031 5227 7011 8744
1658 4134 5263 7085 8783

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 332225
2nd Prize Rs.7000/- 53384
3rd Prize Rs.3500/-
14377 16995 17975 23105 29285
48020 73501 86544 97010 98520
4th Prize Rs.200/-
0371 0842 1968 2507 2815
3211 4376 4894 5363 6017
5th Prize Rs.100/-
0126 3754 3784 4788 6907
7272 7396 8590 9054 9328
6th Prize Rs.50/-
0474 2378 3725 5205 7196 8366
0937 2390 3843 5239 7199 8420
1050 2528 4167 5351 7214 8440
1115 2630 4317 5427 7313 8533
1141 2638 4387 5518 7315 8558
1259 2647 4393 5524 7357 8708
1273 2708 4397 5544 7403 8944
1503 2922 4406 5659 7407 9108
1669 2923 4560 5880 7506 9164
1678 3177 4585 5977 7596 9438
1846 3260 4637 6156 7860 9490
2006 3334 4657 6205 7871 9823
2019 3377 4799 6308 7976 9865
2052 3487 4849 6316 8193 9950
2053 3494 5026 6489 8214 9972
2062 3667 5043 6817 8290
2252 3696 5151 7112 8303

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 255240
2nd Prize Rs.7000/- 59601
3rd Prize Rs.3500/-
20875 40257 53694 53992 73051
77794 78711 87372 95698 97359
4th Prize Rs.200/-
0146 0619 1859 2549 4492
4608 5128 6646 6839 8385
5th Prize Rs.100/-
0405 0734 0735 1826 1958
2884 6598 8456 8864 9851
6th Prize Rs.50/-
0120 2398 3949 5658 6979 8395
0310 2554 3953 5792 7024 8497
0326 2559 3981 5882 7041 8756
0484 2664 4083 5883 7183 8890
1114 2934 4119 5939 7198 9003
1183 2972 4180 5955 7515 9157
1285 3005 4188 6047 7605 9179
1365 3022 4646 6082 7720 9294
1511 3094 4770 6189 7752 9354
1751 3260 4771 6209 7897 9477
1758 3265 4772 6390 7977 9500
1925 3309 4782 6404 7993 9519
1957 3353 4851 6434 8114 9607
2039 3373 5082 6562 8260 9631
2289 3623 5308 6573 8318 9680
2300 3685 5333 6826 8383
2362 3816 5399 6894 8384

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 458465
2nd Prize Rs.7000/- 04723
3rd Prize Rs.3500/-
11061 18389 19449 26701 31468
67086 71174 77642 85427 99111
4th Prize Rs.200/-
1009 1385 1539 3800 4532
5245 6201 6288 6517 9969
5th Prize Rs.100/-
0114 0205 0938 1319 3868
6055 6090 6422 7549 8052
6th Prize Rs.50/-
0097 1948 4017 5634 7102 8964
0171 2020 4023 5761 7149 9016
0333 2081 4437 5779 7380 9030
0416 2130 4501 5879 7415 9031
0574 2255 4514 6022 7688 9201
0685 2322 4750 6078 7748 9247
0783 2598 4777 6130 7784 9263
0928 2794 4800 6148 7875 9291
0952 2804 5023 6199 8096 9305
0976 2810 5105 6254 8318 9454
0996 3356 5183 6336 8328 9583
1233 3514 5230 6352 8431 9590
1390 3685 5443 6500 8496 9611
1441 3688 5529 6521 8500 9648
1683 3765 5536 6583 8831 9787
1776 3904 5583 6664 8839
1832 3992 5595 6960 8956

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 889847
2nd Prize Rs.7000/- 98066
3rd Prize Rs.3500/-
00620 10854 15688 16582 30982
58227 79180 79244 83440 94948
4th Prize Rs.200/-
3687 3871 4206 5010 5852
6808 7021 8152 9313 9618
5th Prize Rs.100/-
2815 5214 6805 7129 7153
7182 7535 7651 8260 9284
6th Prize Rs.50/-
0234 1835 3608 5142 6943 8938
0287 1848 3727 5222 7131 8943
0345 1961 3771 5384 7205 8987
0362 2022 3814 5400 7453 9113
0533 2394 3930 5415 7498 9137
0586 2508 4070 5527 7515 9148
0598 2614 4071 5669 7664 9256
0901 2698 4107 5787 7875 9260
0945 2812 4403 6105 7959 9385
1309 3025 4491 6135 8222 9485
1310 3066 4589 6184 8311 9500
1315 3195 4609 6185 8408 9657
1416 3362 4660 6302 8489 9698
1424 3406 4725 6467 8773 9884
1462 3526 4804 6539 8809 9963
1719 3547 4831 6664 8822
1766 3567 5123 6736 8849

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 615796
2nd Prize Rs.7000/- 61807
3rd Prize Rs.3500/-
10776 20187 21345 21600 58020
58244 63927 70694 78999 88321
4th Prize Rs.200/-
0161 0343 0464 1196 2050
2674 2915 3073 4697 8884
5th Prize Rs.100/-
0450 1585 1938 2274 3404
5654 5987 6932 7362 8104
6th Prize Rs.50/-
0024 1636 3816 5364 7254 8494
0075 1749 4094 5394 7277 8669
0241 1831 4209 5627 7297 8681
0280 1867 4252 5893 7405 8796
0445 1901 4284 5950 7433 9098
0469 2031 4342 5999 7686 9198
0662 2454 4383 6248 7754 9237
0666 2511 4677 6333 7769 9300
0751 2557 4715 6467 7827 9403
0829 2925 4934 6494 7828 9443
0852 2939 4968 6576 7864 9581
0874 2961 5023 6605 7896 9743
1025 3339 5043 6840 7897 9885
1032 3358 5215 6846 8117 9913
1178 3388 5217 7010 8366 9946
1267 3473 5272 7052 8368
1388 3504 5357 7244 8479

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 532807
2nd Prize Rs.7000/- 87289
3rd Prize Rs.3500/-
19578 21325 21744 32610 43280
54396 65284 76489 87920 98834
4th Prize Rs.200/-
0328 0803 1508 3208 4437
5931 9169 9461 9818 9927
5th Prize Rs.100/-
1339 3354 3760 4211 4648
5608 6163 6274 6620 7624
6th Prize Rs.50/-
0032 1547 3301 4486 6165 7935
0227 1630 3326 4893 6816 7951
0329 1821 3332 5025 6935 8109
0645 1882 3337 5104 6961 8135
0699 2217 3411 5230 6975 8315
0703 2292 3414 5326 7154 8461
0783 2403 3469 5348 7193 8520
0835 2405 3589 5524 7382 9043
0865 2414 3910 5537 7400 9048
0866 2430 4055 5625 7463 9053
1060 2496 4073 5636 7512 9149
1107 2499 4074 5709 7625 9314
1284 2597 4118 5825 7638 9384
1354 2719 4207 5910 7766 9649
1371 2775 4344 5993 7802 9828
1455 2895 4383 6051 7905
1472 3247 4461 6134 7928

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 831110
2nd Prize Rs.7000/- 64830
3rd Prize Rs.3500/-
18220 18851 29717 31571 42665
53487 64465 75434 86941 97456
4th Prize Rs.200/-
1188 1750 3841 3961 4649
6180 6707 7674 7680 8580
5th Prize Rs.100/-
0049 2002 3541 3564 4231
6450 7815 8249 9366 9657
6th Prize Rs.50/-
0013 1606 4220 5537 7587 9059
0014 1695 4299 5799 7735 9114
0082 2259 4318 5885 7832 9185
0303 2369 4331 5930 7878 9210
0424 2452 4345 5941 7914 9219
0431 2714 4369 5962 7943 9303
0574 2877 4437 6002 7975 9416
0591 2978 4504 6101 7999 9492
0669 3348 4651 6203 8055 9532
0670 3354 4662 6231 8492 9602
0848 3379 4680 6331 8579 9619
0885 3634 4706 6488 8697 9631
1102 3699 4774 7092 8890 9660
1160 3778 5047 7356 8934 9709
1295 3816 5118 7362 8961 9836
1301 4075 5223 7413 8984
1557 4103 5373 7553 9058


## వారం - వర్జ్యం

తేది : 15-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి మ.2.32
మృగశిర రా.2.19
వర్జ్యం : ఉ.9.08-10.37
దు.సా.4.11-4.55
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.00-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. విందు, వినోదాలు.

**వృషభం :** ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. సోదరుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** ఆదాయవ్యయాలలో సమతుల్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

**కర్కాటకం :** మీ అంచనాలు ఫలిస్తాయి. కృషి వ్యర్థము కాదు అన్న సంగతి కొన్ని సంఘటనలు వలన ఋజువు అవుతుంది.

**సింహం:** ప్రతిష్ఠకు పోకుండా చర్చలతో సమస్యలను పరిష్కరించుకుంటారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** ప్రత్యర్థుల రాజకీయ పలుకుబడి మీ విషయంలో పనిచేయదు. చర్చలు ఫలిస్తాయి.

**తుల :** మానసిక ప్రశాంతతకు గాను యోగా వంటి వాటిపైన దృష్టిని సారిస్తారు.

**వృశ్చికం:** గతంలో ఒదులుకున్న అవకాశాలను తిరిగి దక్కించుకునే యోచనలు చేస్తారు.

**ధనుస్సు:** వివిధ రకముల వృత్తుల వారు వ్యాపారులకు వ్యక్తిగత నైపుణ్యములను నిరూపించుకొంటారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** కుటుంబ సమస్యలు కొంత వరకు తీరుతాయి. బంధువుల నుండి మాట సహాయం పొందుతారు.

**మీనం :** సంఘసేవా కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

15-12Pg3exHMNWJQE.qxd:15-12Pg3exHMNWJQE.qxd 01/01/01 10:18 AM Page 1




# సీమలో రైలు మార్గం పనులు!

## - రైళ్ల నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 14,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గం,గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు-నంద్యాల సెక్షన్,బుగ్గానిపల్లె-క్రిష్ణమ్మకోన-పాణ్యం స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న రెండో రైలు మార్గం పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను రద్దుచేయడంతో పాటు మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు శనివారం వెల్లడించాయి. ఈ నెల 16 నుంచి 26వరకు గుంటూరు-డోన్ మధ్య తిరిగే నెంబర్ 17228పాసింజర్ రైలును ఈ నెల 17నుంచి 27వరకు డోన్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17227పాసింజర్ రైలు సర్వీసులను రద్దు చేశారు. వీటితో పాటు పూరి-యశ్వంతపూర్-పూరి,హౌరా-యశ్వంతపూర్-హౌరా,భువనేశ్వర్-యశ్వంతపూర్-భువనేశ్వర్ రైలు సర్వీసులను ఆయా నిర్ణీత తేదీల్లో నంద్యాల-ఎర్రగుంట్ల-గుత్తి ఫోర్ట్-అనంతపురంల మీదుగా మళ్లించామన్నారు.

# దువ్వాడకు 41ఎ నోటీసులు జారీ



**శ్రీకాకుళం, డిసెంబర్ 14 ప్రభాతవార్త** వైకాపా నాయకుడు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు టెక్కలి పోలీసులు 41ఏ నోటీసులను శనివారం మధ్యాహ్నం జారీ చేశారు. స్వయంగా దువ్వాడ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఈ నోటీసులను ఆయనకు అందజేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై దువ్వాడ శ్రీనివాస్ 11/22 సంవత్సరంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఈ వ్యాఖ్యలపై దువ్వాడపై చర్యలు తీసుకోవాలని టెక్కలికి చెందిన జనసేన నాయకుడు కణితి కిరణ్‌కుమార్ 11/24 తేదీన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పలు సెక్షన్లపై కేసు నమోదు చేయగా నేడు దువ్వాడకు 41ఏ నోటీసులను జారీ చేశారు. ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేస్తారనే సర్వత్రా నెలకొంది.

# కసి, పట్టుదలే ఎవరినైనా విజయం వైపు నడిపిస్తుంది!

## - మంత్రి పయ్యావుల కేశవ్

### - 5వేల మందికిపైగా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన
### మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



ఉద్యోగాలు పొందిన వారితో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కసి, పట్టుదలే ఎవరినైనా విజయంవైపు నడిపిస్తుందని తొలి ప్రయత్నంలోనే ఏదీ సొంతం కాదని అనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి అవిశ్రాంత కృషి చేస్తూనే ఉండాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని 5వేల మందికిపైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు ఆయన తన తనయులు పయ్యావుల విక్రమ్ సింహ్, పయ్యావుల విజయ్ సింహాలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ నిరుద్యోగులనుద్దేశించి తెలివి అనేది ఎక్కడో లేదని మనలోనే ఉంటుందని దాన్ని ఉపయోగించుకోవాలన్నారు. జీవితంలో ఎదగాలంటే ఎక్కడో ఒక దగ్గర మొదలు పెట్టాలన్నారు. జీతాలు తక్కువగా ఉందాలని ఆలోచించవద్దని ఎప్పుడూ కంఫర్ట్ జోన్‌లో ఉండాలని ఆలోచిస్తే అక్కడే నిలిచిపోతారని 2, 3 సంవత్సరాలు అన్నింటికీ ఓర్చుకొని పనిచేసి అనుభవం తెచ్చుకుంటే కంపెనీలే మీవెంట పడతాయన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగులు రావాలన్నదే తన ఉద్దేశమన్న మంత్రి పయ్యావుల కేశవ్ మరోమారు నిర్వహించే జాబ్ మేళాలో మరిన్ని పెద్ద కంపెనీలను తీసుకొస్తామన్నారు. ఇప్పుడు ఉద్యోగాలు రానివారు ఎవరూ బాధపడవద్దని అవసరమైతే ప్రభుత్వ ఖర్చుతో మీకు అవసరమైన నైపుణ్య ఇప్పించి ఉద్యోగస్తులను చేసే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండలో జాబ్ మేళా పెట్టాలని అనుకున్నప్పటి నుండి తనయులు విక్రమ్‌సింహ్, విజయ్‌సింహ్ పగలు రాత్రనక కష్టపడ్డారన్నారు. జాబ్ మేళాలో 60కుపైగా కంపెనీలు పాల్గొనగా 1,260 మంది ఉద్యోగాలు పొందగా వారికి మంత్రి స్వయంగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాల కోసం వచ్చిన వేలాది మందికి భోజన వసతి కల్పించారు. జాబ్ మేళాలో ఎలాంటి అలాంఛనీయ ఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ ఎ.శ్రీనివాస్ పర్యవేక్షణలో రూరల్, యుపీఎస్ సీఐలు సయ్యద్ చిన్నగౌస్, బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎసిబి శ్రీనివాసులు, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ పాపాల కారణంగా పడిపోయిన, చెడిపోయిన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్రానికి కొత్త కంపెనీలను తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రులం కంపెనీల చుట్టూ తిరుగుతున్నామన్నారు. కొత్త కంపెనీలు రాష్ట్రానికి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడమే కాకుండా ట్యాక్సుల ద్వారా ఆదాయం పెరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు డబ్బులు సమకూరుతాయన్నారు. గత ప్రభుత్వ విధానాలు, వేధింపులతో అనేక కంపెనీలు రాష్ట్రాన్ని వీడి పారిపోయాయన్న మంత్రి నేడు వారిలోవున్న భయాన్ని తొలగించి మేమున్నాం అన్న అభయమిస్తూ రాష్ట్రానికి తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వ వేధింపులు, బెదిరింపులతో కంపెనీలు భయపడిపోయాయని ఉరవకొండ ప్రాంతంలో వెయ్యి ఉద్యోగాలు రావాల్సిన చోట సగం ఉద్యోగాలు కూడా రావడంలేదన్నారు. ఇటుక ఇటుక పేర్చుకుంటూ పోయి నిర్మించిన వ్యవస్థను గత ప్రభుత్వంలో కొందరు నాయకులు బుల్డోజర్ తెచ్చి కూల్చివేశారని పయ్యావుల కేశవ్ విమర్శించారు. ఉరవకొండలో రాబోయే రోజుల్లో మహిళల కోసం ప్రత్యేక జాబ్‌మేళా నిర్వహిస్తామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి అన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాకు పురుషులకంటే మహిళలే అధికంగా వచ్చారని ఉద్యోగం వస్తుందన్న నమ్మకం వారిలో వచ్చిందన్నారు.

# సివిల్ డిఫెన్స్ సామాజిక బాధ్యత :డిఆర్ఎం విజయకుమార్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 14,ప్రభాతవార్త** సమాజంలో ప్రకృతి వైపరీత్యాలు,పౌర విపత్తులు సంభవించిన సమయంలో పౌరుల ప్రాణాలను రక్షించడం సామాజిక బాధ్యత అని డిఆర్ఎం ఎం విజయకుమార్ అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగణంలో దక్షిణ మధ్య రైల్వే,సదరన్ రైల్వే జోన్‌లకు చెందిన 130మంది వాలింటర్లు స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సివిల్ డిఫెన్స్ సంస్థకు చెందిన వాలింటర్లు వారం రోజుల నుండి నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలు ముగిసాయి. ఈ సందర్భంగా వ్యవస్థలో నిత్యం సంభవించే వివిధ రకాల దుర్ఘటనలు,రైలు ప్రమాదాలు,అగ్ని ప్రమాదాలు,బాంబు విస్ఫోటాలు, అపార్ట్‌మెంట్లలో సంభవించే ప్రమాదాలు, వరదలు, గ్యాస్ లీకేజీ వలన జరిగే ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సివిల్ డిఫెన్స్ వాలింటర్లు ప్రదర్శించిన ప్రదర్శనలు,కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సివిల్ డిఫెన్స్ జోనల్ కంట్రోలర్ ఉదయనాథ్ కోట్ల,అదనపు డిఆర్ఎం సుధాకర్,స్థానిక ఎమర్జెన్సీ అధికారి సుదర్శన్‌రెడ్డి, సీనియర్ సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌బాబు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం విజయకుమార్ రూ.20వేల నగదు అవార్డును,ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభినయానికి ప్రత్యేక షీల్డులను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో రైల్వే ఉన్నతాధికారులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,క్యాప్టిల్ అరోరా, పివి రామిరెడ్డి,మనోజ్, మంగాచార్యులు, ముఖేష్‌కుమార్ నగార్,వీరయ్య,డాక్టర్ మధుకుమార్, స్టేషన్ మేనేజర్లు,ఎంఎల్ మీనా, రవిశంకర్ అధిక సంఖ్యలో వివిధ విభాగాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




సివిల్ డిఫెన్స్ వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఆర్ఎం విజయకుమార్

# తిరుమల సమాచారం

## సుబుధేంద్రతీర్థస్వామికి పెద్దమర్యాద



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రాలయం రాఘవేంద్ర మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామి శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి, శిష్యులకు టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పారుపత్తేదార్‌హిమత్‌గిరి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 28న డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు ఈనెల 28వతేదీ శనివారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం జరగనుంది.

దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను 28న ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా టిటిడి ఇఒ శ్యామలరావుతో నేరుగా మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## మార్చినెల ఆర్జితసేవా టిక్కెట్లు 21న ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న మార్చి నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన వర్చువల్ విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 21వతేదీ శనివారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవాటిక్కెట్లు విడుదల చేస్తున్నారు. ఈ సేవా టిక్కెట్లలో ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదుకు అదేరోజు మధ్యాహ్నం 2గంటలకు మొదలవుతుంది. ఇక వర్చువల్ ఆర్జితసేవాటిక్కెట్లు కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం,

ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకారసేవా టిక్కెట్ల కోటా 23న సాయంత్రం 4గంటలకు విడుదల చేస్తారు. భక్తులు టిటిడి వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు. ప్రత్యేక పర్వదినాల్లో ఆర్జితసేవలు రద్దుచేయబడు తుంది. శ్రీవాణి, శ్రీవారిసేవ, అంగప్రదక్షణ, వృద్ధులు, దివ్యాంగులు ప్రత్యేక ప్రవేశదర్శనాలు టిక్కెట్లు కూడా విడుదల చేస్తారు.

# ఉద్యోగులకు 2025 సంవత్సరానికి సంబంధించి సాధారణ, ఐచ్ఛిక సెలవులను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2025 సంవత్సరానికి సంబంధించి సాధారణ, ఐచ్ఛిక సెలవులను ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. వచ్చే ఏడాది 2025కు సాధారణ, ఆప్షనల్ సెలవులను ప్రకటించింది. ఇందులో మొత్తం 23 సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొంది. ఇక 21 ఐచ్ఛిక సెలవులు ఉన్నట్లు తెలిపింది.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక వచ్చిన సాధారణ సెలవుల్లోనూ రిపబ్లిక్ డే, ఉగాది, శ్రీరామనవమి, మొహర్రం, ఇతర పండగలు ఆదివారాలు కలిపి ఉన్నాయి. అయితే జనవరి, ఏప్రిల్, ఆగస్టు మాసాల్లో మాత్రం నాలుగేసి రోజులు హాలీ డేస్ వచ్చాయి. ఏపీలో సాధారణ సెలవులు ఈ విధంగా ఉన్నాయి.**

2025న- జనవరి 13 (సోమవారం) - భోగి
జనవరి 14 (మంగళవారం) - సంక్రాంతి
జనవరి 15 (బుధవారం) - కనుమ
జనవరి 26 (ఆదివారం) - రిపబ్లిక్ డే
ఫిబ్రవరి 26 (బుధవారం) - మహా శివరాత్రి
మార్చి 14 (శుక్రవారం) - హోలీ
మార్చి 3 (ఆదివారం) - ఉగాది
మార్చి 31 (సోమవారం) - రంజాన్
ఏప్రిల్ 5 (శనివారం) - బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 6 (ఆదివారం) - శ్రీరామ నవమి
ఏప్రిల్ 14 (సోమవారం) - బి.ఆర్. అంబేద్కర్ జయంతి
ఏప్రిల్ 18 (శుక్రవారం) గుడ్ ఫ్రైడే
జూన్ 7 (శనివారం) - ఈదుల్ అజా (బక్రీద్)
జూలై 6 (ఆదివారం) - మొహరం
ఆగస్టు 8 (శుక్రవారం) - వరలక్ష్మీవ్రతం
ఆగస్టు 15 (శుక్రవారం) - స్వాతంత్ర్య దినోత్సవం
ఆగస్టు 16 (శనివారం) - శ్రీ కృష్ణాష్టమి
ఆగస్టు 27 (బుధవారం) - వినాయక చవితి
సెప్టెంబర్ 5 (శుక్రవారం) - ఈద్ మిలాదున్ నబీ
సెప్టెంబర్ 30 (మంగళవారం) - దుర్గాష్టమి
అక్టోబర్ 2 (గురువారం) - మహాత్మా గాంధీ జయంతి/విజయ దశమి
అక్టోబర్ 20 (సోమవారం) - దీపావళి
డిసెంబర్ 25 (గురువారం) - క్రిస్మస్

**ఇక 2025లో ఐచ్ఛిక సెలవులు**

జనవరి 1 (బుధవారం) - న్యూ ఇయర్
జనవరి 123 (సోమవారం) - హజ్రత్ అలీ పుట్టినరోజు
జనవరి 27 (సోమవారం) షాబ్‌ఇమెరాజ్
ఫిబ్రవరి 14 (శుక్రవారం) - షబే ఎ బరాత్
మార్చి 22 (గురువారం) షాహదత్ బీగ్ట్రి అలీ
మార్చి 28 (శుక్రవారం) - జుమాతుల్ వాడ / షాబ్‌ఇఖాదర్
ఏప్రిల్ 10 (గురువారం) మహావీర్ జయంతి
ఏప్రిల్ 30 (బుధవారం) - బసవ జయంతి
మే 12 (సోమవారం) - బుద్ధ పూర్ణిమ
జూన్ 15 (ఆదివారం) - ఈద్‌ఎగదీర్
జూన్ 27 (శుక్రవారం) - రథ యాత్ర
జూలై 5 (శనివారం) మొహర్రం
ఆగస్టు 15 (శుక్రవారం) - శ్రావణ పూర్ణిమ
సెప్టెంబర్ 21 (ఆదివారం) - మహాలయ అమవాస్య
సెప్టెంబర్ 9 (గురువారం) - యాజ్ దహుమ్ షరీఫ్ నవంబర్ 11 - కార్తీక పూర్ణమ
నవంబర్ 11 - గురునానక్ జయంతి
డిసెంబర్ 24 (బుధవారం) - కిస్మస్ ఈవ్
డిసెంబర్ 26 (శుక్రవారం) - బాక్సింగ్ డే
అక్టోబర్ 19 (ఆదివారం) నరక చతుర్ధి ఐచ్ఛిక సెలవులుగా ప్రభుత్వం ప్రకటించింది.

# సీడ్ యాక్సెస్ రహదారిని నేషనల్ హైవేలతో అనుసంధానం : మంత్రి నారాయణ



పశ్చిమ బైపాస్ నిర్మాణ పనుల్ని పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ట్రంక్ రోడ్లను 16వ నంబర్ జాతీయ రహదారితో మూడు చోట్ల అనుసంధానించేలా నిర్మాణాలు చేస్తున్నట్టు పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. రాజధాని నిర్మాణంతో పాటు రోడ్ల అనుసంధానంపై మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో ఈ 11, ఈ 13 రోడ్లు నిర్మించే ప్రాంతాలు, పశ్చిమ బైపాస్ నిర్మాణ పనుల్ని మంత్రి నారాయణ పరిశీలించారు. వెంకట పాలెం వద్ద కృష్ణా నదిపై నిర్మాణంలో ఉన్న విజయవాడ వెస్ట్ బైపాస్ పనులను మంత్రి పరిశీలించారు. రాజధాని పరిధిలోని రహదారులను అనుసంధానించేందుకు ఇప్పటికే లీ కన్సల్టెన్సీకి అధ్యయనం చేయాల్సిందిగా సూచించామని మంత్రి వివరించారు. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో తూర్పు నుంచి పశ్చిమానికి 16 రోడ్లు, ఉత్తరం నుంచి దక్షిణానికి 18 ప్రధాన రహదారులు వస్తున్నాయని మంత్రి వివరించారు. సీడ్ కేపిటల్ నుంచి ఎ11, ఎ13, ఎ15 ట్రంక్ రోడ్లను జాతీయ రహదారికి కలిపేలా డిజైన్లు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ రహదారుల నిర్మాణానికి ఎక్కువగా ఉన్న అటవీ భూములనే తీసుకుంటున్నామని ఈ రోడ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న వారు సహకరించాల్సిందిగా మంత్రి అభ్యర్థించారు. స్థానికులకు ఎక్కువ నష్టం లేకుండా చూస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... రాజధానిలో నిర్మాణాల కోసం ఇప్పటికే రూ. 21 వేల కోట్ల మేర పనులు చేపట్టేందుకు అనుమతి మంజూరైందని చెప్పారు. ఈ నెల 16 తేదీన మరో రూ.20 వేల కోట్ల మేర పనులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలియజేసే అవకాశం ఉందన్నారు. రాజధాని పరిధిలో రహదారుల నిర్మాణం వేగంగా పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి సంబంధించి లీ కన్సల్టెన్సీకి డీపీఆర్ రూపకల్పనకు ఇచ్చామని చెప్పారు. ఎయిమ్స్‌కి అనుకుని ఉన్న కొండ పక్కనే ఈ 13 రహదారి, డీజీపీ కార్యాలయం పక్క నుంచి ఈ 11 రహదారి వెళ్లేలా డిజైన్ చేస్తున్నామని వివరించారు. అతి తక్కువ భూ సేకరణ తో ఈ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. మొత్తంగా అమరావతి నుంచి 3 ట్రాంక్ రోడ్‌లు జాతీయ రహదారితో అనుసంధానం అవుతాయని మంత్రి నారాయణ తెలిపారు. రాబోయే 30 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని రాజధాని నిర్మాణం చేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి నిర్మాణానికి ఉన్న ఇబ్బందులను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ వస్తున్నామన్నారు.

# ధనుర్మాసం శ్రీకాళహస్తీశ్వరుని దర్శన వేళల్లో మార్పు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలను మార్పు చేసినట్లు ఇఓ డి.బాపిరెడ్డి శనివారం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. ఈ ఏడాది జనవరి 13న భోగి పండగ రోజు స్వామి వారి జన్మనక్షత్రం ఆరుద్ర వస్తుందన్నారు. ఆ రోజు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, నటరాజస్వామికి ప్రత్యేకాభిషేకాలు, గ్రామోత్సవం ఉంటుదని వివరించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రథమ కాలభికేం,(సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికేం,(సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం (ఏకాంతం), 10.30గంటలకు ఉచ్చికాల కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# వణికిస్తున్న చలి .. భయపెడుతున్న వానలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త** తూర్పు మండలాలను గత నెల రోజులుగా చలి వణికిస్తుంది. వానలు భయపెడుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా లేనివిధంగా ఈ ఏడాది డిసెంబర్ మాసంలో తుఫాన్లు చోటు చేసుకున్నాయి. డిసెంబర్‌మాసంలో మరో తుఫాను భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. భారీ వర్షాలతో చెరువులు నిండాయి. దాంతో గ్రామాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. ఉదయం మంచుదుప్పట్లో శ్రీకాళహస్తి అన్నట్లు మారింది. వాహన చోదకులు ఉదయం 9గంటల వరకు కూడా లైట్ల సహాయంతోనే వాహనాలు నడుస్తున్నాయి. ఇక వర్షాలు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి.

ఈ ఏడాది సాధారణ సగటు వర్షపాతం కన్నా అత్యధికంగా నమోదైంది.రెండు రోజులుగా కురిసిన వర్షాలతో శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. రైతులు భయం గుప్పిట్లో నలుగుతున్నారు. వేసిన పంటలకు వర్షాలు దెబ్బతీస్తున్నాయి. డిసెంబర్ మాసంలో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. పొగమంచులో శ్రీకాళహస్తి కప్ప బడింది. ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనబడలేదు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన పిడిఎఫ్ నేత బొర్రా గోపీమూర్తి



**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పీడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శనివారం తన పదవికి బొర్రా గోపీమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. వెలగపూడిలోని రాష్ట్ర అసెంబ్లీ భవన ప్రాంగణంలో శనివారం జరిగిన కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం బొర్రా గోపీమూర్తికి మండలి ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపి, శాసన మండలికి సంబంధించిన నియమ, నిబంధనలు, కార్యకలాపాల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ బొర్రా గోపీమూర్తికి మండలి తరపున ఛైర్మన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆపై శాసన మండలికి సంబంధించిన నియమ, నిబంధనలు, కార్యకలాపాల పత్రాలను ఎమ్మెల్సీకి ఛైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) ఎమ్మెల్సీలు కె.ఎస్. లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఉపాధ్యాయులు, నూతన ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు, అసెంబ్లీ సిబ్బంది హాజరయ్యారు. పీడీఎఫ్ పక్షాన శాసన మండలిలో ఉపాధ్యాయ.ప్రజల సమస్యలతో పాటు ప్రశ్నిస్తామన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో ప్రభుత్వంపై వత్తిడి చేస్తామన్నారు, ఈనెల 5న జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా గోపీ మూర్తి బరిలో నిలిచి విజయం సాధించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి గతంలో షేక్ సాబ్జి ఎమ్మెల్సీ ఉపాధ్యాయ కోటాలో ఉన్నారు. ఎమ్మెల్సీగా 2021 మార్చి 17న గెలిచిన షేక్ సాబ్జీ.. గతేడాది డిసెంబర్ 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ ఉపఎన్నిక అనివార్య మైంది. డిసెంబర్ 5న ఎన్నికల జరుగగా..డిసెంబర్ 9న కౌంటింగ్ జరిగింది. కాకినాడ, తూర్పుగోదావరి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలతో కూడిన ఈ నియోజకవర్గంలో మొత్తం 16,737 మంది ఓటర్లు ఉండగా.. 15,494 ఓట్లు పోలయ్యాయి. గోపీ మూర్తి 9,165 ఓట్లు సాధించగా.. ఎస్టయూకు చెందిన స్వతంత్ర అభ్యర్థి గంధం నారాయణరావుకు 5,259 ఓట్లు దక్కాయి. దీంతో గోపీ మూర్తి 3906 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అలాగే స్వతంత్రులుగా బరిలోకి దిగిన మరో ముగ్గురు అభ్యర్థుల్లో పులుగు దీపికకు 102 ఓట్లు, నామన వెంకటలక్ష్మికి 81, డాక్టర్ కవల నాగేశ్వరరావుకు 73 ఓట్లు దక్కాయి. 814 ఓట్లు చెల్లుబాటు కాలేదు. అయితే కాకినాడ జేఎన్‌టీయూలో కౌంటింగ్ ప్రారంభవగా.. తొలి ప్రాధాన్యత ఓటులోనే ఫలితం తేలిపోయింది. పోలైన 15490 ఓట్లలో మూర్తికి 8,929 తొలి ప్రాధాన్యతా ఓట్లు లభించాయి.

# వైకుంఠ ఏకాదశిన 'మాజీ'లకు ద్వారదర్శనం 'నో'!

## - టిక్కెట్, టోకెన్లు ఉంటేనే ఆ పదిరోజులు దర్శనాలు

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవని, ఆ పదిరోజులకు సంబంధించి వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుందని వెల్లడించారు. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. ఇందుకు సంబంధించి టిటిడి అదికారులు పూర్తి కసరత్తు మొదలుపెట్టారు. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా జనవరి 10వతేదీ, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా 11వతేదీ నిర్ణయించారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. రానున్న ఏడాదిలో కూడా పదిరోజులుపాటు వైకుంఠద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కార్యాచరణ రూపొందించుకుని ప్రస్తుతం ఏర్పాట్లు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులకు అదిక ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఆర్థిక స్థోమత లేని పేదలు ఎందరో తమ కన్న బిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారమని భావించి సంక్షేమ హాస్టళ్లు,గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తారు. ప్రభుత్వమైతే, పేద విద్యార్థులకు మంచివిద్య అందించడానికి అండగా ఉంటూ ఉచితవిద్య, వసతి భోజనం అందిస్తూ వారివిద్యా వికాసానికి తోడ్పాటును, బాల బాలికలకు కార్పొరేట్ స్థాయివిద్యనూ అందిస్తున్నామని చెబుతున్నారు. కానీ ఆ మాటలు ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో పురుగులు రావడం, ఆహారం కల్తీ జరగడం, ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల అస్వస్థత, హాస్టల్లోకి విష,వన్యప్రాణులు రాక భయాందోళనలు,చివరకు రాజకీయాలతోనేడు సంక్షేమ గురుకులాలు,హాస్టళ్లు కొట్టుమిట్టాడుతున్నాయి. హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించకపోతే హాస్టల్ అంటే ధడేల్ అనే పరిస్థితి ఉంది. హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ సమస్యలు రావడానికిప్రధాన కారణం ప్రభుత్వాలు మెస్‌చార్జీలు పెంచకపోవడం, ఒకవేళ నాలుగైదేళ్లకు పెంచినా అరకొరగా పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకపోవడం, మరోపక్క అవినీతికి పాల్పడడం వంటి చోటు చేసుకుంటున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు మాత్రంకొండెక్కాయి.మెనూ ప్రకారం భోజనం ఉంటుంది.కానీ వండే వంటలకు సంబంధించి కొన్నినాసిరకం వస్తువుల వినియోగిస్తున్నారు. కూరగాయలు కుళ్లిపోయి రావడం జరుగుతోంది. మౌలిక సదుపాయాల కల్పన విషయంలో కూడా అధికారులు, పాలకులు నిర్లక్ష్యంచేయడంవల్ల విద్యార్థులుఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. గదుల్లో ఫ్యాన్లు, సరిపడ లైట్లుకూడా లేవు. పురుగులు, అపరి శుభ్రంగా మారిన టాయిలెట్లతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. మంచిసలహాలు,సూచనలుఇవ్వాల్సి నన్రపతిపక్షాలు గురుకులాలు, హాస్టళ్లను

# సంక్షేమ గురుకులాలను పట్టించుకునేదెవరు?

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో సంక్షేమ గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. మౌలిక సదుపాయాలు లేక, ఆలనా పాలన లేక హాస్టళ్లు అస్తవ్యస్తంగా మారి విద్యార్థుల పాలిట శాపాలుగా పరిణమిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు దాదాపు 1000కి పైగా ఉండగా ఇందులో ఐదు సొసైటీల విద్యార్థులు మూడు లక్షల పైననే ఉన్నారు. గత కొన్నేళ్లుగా పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, 500లకు పైగా మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, సంక్షేమ హాస్టళ్ల అధ్వాన్న పరిస్థితికి అద్దం పడుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, సమీకృత సంక్షేమ హాస్టళ్లు 2000 పైన ఉన్నాయి. ఇందులో పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు 497, ప్రీమెట్రిక్ హాస్టళ్లు 1523 ఉన్నాయి. అన్నిహాస్టళ్లలో కలిపి 3 లక్షల 50 వేలకు పైబడి విద్యార్థులు ఉంటున్నారు.వాస్తవానికి వేసవిసెలవుల్లో దాదాపు నెలన్నర పాటు వసతి గృహాలన్నీ మూసి ఉన్నా తిరిగి తెరిచే నాటికి వాటిని చక్కదిద్దాల్సిన సంక్షేమశాఖలు ఏమాత్రం పట్టించుకోకపోవడం సమస్యగా మారింది. ప్రధానంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, సాధారణ గురుకులాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించింది. అపరిశుభ్ర వాతావరణం, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు లేకపోవడం,వాతావరణ మార్పులు, నాసిరకం, అపరిశుభ్ర ఆహారంతో ఫుట్ పాయిజనింగ్, జ్వరాలు, వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే మెస్ చార్జీలతో కనీస ప్రమాణాల మేరకు పౌష్టికాహారం పెట్టే పరిస్థితి లేకుండాపోతోంది.చాలామంది విద్యార్థుల్లో రక్తహీనత సమస్య తలెత్తుతోంది. అనారోగ్యానికి గురయ్యే విద్యార్థుల చికిత్సకు వెల్‌నెస్ గదులు ఏర్పాటు కాలేదు. పలు గురుకులాల్లో ప్రాథమిక వైద్యం కూడా అందడం లేదు. ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యార్థులకు అనారోగ్య సమస్యలొస్తే వెంటనే సహాయం, సూచనలు చేసేందుకు ఏర్పాటైన పనేషియా హెల్త్ కమాండ్ సెంటర్ ఏడాది కాలంగా పనిచేయడం లేదు. కొత్త కేంద్రం ఏర్పాటు కూడా నత్తనడకగా సాగుతోంది. యేటా ఒక్కో గురుకులంలో దాదాపు 6వేలమంది వరకూ జ్వరాల బారిన పడుతున్నారు. మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా వందలాది సంఖ్యలోహాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఒకే భవనంలో రెండు మూడు హాస్టళ్లు ఉన్న పరిస్థితి. కొన్ని పక్కా హాస్టల్స్ శిధిలావస్థకు చేరుకోవడం, పెచ్చులూడిపోవడం, చుట్టూ ప్రహరీ లేకపోవడంతో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులు బాధలు భరించలేక సమస్యల పరిష్కారం కోసం నేడు రోడ్డు ఎక్కి తీవ్ర ఆగ్రహ నిరసనలు తెలియజేస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వాలు సంక్షేమ హాస్టళ్లు,



గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి, నిధులు కేటాయించి, ఎప్పటికప్పుడు మెస్‌చార్జీలు పెంచి, సొంత భవనాలు నిర్మించి ఉంటే ఉంటే విద్యార్థులకు ఇన్ని ఇబ్బందులు ఉండకపోవు. ప్రధానంగా పేద పిల్లలకు వసతికల్పించే సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టిస్తుంది. గత ప్రభుత్వపాలనలో42మంది గురుకుల విద్యార్థులుపాముకాట్లు, ఇతర వాటితో మరణించినా, ప్రస్తుత ప్రభుత్వ హాయంలో 36మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, 500లకు పైగా మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం సంక్షేమ హాస్టళ్ల అధ్వాన్న పరిస్థితికి అద్దంపడుతుంది. అందులో ఇద్దరు విద్యార్థులు జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలోమృతి చెందారు. సూర్యాపేట బీసీ గురుకులంలో జులై 16న ఐదో తరగతి బాలికకు జ్వరం వచ్చింది. పరిస్థితి విషమించడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆ బాలిక చనిపోయింది. ములుగు ఎస్సీ గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థిని అగస్టు 9న భవనం పైనుంచి దూకి ఆత్మ హత్యా యత్నానికి పాల్పడింది. జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ గురుకుల కళాశాలలో 15రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు తీవ్ర అస్వస్థతతో చనిపోగా, మరోనలుగురు అస్వస్థతకు గురైయారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 12మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీటిని గుర్తించిన గురుకుల సిబ్బంది హుటాహుటిన వారిని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. భువనగిరి జిల్లా గురుకుల పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న ప్రశాంత్ (13)అనే విద్యార్థి మరణించడం సంచలనంఅయింది. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో అక్టోబరు 31వ తేదీ దీపావళి రోజున ఫుడ్ పాయిజన్ జరిగింది. మొదట 30 మంది విద్యార్థినులు తదుపరి మరో రెండు రోజుల్లో ఇంకో 30 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతలకు గురయ్యారు. ఇద్దరు విద్యార్థుల మృతికి కారణమైన పెద్దాపూర్ గురుకులంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం ఉన్నప్పటికి కనీస సౌకర్యాలు లేక పిల్లలు పట్టించుకునే వారు కానరాక దుర్భర పరిస్థితిల్లో పిల్లలు చదువుకునే దుస్థితినెలకొంది. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గురుకులం అపరిశుభ్రమైన వాతావరణంలో బెడ్స్ లేక నేలపై బుక్కులు, నిత్యావసర వస్తువుల మద్యన కాలం వెల్లదీసే పరిస్థితులు నెలకొన్నాయి. కరెంట్ ఉన్నా ప్యాన్‌లుండవు. డైనింగ్ హాల్ ఉన్నా మెను ప్రకారం భోజనం పెట్టరు. గ్రౌండ్ ఉన్నా ఆడుకునేలా పరిసరాలు అనుకూలంగా లేని పరిస్థితులు ఉన్నాయి.ఇదే పరిస్థితులు రాష్ట్రంలోని వందలాది గురుకులాలు,హాస్టళ్లలో ఇదే దుస్థితి నెలకొంది. రాష్ట్రంలోని పలు గురుకులాల్లో అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేకపోవడం, పారిశుధ్య లోపాలు తదిర కారణాలతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మరోపక్క రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ గురుకులాలకు అక్టోబరులో తాళాలు పడ్డాయి. అద్దె చెల్లించలేదని గురుకులాలకు భవనాల యజమానులు తాళలు వేశారు. తొమ్మిది నెలలుగా సంక్షేమ శాఖల అధికారులు అద్దె చెల్లించనందుకు గాను నిరసనగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలు, వసతి గృహాల విధులకు అంతరాయం కలిగించారు. దీంతో దసరా సెలవుల తర్వాత స్కూళ్లకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయట పడిగాపులు కాయల్సి వచ్చింది. భూపాలపల్లి, హుజూర్‌నగర్, భువనగిరి, వరంగల్, తాండూరు, బెల్లంపల్లి, తుంగతుర్తి తదితర ప్రాంతాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలు, వసతి గృహాలకు తాళాలు వేసి అద్దె చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇక రాష్ట్రంలోని గురుకుల సొసైటీలన్నింటికీ ఇటీవల ప్రభుత్వం ఖరారు చేసిన పని వేళలు జైలు మాన్యువల్ కన్నా దారుణంగా ఉన్నాయి. జైల్లో ఖైదీలకు వర్తింపజేసేట్టు విద్యార్థులకు టైం టేబుల్ అమలు చేయటం వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం 5 గంటలకే నిద్రలేపి రాత్రి 9 గంటల వరకు విశ్రాంతి లేకుండా, వ్యక్తిగత సమయం ఇవ్వకుండా చేయటంతో విద్యార్థులు అలసిపోతున్నారు. దాంతో తరగతి గదుల్లో క్లాసులు జరుగుతుండగానే నిద్ర వచ్చేస్తున్నది. అటు పాఠాలు కూడా బుర్రకు ఎక్కడం లేదు. ప్రభుత్వం మార్చిన పనివేళలతో విద్యార్థులు విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు సమస్యలతో సతమతమవుతుంటే మొన్నటివరకు ప్రభుత్వాన్ని నడిపి ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్ ఆద్యాయన కమిటీ వేసింది.పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఇటీవల ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కమిటీ వేశారు. నాలుగైదు రోజుల్లో 20 నుంచి 30 సంక్షేమ హాస్టళ్లు గురుకుల పాఠశాలను కమిటీ సందర్శించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని బిఆర్‌ఎస్ ప్రకటించింది. ఇదే సమయంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్షమే ఇందుకు కార ణమని కౌంటర్ ఎటాక్ ఇస్తోంది. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌కు ప్రతిపక్షమే వ్యూహాత్మకంగా ప్లాన్ చేసిందని ఆరోపణలు చేస్తోంది. ఈ సంఘటనల్లో ప్రవీణ్‌కుమార్ పాత్రపై విమర్శలు ఎక్కుపెడుతోంది. ఇలా అధికార, ప్రతిపక్షాలు గురుకులాలు, హాస్టళ్లలోని అసలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేయకుండా ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ రాజకీయాలకు పాల్పడటం సరికాదు. ●


పశ్చిమ బెంగాల్

ఏ ముహూర్తాన ‘ ఇండియా కూటమి’ ప్రారంభమైనదో కానీ, మొదటి నుంచి బుడిబుడి అడుగులతోనే నడుస్తోంది. ఆ అడుగులు ఇప్పుడు మరింతగా తడబడుతున్నట్లుగా కనిపిస్తోంది. కూటమిలో తాజాగా సంభవిస్తున్న పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే దానిలోని పార్టీలన్నీచెరో పక్కకు లాగుతున్నట్లే అనిపిస్తుంది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించినంతగా సీట్లు సాధించకపోవడంతో ఇక ఆ పార్టీకి లేచే సత్తాలేదనే అభిప్రాయానికి కూటమిలోని పార్టీలన్నీ వచ్చినట్లుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ నుంచి పగ్గాలు తప్పిస్తే అవి ఎవరి చేతికివ్వాలనే మీమాంస అందరిలో అధికమవుతోంది. కొందరు ఇప్పటికే వేలును మమతా బెనర్జీవైపు చూపడం ఆరంభించారు. ‘నాయకత్వం’ అనేసరికి ఆమెలోనూ ఆశలు చిగురిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు ‘ఒకవేళ ఇండియా కూటమి అధికారంలోకి వచ్చినా మేము ప్రభుత్వంలో చేరకుండా బయటి నుంచే మద్దతు ఇస్తా’మన్న మమత ఓ నలుగురు సీనియర్ నేతలు తనకు మద్దతు పలికేసరికి ప్లేటుమార్చి ‘కూటమి నాయకత్వం స్వీకరించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు’ అంటూ ప్రకటించారు.పశ్చిమ బెంగాల్‌లోటిఎంసి ప్రభుత్వం దృఢంగా ఉన్నట్లే తమిళనాడులోని డిఎంకె కూడా అంతే దృఢత్వంతో ఉంది. నిజానికి కాంగ్రెస్ కూడా కొన్నిచోట్ల మంచి ఫలితాలే సాధించింది. ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చి వయనాడ్ నుండి ఘనవిజయం సాధించడంతో ఆ పార్టీ మరింత జోష్‌తో కనిపిస్తోంది. ఈ పరిస్థితిలో కూటమి నాయకత్వం నుంచి కాంగ్రెస్‌ను తప్పించి మరోపార్టీకి అప్పగించాలని కొందరు నేతలుభావించడంతో వ్యూహరచన సక్రమంగానే ఉన్నదా? అనే అనుమానం కూడా వినిపిస్తోంది. కూటమిలోని మరో ప్రధాన పార్టీ అయిన ఆప్ మొదటి నుంచి అంటీముట్టకుండా కొనసాగుతోంది. మరో రెండు నెలల్లో జరగనున్న ఢిల్లీ ఎన్నికల్లో తాను ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించడమేగాక,ఇప్పటికే రెండు జాబితాలను కూడా విడుదల చేసింది. ఒంటరిగా పోటీచేయాలనే అభిప్రాయం కూటమిలోని మరికొన్ని పార్టీలకు కూడా ఉంది.

## కొత్త దారి చూపు

**ఎ.వి.వి ప్రసాద్**

నెలన్నర క్రితం జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ అతి తక్కువ ఫలితాలు సాధించడం ఇప్పుడా పార్టీకి జీవన్మరణ సమస్యగా మారింది. అక్కడి ‘అఘాడి’ కూటమిలోని ఉద్ధవ్ శివసేనకు 20సీట్లురాగా, కాంగ్రెస్‌కు 16మాత్రమేవచ్చాయి. అదే సమయంలో షిండే శివసేనకు 57 సీట్లు లభించాయి. ఈ అంకెలప్రకారం చూస్తే కాంగ్రెస్ పరిస్థితి ఎంత బలహీనంగా మారింతో అర్థమవుతుంది. కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుకు వెళ్లకపోతే తమకు మరిన్ని సీట్లు లభించేవని ఉద్ధవ్ శివసేన ప్రకటించిందంటే ప్రాంతీయంగా కూడా కాంగ్రెస్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటున్నదో అర్థమవుతుంది. మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదా కూడా ఈ రెండు పార్టీలు సాధించలేకపోయాయి. మొత్తం 288 అసెంబ్లీ సీట్లలో 10 శాతం అంటే 29 సీట్లు వస్తేనే ప్రతిపక్ష హోదా దక్కుతుంది. కానీ కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేనకు వేర్వేరుగా అన్ని సీట్లు రాకపోవడంతో ప్రతిపక్ష నాయకత్వం ఆ రెండుపార్టీలకు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. అందుకే కాంగ్రెస్‌తో చేయి కలపడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదనే అభిప్రాయానికి శివసేన వచ్చినట్లుగాకనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో కాంగ్రెస్ సారథ్యంలోని మహావికాస్ అఘాడీ (ఎంవిఎస్)నుంచి వైదొలగుతున్నట్లు సమాజ్‌వాది పార్టీప్రకటించింది. గతవారం సంభవించిన ఈపరిణామంతో ఇండియా కూటమి గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లయింది. అదానీ వ్యవహారంపై పార్లమెంటులో చర్చకు ఇండియా కూటమి చేస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో సమాజ్‌వాది, తృణమూల్ కాంగ్రెస్ పాల్గొనడం లేదు. మరికొన్ని అంశాల్లో కూడా భాగస్వాముల మధ్య ఏకాభిప్రాయం కనిపించడం లేదు. 2023 జూన్‌లో 17 పార్టీలతో ఇండియా కూటమి ఏర్పాటైంది. బిజెపిని వ్యతిరేకించడమే ఏకసూత్ర ప్రణాళికతో ఈ పక్షాలన్నీ కలిసినా, మళ్లీ ఏపార్టీ విధానం ఆ పార్టీకి ఉంది. వాటిలో కొన్ని పార్టీలు సందర్భానుగుణంగా వ్యవహరిస్తూ అవసరమైతే ప్రభుత్వానికిపరోక్ష మద్దతుఇచ్చిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కూటమిలోని అన్ని పార్టీలను ఒకే తరహాలో కూడగట్టుకొని వెళ్లడం కాంగ్రెస్‌కు కూడా కష్టంగానే ఉంది.కాంగ్రెస్‌అధ్యక్షతతోపాటు కూటమికి చైర్‌పర్సన్‌గా ఉన్న మల్లికార్జున్ ఖర్గే ఇటీవల ఈతలనొప్పితో సతమతమవుతూ కూటమి నాయకత్వం తీసుకోవలసిందిగా రాహుల్ గాంధీని కోరినట్లు తెలుస్తోంది. కానీ రాహుల్ అందుకు ముందుకు వస్తే, ఆయన కంటె తామే అధికులమనే అభిప్రాయంతో మమత వంటి నేతలు కనిపిస్తున్నారు.అందుకే కూటమినాయకత్వం స్వీకరించడానికి తాను సిద్ధమేనంటూ గతవారం మమత ఒక ప్రకటన చేసి సంచలనం సృష్టించారు. కూటమి ఏర్పాటులో తొలుత ప్రధాన పాత్ర వహించిన జెడి(యు) అధినేత, బీహార్ సిఎం నితీశ్‌కుమార్ తర్వాత బిజెపిలో చేరిపోవడంతో కాంగ్రెస్ తర్వాత కూటమిలోని పెద్ద పార్టీలుగా టిఎంసి, డిఎంకెలు నిలిచాయి. జాతీయ స్థాయి నాయకురాలిగా చెలామణి కావాలనే కాంక్ష అమితంగానే ఉన్న మమత ఇదే అవకాశంగా ముందుకు రావడంతో కాంగ్రెస్ పరిస్థితి డోలాయమానంగా తయారైంది. ఉద్ధవ్ శివసేన, శరద్‌పవార్, సమాజ్‌వాది పార్టీలు బహిరంగంగానే మమతకు మద్దతు ప్రకటించడంతో ఇక నాయకత్వ మార్పు తప్పదనే అంతాభావిస్తున్నారు. తాజాగా లాలూ యాదవ్ నాయకత్వంలో ఆర్‌జెడి కూడా మమతకే జై కొడుతోంది. నిజానికి లాలూ రాహుల గాంధీకి, కాంగ్రెస్‌కు చాలా సన్నిహితుడైనా ఇప్పుడిలా ఆయన కూడా ప్లేటు మార్చడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ పరిస్థితిలో అన్ని పార్టీలు ఒక్కొ క్కటిగా దూరమవడాన్ని కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకొనకపోతే చివరికి పూర్తి ఒంటరిగా మిగలవలసి వస్తుంది. ●



మమతా బెనర్జీ


దక్షిణకొరియా

ఆసియా ఖండంలోని రెండు కీలక ఆద్వీపకల్పదేశాలు ఎప్పుడూ ఉప్పు నిప్పుగా కొనసాగుతుంటాయన్నది తెలిసిందే.ఆ రెండుదేశాలు ఒకప్పుడు అంటే 1945కి ముందు ఒకే దేశంగా ఉన్నప్పటికీ ఆ తర్వాత రెండుగా చీలిపోయాయి. ఒకదేశానికి నియంత అధ్యక్షుడుగా కొనసాగుతుంటే మరో దేశానికి నిత్యం పదవీ గండం, అభిశంసన తీర్మానాలతో కొనసాగే అధ్యక్షులు ఉన్నారు. అవే ఉత్తరకొరియా, దక్షిణకొరియా దేశాలు.తూర్పు ఆసియా దేశాలుగా పేరున్న ఈ రెండు దేశాల్లో దక్షిణకొరియా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. అదేమిటంటే ఆ దేశ అధ్యక్షుడు యూన్‌సక్ ఇయోల్‌పై రెండుసార్లు పదవీచ్యుతి అభిశంసన తీర్మానాలు. హఠాత్తుగా మార్షల్‌లాను విధించిన మూన్‌సుక్ 24 గంటలు గడవకముందే ఉపసంహరించుకున్నారు.అధికారంలోని పీపుల్స్‌పవర్ పార్టీకి పార్లమెంటులో మెజార్టీ లేకపోవడం, దిగువసభలో డెమొక్రటిక్‌పార్టీకే ఆధిక్యత ఎక్కువ ఉండటంతో పాలనపై పట్టుసాగించాలనుకున్న యూన్‌సుక్‌కు వీలుకాలేదు. చివరకు దేశప్రజలకు క్షమాపణలు చెప్పి మార్షల్‌లాను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాల్సివచ్చింది. సైనిక పాలన విధించడానికి ప్రధానంగా యూన్‌సుక్ ఇయోల్ దేశంలోని ప్రతిపక్షాలు ఉత్తరకొరియా కిమ్‌జాంగ్ ఉన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తు న్నాయని, దేశభద్రతకు ముప్పువాటిల్లనున్నదన్న వాదనతో సైనిక చట్టాలను అమలుకు తెచ్చారు. దేశ పార్లమెంటులో వీగిపోవడంతో వెనక్కుతగ్గాల్సి వచ్చింది. అసలు దక్షిణకొరియాలో పాలకులు అందరూ ఏదో విధంగా పదవీగండం తెచ్చుకున్నవారే. క్రూరత్వం కొంత, కుంభకోణాలు మరికొన్ని అధ్యక్షులను పదవీచ్యుతికి గురిచేసాయి. 2013 నుంచి అధ్యక్షస్థానంలో ఉన్న పార్క్ గ్యూన్ హై పదవీచ్యుతికి గురయ్యారు. రాజ్యాంగఅత్యున్నత కోర్టు ఆమెను పదవినుంచి దిగిపోవాలని, పదవికి అనర్హురాలని, జైలు శిక్ష విధించింది. మాజీ నియంత పార్క్‌చంగ్‌హీ కుమార్తె అయినగున్‌హై శాంసంగ్‌తోపాటు మరికొన్ని కార్పొరేట్ సంస్థల నుంచి మిలియన్ల డాలర్ల ముడుపులు స్వీకరించారన్నది ప్రధాన అభియోగం. రహస్యపత్రాలను బహిర్గతం చేయడం, ఏకపక్షంగా వ్యవహరించడం వ్యతిరేకించినవారిని డిస్మి స్ చేయడం,

## అధ్యక్షులకు పదవీగండం ఆనవాయితీ!

**గన్ని మోహన్**

కొన్ని కీలకపాలసీలను బ్లాక్‌లిస్ట్‌లోపెట్టడం వంటి చర్యలతో ఆమె జైలుశిక్షకుతలొగ్గాల్సి వచ్చింది. 20ఏళ్ల జైలు,భారీ జరిమానాలు కూడా కోర్టు విధించింది. ఆ తర్వాత అధ్యక్షుడుగా వచ్చిన మూన్‌జాయ్ ఇన్‌ఆమెకు క్షమాభిక్ష ప్రసాదించడంతో జైలుజీవితం నుంచి విముక్తిపొందారు.ప్రస్తుత అధ్యక్షుడు మూన్‌సుక్ ఇయోల్ సియోల్ ఆనాడు ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించారు.పార్క్‌గ్యూన్‌హై విడుదలలో కీలక పాత్ర పోషించారు. అంతకు ముందు లీమ్యూంగ్ బాక్ 2018లో 15ఏళ్ల జైలు శిక్షకు గురయ్యారు. కేవలం అవినీతి ఆరోపణల పైనే ఆయన జైలుకు పోయారు. శాంసంగ్ నుంచి భారీ ముడుపులు స్వీకరించినందుకే ఆయనకు జైలుశిక్షపడింది. ఆప్పటి ఛైర్మన్ లీకున్‌హీ కూడా పన్నుల ఎగవేతకు సంబంధించి జైలుశిక్ష అనుభవించారు. ఇక మాజీ అధ్యక్షుడు మ్యూంగ్‌బాక్‌ను ప్రస్తుత అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్ 2022లో క్షమాభిక్ష ప్రసాదించారు.రోహ్‌మ్యూహ్యూన్ 2008లో తనకుతానుగానే ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన భార్యకు ఒకకార్పొరేట్ పాదరక్షలకంపెనీ యజమాని మిలియన్ డాలర్ల లంచం ఇచ్చారన్న అభియోగం ఆయనపై రుజువైంది. ఆయన మేనకోడళ్లలో ఒకరి భర్తకు ఐదు మిలియన్ డాలర్ల ముడుపులు ఇచ్చారన్నది ప్రధాన ఆరోపణ.ఇక 1987లోఅయితే మిలిటరీ స్ట్రాంగ్‌మాన్‌గా ప్రసిద్ధిపొందిన చెన్‌దూహ్వాన్ తనంత తానుగానే పదవి నుంచి దిగిపోయారు.భారీఎత్తున నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తడం, ఆయన నియంతృత్వంపై వ్యతిరేక ఉద్యమం పతాకస్థాయికి రావడంతో పదవి నుంచి వైదొలిగారు.తన అనుయాయుడు రోహ్‌తే వూకు పదవిని అప్పగించారు. 1979లో మిలిటరీ తిరుగుబాటుతో అధికారంలోకి వచ్చి పాలించిన వీరిద్దరికీ కూడా జైలుశిక్ష తప్పలేదు. 1996లోవీరిద్దరికీ అవినీతి,ఆశ్రితపక్షపాతం అభియోగాలపై జైలుశిక్ష విధించారు. వీరిలో రోహ్‌తే వూకు 22.5 ఏళ్లజైలు శిక్షపడింది.ఆ తర్వాత 17ఏళ్లకు తగ్గించారు.ఇకమిలిటరీ నియంతచన్‌కు మరణశిక్ష పడితే తర్వాత జీవితఖైదుగా మార్చారు. విచిత్రం ఏమిటంటే వీరిద్దరికీ కూడా 1998లో క్షమాభిక్ష ప్రసాదించారు.కేవలం రెండేళ్ల మాత్రమే జైలుశిక్ష పూర్తిచేసిన వీరికి అప్పటి ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది.ఇక 1979లో నియంతగా ఉన్న పార్క్ చంగ్‌హీని అదే ఏడాది అక్టోబరులో ఆయన సొంత గూఢచారి చీఫ్ హత్యచేసారు.ఒక ప్రైవేటు విందు కార్యక్రమంలో పాల్గొన్న పార్క్‌చంగ్‌ను వ్యూహాత్మకంగా స్పైచీఫ్ మట్టు బెట్టాడు. అప్పటి ఆర్మీ జనరల్స్ చన్‌దూహ్వాన్, రోహ్‌తేవూ ఇదేసాకుగా తీసుకుని డిసెంబరులో తిరుగుబాటుచేసి 1979లోఅధికారంలోకి వచ్చారు.దక్షిణకొరియా చరిత్రలోనియంత పార్క్ చంగ్ హీకి సుదీర్ఘ చరిత్రేఉంది.1961లో కూడా అప్పటి అధ్యక్షుడు యూన్‌పోసన్‌ను ఆనాడు ఆర్మీఅధికారిగా ఉన్న పార్క్‌చంగ్‌హీ తిరుగుబాటుతో కూల్చివేసారు. ఆ తర్వాత 1963లో జరిగిన ఎన్నికల్లో గెలిచి అధికారం కైవసంచేసుకున్నాడు. ఇక దక్షిణకొరియా మొట్టమొదటి అధ్యక్షుడి పరిస్థితి అయితే మరీవిచిత్రం. 1948లో సైంగ్‌మాన్‌రీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1960లో ఉవ్వెత్తున ఎగిసిపడిన విద్యార్థి ఉద్యమంతో ఆయన పదవినుంచి దిగిపోవాల్సి వచ్చింది. పదవినుంచి దిగిపోయి తన ప్రాణాలను కాపాడుకునేందుకు సైంగహమాన్‌రీ హవాయీ దీవులకు వెళ్లిపోయాడు. అక్కడ నివసిస్తూనే 1965లో చనిపోయాడు. ఇపుడు యూన్‌సుక్ ఇయోల్ కూడా రెండోసారి పదవీచ్యుతి అభిశంసన తీర్మానం ఎదుర్కొంటున్నారు. అదే జరిగితే ఆయన కూడా గద్దెదిగిపోవాల్సిందే. ప్రతిపక్షం పట్టులో ఉంటే ఎంత వ్యూహాలువున్నినా అవన్నీ కూడా తేలిపోతాయనడానికి యూన్‌సుక్ ఇయోల్‌ను ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ●



యూన్‌సుక్ ఇయోల్

# మహిళల సాధికారతే రాష్ట్రాభివృద్ధికి బాట

**బండ్రు శోభారాణి**

**స్త్రీలు** అన్ని రంగాల్లో సాధికారత సాధిస్తేనే సమాజం అభివృద్ధి సాధిస్తుంది. దాని వలన మెరుగైన జీవనోపాధి, కుటుంబ శ్రేయస్సు సాకారమవుతాయి. దీనికోసం మహిళలకు వృత్తి ఉపాధుల్లో పెద్దఎత్తున శిక్షణనిచ్చి ప్రోత్సహించాలి.ఆర్థిక కార్యకలాపాల్లో వారు పాలుపంచుకొనేలా మరిన్ని కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలి. ఇంటికే పరిమితమైన మహిళలను బయటకుతెచ్చి వ్యాపారరంగంలో అవకాశాలు కల్పించటం ద్వారా దేశ ఆర్థికపురోగతికి సాధ్యమవుతుంది. దానిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల శక్తి సామార్థ్యాలను ఉపయోగించుకోవటానికి విస్తృత కార్యక్రమాలను అందుబాటులోకి తెచ్చింది. ఈసంవత్సర కాలంలో మహిళాభివృద్ధి కోసం లెక్కలేనన్ని కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలులోకి తెచ్చారు. మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తిపేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని సుమారు 64లక్షల మంది స్వయం సహాయక బృందాల సభ్యులకు మరిన్నిబాధ్యతలు అప్పగించి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో దాదాపు 1050మీ సేవా కేంద్రాలు, ఆధార్ కేంద్రాల అవసరం ఉన్నదని అధికారులు గుర్తించారు. వీటిని మహిళా సంఘాలకు ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మహిళల శక్తి సామర్థ్యాలను వెలికితీసి వ్యాపారాలు స్థాపింపచేసి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేటట్లు చేయడం కోసమే మహిళా శక్తి ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. వచ్చే ఐదేళ్లలో మహిళా సంఘాల సభ్యుల సంఖ్యను 64లక్షల నుంచి కోటి వరకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వ సహకారంతో బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా లక్షకోట్లరుణాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో ఏటా 5వేల గ్రామ సంఘాలకు రూ.కోటి చొప్పున రూ. 5వేల కోట్ల లోన్లు ఇవ్వనున్నారు. వీటితోపాటు బ్యాంకుల నుంచి వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నారు. అలాగే మహిళా సంస్థలు తయారు చేస్తున్న వస్తువులను అమెజాన్, ఫ్లిప్ కార్ట్, బిగ్‌బాస్కెట్ లాంటి ఈ కామర్స్ సైట్లలో అందుబాటులో ఉంచుతారు. ట్రేడ్‌ఎగ్జిబిషన్‌లలో సైతం పాల్గొనేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రంలో 151మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటుచేయాలనిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మొదటగా మహిళాశక్తి క్యాంటీన్‌ను సచివాలయంలో ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్లలో మహిళలు తయారుచేసిన అనేక వంటలను విక్రయిస్తున్నారు. ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేవారికి ఆహారపదార్థాల తయారీ, శుచీ శుభ్రతపై గ్రామీణాభివృద్ధిపై అధికారులు శిక్షణను ఇప్పించారు. కేరళలో కుదుంబశ్రీ, నిదమ్ హైదరాబాద్ సంస్థలకు తీసుకువెళ్లి అత్యాధునిక పద్ధతుల్లో ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, ప్యాకింగ్ వంటి అంశాలపై శిక్షణను ఇప్పించారు. మహిళ సంఘాలతో పిండివంటలు తయారు చేయించారు. యంత్రాలతో మిఠాయిలు, కారప్పూస తయారీపై అవగాహన కల్పించారు. ఈ క్యాంటీన్లు రాష్ట్ర సచివాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, ఆసుపత్రులు, జిల్లాకోర్టులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, పారిశ్రామిక వాడలు,ఆర్టీసీ బస్టాండ్లలో ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకైన రూ.25లక్షల పెట్టుబడిలో 10శాతం పెట్టుబడిమాత్రమే లబ్ధిదారులు సమకూర్చుకోవాలి. మిగిలిన 90శాతంలో 70 శాతం బ్యాంకు రుణం,20శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వనున్నాయి. తెలంగాణలో మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ (ఈవెంట్ మేనేజ్‌మెంట్) బాధ్యతలను మహిళ స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా సంఘాల వారికిప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సభలు, సమావేశాల నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించింది.వీరికి స్టేజ్ అలంకరణ, ఆతిథ్యం, స్క్రీన్‌లు, సౌండ్ బాక్సులు, వీడియోగ్రఫీ,ఫోటోగ్రఫీ, కేటరింగ్ తదితర అంశాలలో నిపుణులు శిక్షణనిస్తారు. అనంతరం అవసరమైన సామాగ్రి సమకూర్చుకునేందుకు రూ.15 లక్షల వరకు సాయం అందిస్తారు. ఇవేగాక, రాష్ట్రంలోని



4.32లక్షల సంఘాల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ని తయారు చేశారు. శాశ్వత ప్రాతిపదికన మహిళ సంఘాలకు నిరంతరం ఆదాయం సమకూరేలా పథకాలను రూపొందించారు. ఈ ఏడాది స్కూల్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను ఈ మహిళ సంఘాలకే అప్పగించారు. వీరు మొత్తం 63,44,985 జతల స్కూల్ యూనిఫామ్‌లు స్టిచ్చింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వం వారికిఅప్పగించింది.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కుసుమ్ అనే పథకం కింద మహిళ సంఘాల ఆధ్వర్యంలో సోలార్ యూనిట్లను కూడా నడపనున్నారు. ఎకరం, రెండు ఎకరాల స్థలంలో కోటి, రెండు కోట్ల ఖర్చుతో సోలార్ యూనిట్లు స్థాపించనున్నారు. ఇక్కడ తయారయ్యే విద్యుత్‌ను పవర్‌గ్రిడ్‌కు అమ్ముతారు. తద్వారా వచ్చే ఆదాయంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నది ఈ పథకం ఉద్దేశం. నల్గొండ జిల్లాలోని దేవరకొండ, నాగార్జునసాగర్, నల్గొండలో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్లాన్‌చేస్తున్నారు. అదేవిధంగా మహిళ సంఘాల్లోని మహిళల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాలను, బ్యాంకు లింకేజ్ కిందపొందిన రుణాలపై 10లక్షల ప్రమాద బీమాను స్త్రీ నిధి ద్వారా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే ఫైనాన్షియల్ ఇయర్‌లో రూ.2520 కోట్లు లోన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందిరా జీవిత బీమాపథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 63.86 లక్షల మంది మహిళా సభ్యులకు జీవిత బీమా సౌకర్యం కల్పించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ఇందిరా జీవిత బీమాపథకం ద్వారా రూ.10లక్షలు అందించడం జరుగుతుంది.ఇందిరా మహిళాశక్తి పథకంలోభాగంగా, రుణబీమా పథకాన్ని 2024మార్చినెలలో ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. ఈ పథకంక్రింద సభ్యురాలు మరణించినపుడు ఆమె పేరున ఉన్న రుణాన్ని గరిష్టంగా రెండులక్షల రూపాయల వరకు మాఫీ చేయడం జరుగుతుంది. ఇందుకోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)కు 3.20 ఎకరాల భూమిలో ఏర్పాటు చేసిన 106 దుకాణాలతో కూడిన ౭నెట్ బజారు కాంప్లెక్స్‌ను అప్పగించడం జరిగింది. స్వయం సహాయక మహిళలకు మహిళా శక్తి పథకం కింద పాడి పశువులు, దేశవాళి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను మంజూరు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు రూ.450కోట్లతో 500మంది మహిళాసమాఖ్యల సభ్యురాళ్లకు పాడి పశువుల యూనిట్లు ఇస్తారు.రూ.90వేల రుణసాయంతో ఒక్కోసభ్యురాలికి ఒకటి లేదా రెండు పాడి పశువులను కొనుగోలుచేసి ఇస్తారు.ఒక్కో జిల్లాలో రూ.3కోట్లతో 2వేలమందికి నాటుకోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేస్తారు. ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రుణసాయం చేస్తారు. ప్రతిజిల్లాలో మండలానికి ఒకటి చొప్పున కోళ్లఫారాలు మంజూరుచేస్తారు. యూనిట్‌కు రూ.2.91లక్షల రుణంఇస్తారు. ఒక్కో మండల యూనిట్‌కు సంచార చేపల విక్రయకేంద్రాల కోసం రూ.10లక్షలచొప్పున మండలానికి ఒకటి ఇస్తారు. దీనికి కేంద్రప్రభుత్వ ప్రధాన మంత్రి మత్స్యసంపత్ యోజన కింద 60శాతం సబ్సిడీ లభిస్తుంది. గ్రూప్ సభ్యులను మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు డెయిరీసహకారరంగంలో మహిళలనుప్రోత్సహించేందుకు మధిర నియోజకవర్గంలో ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. ఈ దశల్లో 40 వేల మంది స్వయం సహయక సభ్యులకు ఈ ప్రాజెక్టు కింద శిక్షణ ఇవ్వనున్నారు. మహాలక్ష్మి పథకం లో భాగంగా ఆర్టీసీలఉచిత ప్రయాణంతో రూ.3,747కోట్లమొత్తాన్నిమహిళలు ఆదాచేసుకున్నారు. 44,10,816 కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను మహిళల పేరుమీద అందజేస్తున్నారు. రుణబీమా పథకం ద్వారా నవంబర్ నాటికి 1730 దరఖాస్తులకు రూ.10.38కోట్లు చెల్లించడం జరిగింది. ప్రమాద బీమాద్వారా 156 దరఖాస్తులకు 15.55 కోట్లు చెల్లించడం జరిగింది. రూ.20కోట్ల వ్యయంతో 22 జిల్లాల్లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.జనాభాలో సగభాగం ఉన్న మహిళల శ్రమశక్తిని వాడుకుంటే అదిసమా జాభివృద్ధికి, కుటుంబ ఆర్థిక పరిపుష్టికి దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టింది. ●

## ఏకగ్రీవంగా నీటి సంఘాలు ఎన్నికలు

**నందిగామ డిసెంబర్ 14 ప్రభాతవార్త:** నందిగామ మండలంలోని నీటి సంఘం ఎన్నికలు ఎక్కడ పోటీ లేకపోవడంతో ఏకగ్రీవమయ్యాయి. నందిగామ మండలంలోని 24 గ్రామాలకు సంబంధించిన నీటిసంఘం ఎన్నికలు 10 కేంద్రాలు నీటి సంఘం ఎన్నికలకు కేంద్రాలు ఏర్పాటు చేశారు.అన్నిచోట్ల ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో చేయక అధికార కూటమి నాయకులు మాత్రమే పోటీ ఉండటం ఒక్కొక్క టీసి నుండి ఒకరు మాత్రమే పోటీ ఉండటం వల్ల సంబంధిత ఎన్నికల



అధికారులు వారిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్ధారించి వారికి 10 నోటీస్ ను అధికారికంగా నియమించినట్లు నిర్ధారణ చేసి అందించారు. నందిగామ మండలంలో సోమవరం కొండూరు, జొన్నలగడ్డ, పల్లగిరి, లింగాలపాడు చందాపురం గ్రామాలలో ప్రాథమికోన్నత పాఠశాలలు మాగల్లు, జిల్లా పరిషత్ పాఠశాలలు నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్నికలకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో 106 మంది నీటి సంఘం సభ్యులు ఉన్నారు. ఆయా గ్రామాల్లో నీటిసంఘం కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులకు సభ్యులు ఎన్నుకుంటారు.

## నోడల్ ఆఫీసర్లు అన్నా క్యాంటీన్లను నిత్యం పర్యవేక్షించాలి: కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 14,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని 11 ప్రాంతాల్లో ఉన్న అన్న క్యాంటీన్లలో,త్రాగునీటి సరఫరా వాడుక నీరు,కిచెన్‌లో పరిశుభ్రత,మరుగుదొడ్ల నిర్వహణ,భోజనంలో నాణ్యత,ప్రతిరోజు ఇస్తున్న టోకెన్ల వివరాలు,నోడల్ ఆఫీసర్లు నిత్యం



పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమ్మత్తులు ఉన్న వెంటనే చేయించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ఉన్న అన్న క్యాంటిన్ నోడల్ ఆఫీసర్లతో టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేసి అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలన్నారు.

## ఏకొండూరు మండలంలో 11 నీటి సంఘాల ఎన్నికల్లో తెదేపా ఏకగ్రీవం

**ఎ కొండూరు, డిశంబరు 14, ప్రభాతవార్త :** ఆదేశాల మేరకు ఎ కొండూరు మండల విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుల కృషితో 11 సాగునీటి సంఘాలను టిడిపి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. ఈ



మండలంలో ఈ సాగునీటి సంఘాలు ఎన్నికలు లేకుండానే ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎంపిక కావడం పట్ల మండల ప్రాంత ప్రజలు, రైతులు ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కె.శ్రీనివాస్ కృషిని ప్రశంసించారు.

## సిఎం ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న లిక్కర్‌షాపుల యజమానులు

**ఎ కొండూరు, డిశంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి (వైన్‌షాపుల) లిక్కర్ షాపు నిర్వహించే యజమానులు నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తానని సిఎం హెచ్చరికను ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు తిరువూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాల్లో లిక్కర్ షాపుల యజమానులు బేఖాతర్ చేస్తూ విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా సుమారు 100 బెల్టులు నిర్వహిస్తున్న సంబంధిత తిరువూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు నెలవారీ మామూళ్ల మత్తులో జోగుతూ ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మహిళలు ఆరోపించారు. ఈ తిరువూరు నియోజకవర్గంలో లిక్కర్ షాపుల యజమానులు ఎంఆర్‌పి కంటే అధిక ధరకు మద్యం విక్రయిస్తున్నారని అలాగే అనేక మండలాల్లో కాపుసారా విక్రయాలు జరుగుతున్నాయని ప్రజలు అధికారులు అంటిముట్టనట్లుగా వ్యవహరించడం మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందని ప్రజలు మహిళలు అధికారుల తీరును ఆక్షేపించారు. ఇకనైనా ఈ నియోజకవర్గంలోని అక్రమ బెల్టు షాపులను కాపుసారాను వెంటనే నియంత్రించే విధంగా లిక్కర్ సాపుల యజమానులపై చర్యలు తీసుకుని లైసెన్స్‌లు రద్దు చేయాలని నియోజకవర్గ ప్రజలు మహిళాలోకం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వివి రమణమూర్తిని సత్కరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబర్ 14, ప్రభాత'వార్త' :** విశాఖ బేస్‌గా నడుపుతున్న సంచలన దినపత్రిక లీడర్ ఎడిటర్ వివి రమణ మూర్తిని సిఎం



చంద్రబాబు నాయుడు శనివారం ఘనంగా సత్కరించారు. సీనియర్ ఎన్‌టిఆర్‌ను ఇంటర్వ్యూ చేసి, ఆయనతో పరిచయం వున్న పదిమంది సీనియర్ జర్నలిస్టులను సిఎం సత్కరించారు. అందులో వివి రమణ మూర్తి ఒకరు. శనివారం విజయవాడ పోరంకి లోని మురళి రిసార్ట్‌లో ఎన్‌టిఆర్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్‌టిఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో సిఎం, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలిసి పాల్గొని ఎన్‌టిఆర్‌ను ఇంటర్వ్యూ చేసిన సీనియర్ జర్నలిస్టుల ఆర్టికల్స్‌తో ప్రచురిత మయిన తారక రామం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎన్‌టిఆర్‌తో రమణమూర్తి ఉదయం అనుబంధ సంస్థ శివరంజని కోసం ఇంటర్వ్యూను ప్రచురించారు. ఈ సందర్భంగా రమణమూర్తి సిఎం కాసేపు ముచ్చటిస్తూ లీడర్‌ను ఫాలో అవుతున్నానని, బాగా చేస్తున్నారంటూ ప్రశంసలందించారు. సిఎం సత్కరించిన వారిలో ఉమర్జీ అనురాధ, ఉదయ వర్మ, నడింపల్లి సీతారామరాజు, మోహన్ గోటేటి, వినాయక రావ్, గులాం గవుస్, భగీరథ తదితరులున్నారు. ఎన్‌టిఆర్ లిటరేచర్ కమిటీ అధ్యక్షులు టిడి జనార్ధన్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పుర ప్రముఖులు, సినీ రాజకీయ రంగ ప్రముఖులు హాజరయ్యారు.

## వేతనాలు వెంటనే చెల్లించాలి

### -సిఐటియు నందిగామ కార్యదర్శి కె.గోపాల్

**నందిగామ డిసెంబర్ 14 ప్రభాతవార్త:** నందిగామ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యాలయంలో బెల్లకొండ లక్ష్మీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో శానిటేషన్ వర్కర్స్ అనేక మంది పనిచేస్తున్నారు.




పాఠశాల పరిసరాలను మరుగుదొడ్లను శుభ్రం చేస్తూ ప్రాంగణంలో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ విద్యార్థులు అనారోగ్యంపాలుకాకుండా కాపాడటంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారు. అత్యంత కీలకమైన విధులు నిర్వహిస్తున్న వీరికి అతి తక్కువ వేతనం ఇచ్చి పనిచేయిస్తున్నారు. ఇచ్చే అరాకొరా వేతనం కూడా 5 నెలల నుంచి పెండింగ్లో ఉంది. దీనితో వీరి కుటుంబాల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. శానిటేషన్ కార్మికులం దరూ కూడా దళిత వెనుకబడిన తరగతులకు చెందిన పేద మహిళలే. కావున వీరి పరిస్థితిని అర్థం చేసుకొని బకాయి ఉన్న 5 నెలల వేతనాలు వెంటనే ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని మరియు ప్రతి నెలా మొదటి వారంలో క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించేఆలా చూడాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాము. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంవత్సరాలు నుండి పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లను తొలగించి తమ పార్టీకి చెందిన వారిని చేర్పించడానికి రాజకీయ నాయకలు ప్రయత్నాలు చేస్తున్నారు. తొలగిస్తామని బెదిరిస్తున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కార్మికులను తొలగించడం చట్ట విరుద్ధం. కావు ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులెవరినీ తొలగించకుండా కొనసాగించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ బెల్లంకొండ లక్ష్మి, మైమునీ, వరలక్ష్మి సుశీల, లక్ష్మీ, ప్రేమ జ్యోతి రాణి సువార్త , దివ్యతదితరులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త

## భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టరు

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** డిసెంబర్ 17వ తేదిన మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ప్రధమ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ,రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల ఉదయం 10గంటల్లోపు వారి వారి సీట్లలో కూర్చునే విధంగా సంబంధిత ఎయిమ్స్ అధికారులు పర్యవేక్షించాలన్నారు.కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడి,లైవ్ టెలికాస్ట్ పరికరాలు ముందస్తుగానే



నజీర్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లలోభాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, ఐఎస్‌డబ్ల్యూ అధికారి ఆరిఫ్ హాఫీజ,అధికారులు కలసి ఏఎస్ఎల్ నిర్వహించారు.రాష్ట్రపతి ఎయిమ్స్‌కు చేరుకునే ప్రవేశద్వారం నుంచి బస చేసే ప్రాంతం,ఆడిటోరియంలో జరిగే స్నాతకోత్సవ కార క్రమాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.ప్రధానంగా ఆడిటోరియంలో జరిగే స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆహుతులందరూ అమర్చి వాటి కండిషన్లను సరిచూసుకోవాలన్నారు.కార్యక్రమంలో 16వ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ,రైల్వే గుంతకల్ ఎస్పీ రాహుల్‌మీనా,గ్రేహౌండ్స్ ఎస్పీ సునిల్ షారోన్,జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ,తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సిన్హా,ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్,డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి,డిఎస్ఓ కోమలి పద్మ,ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నటరాజ్,అడిషనల్ ప్రొఫెసర్ శంకరన్,తదితర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి : కమిషనరు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి



శ్రీనివాసులు కృష్ణనగర్, స్తంభాలగరువు, పట్టాభిపురం ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టే రోడ్ల నిర్మాణం డ్రైన్ టు డ్రైన్ చేయాలని, డ్రైన్లను లెవల్ సరిగా ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రైన్ల మీద నిర్మాణం చేసే కల్వర్ట్‌ల వద్ద మురుగు పారుదల సక్రమంగా ఉండడం లేదని, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణం అనంతరం డెబ్రిస్ ని తొలగించాలని, సచివాలయాల వారీగా ఎక్కడైనా రోడ్ల ప్యాచ్ వర్క్ చేయాలని గుర్తిస్తే ఎప్పటికప్పుడు చేపట్టాలని ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు రోడ్లకు ఇరువైపులా డ్రైన్ నిర్మాణం చేయాలని, ఆక్రమణదారులకు నోటీసులు అందించి స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తెలియజేశారు. పర్యటనలో కార్పొరేటర్ ఈ.వరప్రసాద్, ఈఈ కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిఈఈ మధుసూదన్, శ్రీనివాసరావు, ఏసిపి రెహ్మాన్, ఆర్ఓ బాలాజీ బాష, ఏఎంహెచ్ఓ ఆనందకుమార్, టిపిఎస్ సత్యనారాయణ, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా అప్రజాస్వామికంగా ఆంధ్రాను విభజించారు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** 2014లో ఆంధ్రప్రదేశ్‌ను అప్రజాస్వామికంగా విభజించారని, విభజనను రాష్ట్ర అసెంబ్లీ తిరస్కరించినా పట్టించుకోలేదని, ఓటింగ్ డేటాపై పారదర్శకత లేకుండా పార్లమెంట్‌లో బిల్లును ఆనాడు ఎలా ఆమోదించారని, ఇది రాజ్యాంగ స్ఫూర్తి విలువకు విరుద్ధమని, అప్రజాస్వామి చర్య అని టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు విమర్శించారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ళ ఉజ్వల ప్రస్థానంపై లోక్‌సభలో జరిగిన చర్చలో శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి ప్రస్తుత భారతదేశానికి వివక్షకు వ్యతిరేకంగా పోరాడటానికి, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడానికి వెన్నెముకలా పని చేసిందని పేర్కొంటూ, రాజ్యాంగ మైలురాళ్ళను ప్రస్తావించారు. మిగతా దేశాలు తమ రాజ్యాంగాన్ని తరచూ సవరించున్నప్పటికీ, మనదేశం మాత్రం గత 75 సంవత్సరాలుగా అదే విశేషమైన విలువతో రాజ్యాంగ కొనసాగింపును ప్రశంసించారు. ఇంతటి గొప్ప రాజ్యాంగ నిర్మాణంలో 389 మంది పాలుపంచుకోగా, అందులో 13 మంది తెలుగువారు ఉండటం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. ఇదే ఒరవడితో పాలనను పటిష్టం చేయడానికి కొన్ని సవరణలను ఎం.పి.శ్రీకృష్ణదేవరాయలు ప్రతిపాదించారు. విద్యాహక్కు (ఆర్టిఇ) ని విస్తృత పరిధికి విస్తరించడం, జనాభా తగ్గుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడానికి డీలిమిటేషన్ ప్రమాణాలను సవరించడం, బిల్లులకు ఆమోదం తెలిపేందుకు గవర్నర్లకు కాలపరిమితి విధించడం,అట్టడుగు ప్రజాస్వామ్యాన్ని శక్తివంతం చేయడానికి ఒక దేశం, ఒకే ఎన్నికలలో స్థానిక ఎన్నికలను మిలితం చేయటం, ఆన్‌లైన్ గేమింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను చేర్చడానికి 7వ షెడ్యూల్ విస్తరణ వంటివి లేవన్నారు తెలుగుదేశంపార్టీకి రాజ్యాంగంపై అచంచలమైన విశ్వాసం ఉందని, భవిష్యత్తు తరాలకు ప్రజాస్వామ్య ఆదర్శాలను కాపాడేందుకు నిబద్ధతతో పని చేయుటకు కట్టుబడి ఉంటుందన్నారు.

## ఘరానా దొంగ అరెస్టు

### -రూ.10,50,000ల విలువగల 11బైకులు,3ఆటోలు స్వాధీనం

**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో ద్విచక్రవాహనాలను దొంగిలించే ఘరానా దొంగను ఎట్టకేలకు కొత్తపేట పోలీసులు శనివారం అరెస్టుచేసి అతని వద్ద రూ.10,50,000ల విలువగల 11బైకులు,3ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం గుంటగ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ డిఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్,కొత్తపేట సిఐ వీరయ్య ముద్దాయి వివరాలను వెల్లడించారు.





పిడుగురాళ్ళకు చెందిన పెరికల సాగర్ గత కొంతకాలంగా గుంటూరు నగరంలోని శ్రీనివాసరావుపేటలో నివాసం ఉంటూ చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేయడం ప్రారంభించాడు.ఈ నేపథ్యంలో బైకులను దొంగతనల చేసి అమ్మటం ద్వారా ఎక్కువ డబ్బు వస్తుందని దురాలచనలతో అదేపనిని కొనసాగించడం ప్రారంభించాడు. పాత గుంటూరు,కొత్తపేట, లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాల గురించి ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులకు ముందుగా సమాచారం రావడంతో డిసెంబర్ 13వ తేది మధ్యాహ్నం 3గంటలకు గవర్నమెంట్ ఉమెన్స్ కళాశాల రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముద్దాయిని వెంబడించి పట్టుకొని తమదైన శైలిలో ప్రశ్నించగా ముద్దాయి తాను చేసిన దొంగతనాలను ఒప్పుకున్నాడు.ముద్దాయిపై కేసు నమోదు చేసి అతని వద్ద రూ.10,50,000ల విలువగల 11బైకులు, 3ఆటోలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన కొత్తపేట సిఐ ఎం.వీరయ్యను,ఎస్సై కె.తరంగిణి,కానిస్టేబుల్ ఆంథోని ,కోటేశ్వరరావు,అనిల్‌కుమార్ లను ప్రత్యేకంగా ఈస్ట్ డిఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ అభినందించారు.

## వైకాపాను ప్రజలు పూర్తిగా మరచిపోయారు

### -ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ,డిసెంబర్14,ప్రభాతవార్త:** ఐదేళ్ల నియంత పాలన చేసిన జగన్‌రెడ్డిని ఆయన పార్టీ వైకాపాను ప్రజలు పూర్తిగా మర్చిపోయారని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శనివారం విలేకరులతో జీ.వీ మాట్లాడుతూ వైకాపా చరిత్ర ముగిసిన అధ్యాయం అన్నారు. సొంతపార్టీ నేతలే జగన్ చర్యల వల్ల బాధితులుగా మారారని అందుకే 11న జగన్ చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు. కుట్రలతో స్వార్థం కోసం రాజకీయాలు చేసే జగన్ ప్రజలకు చేసేదేమీ లేదని రాజకీయాలకు మనికిరారని విమర్శించారు.



## తల్లిదండ్రులను హత్యచేసిన కుమారుడు

### -అప్పికట్ల గ్రామంలో అర్ధరానరతి జరిగిన ఘటన -నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం

**బాపట్ల రూరల్,డిసెంబర్14,ప్రభాతవార్త :** అర్ధరాత్రి సమయంలో ఆ గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.గాఢ నిద్రలో ఉన్న ఆ గ్రామంలో ప్రజలు ఒక్కసారిగా నిద్రలేచి పరుగులు తీసి సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు.తన తల్లిదండ్రులకు దినం చేయాలని గ్రామంలో ఉన్న వారికి కుమారుడు తెలపడంతో ఏమైందో తెలియని గ్రామస్తులు వృద్ధాప్యంలో ఉన్న నిందితుడు తల్లిదండ్రుల ఇంటికి పరిగెత్తుకుంటూ వెళ్లేసరికి రక్తపు మడుగులో తలలు గుర్తించలేని పరిస్థితిలో మృతి చెందిన మృతదేహాలను చూసి ఒక్కసారిగా కంగుతిన్నారు.బాపట్ల జిల్లా బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో జరిగిన జంట హత్య బాపట్ల నియోజకవర్గంలో సంచలనంగా మారింది.అప్పికట్ల గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.సమాచారం మేరకు పాగోలు విజయ భాస్కరరావు రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు (70)పాగోలు వెంకట సాయి కుమారి (65)ఇరువురికి ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు.కుమార్తె,కుమారుడుకు వివాహం చేసి అప్పికట్ల గ్రామంలో వృద్ధులు స్థిరపడ్డారు.కుమారుడు పాగోలు కిరణ్ చంద్ర చీరాల బోసునగర్‌లో పోస్టల్ శాఖలో ఉద్యోగం చేస్తున్నారు.పాగోలు విజయభాస్కరరావు ప్రధానోపాధ్యాయుడిగా పదవి విరమణ చేసిన అనంతరం వచ్చిన డబ్బులను ఆయన దగ్గర ఉన్న ఆస్తి పాస్తులను కుమార్తెకు ఇస్తున్నాడన అసక్కుతో కుమారుడు పాగోలు కిరణ్ చంద్ర గత రోజులుగా వృద్ధ తల్లిదండ్రులతో వాగ్వాదానికి దిగుతున్నాడు.ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఒంటిగంట సమయంలో అప్పికట్ల గ్రామంలో ఉన్న నివాసంలో కిరణ్ తల్లిదండ్రులతో అర్ధగంటసేపు వాగ్వాదానికి దిగి పక్కనే ఉన్న మంచం కొడుతో వృద్ధ తల్లిదండ్రులను తలభాగాలపై కొట్టి హత మార్చాడు.గ్రామంలో ఉన్న వారి ఇళ్లకు వెళ్లి మా అమ్మ,నాన్నకు దినం చేయాలని తల్లిదండ్రును చంపేశానని చెప్పడంతో గ్రామస్తులు ఉరుకులు పరుగులతో మృతదేహాలు ఉన్న నివాసానికి చెరుకుని పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధికంగా చేరుకుని నిందితుడిని కాళ్లు చేతులు కట్టేసి పోలీసులకు అప్పగించారు. సమాచారం అందుకున్న బాపట్ల డిఎస్పీ వెంకట రామాంజనేయులు సంఘటన ప్రదేశానికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వవైద్యశాలకు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులతో డిఎస్పీ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.బాపట్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఆర్థిక లావాదేవిలు ఆస్తి తగాదాల నేపథ్యంలో హత్య జరిగిందని పోలీసులు భావిస్తున్నారు.



హత్యకు గురైన వృద్ధ దంపతులు (ఫైల్ ఫోటో)

## ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం : ఇస్కాన్ ప్రతినిధి విలాస విగ్రహదాసు

**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** తాడేపల్లి కుంచనపల్లిలోని "హరే కృష్ణ గోకుల క్షేత్రం" నందు శనివారం జరిగిన లక్ష్మీ నరసింహస్వామి హోమానికి హాజరై రాధాకృష్ణుల స్వామివారిని దర్శించుకొని అనంతరం భక్తులకు ఉచితంగా భగవద్గీతను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీచేశారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఇస్కాన్ ప్రతినిధి విలాస విగ్రహదాస్‌లు మీడియాతో మాట్లాడుతూ...

**ఇస్కాన్ ప్రతినిధి విలాస విగ్రహదాస్ వివరణ :** గత రెండు రోజుల క్రితం కొంతమంది భక్తులు ఢిల్లీ నుంచి వచ్చి భగవద్గీత పుస్తకాలను విక్రయిస్తున్నారు.ఈ క్రమంలో కొంత సమన్వయ లోపం జరిగింది.వారు కొంత ఉత్సాహంతో బైకులు,కార్లు ఆపి విక్రయిస్తున్నారని కూడా మా దృష్టికి వచ్చింది.అయితే ఎమ్మెల్యే చెప్పింది ఏమనగా భగవద్గీత చాలా పవిత్రమైంది.కాబట్టి దీన్ని రోడ్డుమీద కాకుండా సముచిత స్థానంలో ఏర్పాటు చేసి విక్రయిస్తే బాగుంటుందని వారికి సూచించారు.కానీ వారు ఇతర రాష్ట్రాలవాసులు అందులో యువత కనుక ఉద్వేగానికి లోనై మేడం గారి ఆలోచన అర్థం చేసుకోలేక




పోయారు.ఎమ్మెల్యే ఆది నుండి ఇస్కాన్‌కు ఎంతో అండగా నిలుస్తూ వస్తున్నారు.గీతా జయంతి సందర్భంగా ప్రతి ఏడాది భగవద్గీత గీతా మకరంధం అనేక పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తూ ఉంటాడు ఇటువంటి వారు సనాతన ధర్మాని అడ్డుకునా న్నరని ప్రచారాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము వారి మీద మాకు సంపూర్ణ నమ్మకం ఉందని తెలియజేస్తున్నాను.

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి వివరణ :** నరసింహస్వామి యజ్ఞంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను.ఈ పూర్ణాహుతి కార్యక్రమానికి ఇస్కాన్ వారు నన్ను ఆహ్వానించడం జరిగింది.భక్తులందరికీ భగవద్గీతలను అందించడం జరుగుతుంది.అనంతశేష గుడి నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమంలో కూడా పాల్గొన్నాను.ఈ సందర్భంగా కొన్ని విషయాలను ప్రజల ముందు ఉంచుతున్నాను. ఆ ఘటన జరిగిన రోజు నేను ట్రాఫిక్ సమస్యల మీద నియోజకవర్గ వ్యాప్తంగా ట్రాఫిక ,లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలసి పర్యటించడం జరిగింది.ఈ పర్యటనలో ట్రాఫిక్‌కు ఇబ్బంది పేట్టే అనేక వర్గాల వారికి పలు సూచనలు చేశారు.ఈ దశలో ఇస్కాన్ భక్తులు ఎదురుపడి వాహనాలు ఆపి భగవద్గీత ను విక్రమిస్తుండంతో నేను వారిని "ఒకస్టాల్ " ఏర్పాటు చేస్తాను ఈ స్టాల్లో విక్రయించుకోండి అని మాత్రమే సూచించడం జరిగింది.ఈ మొత్తాన్ని చూపించకుండా చివరి 30సెకండ్ల వీడియో మాత్రమే చూపించటంలో ఉన్న దురుద్వేద్యం ఏమిటో నాకు అర్థం కావట్లేదు.నేను ఎక్కడా కూడా వీటిని మ్మవద్దని చెప్పలేదు,ఇందులో హిందూ ధర్మాన్ని కించపరచటం.అడ్డుకోవడం లాంటి ఎలాంటి దురుద్దేశ్యాలు లేవు.హిందూ ధర్మాన్ని ఆచరించే నా మీద ఇలాంటి వార్తలు రావడం బాధాకరం,జరిగిన విషయాలు ప్రజలు,భక్తులు సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**నందిగామ డిసెంబర్ 14 ప్రభాతవార్త:** నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన లక్ష్మి ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అథిదులైన 16 అడిషనల్ డిస్టిక్ జడ్జి పి.శ్రీనివాసరావు ఈ ఉచిత కంటివైద్య శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించి నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నందు ప్రజలకు వైద్య పరీక్ష నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 16 అడిషనల్ డిస్టిక్ కోర్టు సూపరింటెడ్ జ్యోతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల న్యాయవాదుల అధ్యక్షుడు చెరుకుపల్లి రామారావు కంటి ఆసుపత్రి సిబ్బంది జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

-మండలంలోని 10సంఘాలు ఏకగ్రీవం -కొన్ని చోట్ల ఫలితాలు ప్రకటన ఆలస్యం

-భారీ బందోబస్తు నిర్వహించిన అర్బన్, రూరల్ పోలీసులు -పది సంఘాల ఫలితాలను వెల్లడించిన మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్


**పొన్నూరు, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** మండల, పట్టణంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో పది సంఘాలు, 120ప్రాదేశిక



నియోజకవర్గాలకు(టీసి) ఎన్నికలు ఎకగ్రీవం అయ్యాయి. కొన్ని చోట్ల ఉపాధ్యక్ష ఎన్నిక విషయంలో నాయకుల మధ్య చిన్నపాటి వాగ్వివాదాలు జరిగినప్పటికీ వాటన్నింటిని అక్కడి నాయకులు పోటీపడినవారికి సర్ది చెప్పి ఏకగ్రీవం చేయడంలో కృతకృత్యులయ్యారు. ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎక్కడా పోటీలో పాల్గొన్న దాఖలాలు లేవు. నీటి సంఘాల ఎన్నికలు గత తొమ్మిదేళ్ళ నుంచి నిర్వహించకుండా గత ప్రభుత్వం తాత్సారం చేసింది. దీంతో ప్రస్తుతం నీటి సంఘాల ఎన్నికలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్నింటిని ఏకగ్రీవంగా నెగ్గుకుంది. నీటి సంఘాలు ఉన్నట్లయితే రైతుల సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు వారి సమస్యలను పరిష్కరించే వీలుంటుందనేది కూటమి ప్రభుత్వం యొక్క ఉద్దేశం. అందుకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అర్బన్, రూరల్ సిఐలు కేశన రవికిరణ్, యాదల కోటేశ్వరరావు పర్యవేక్షణలో ఎస్సైలు గండు కిరణ్‌బాబు, రాజ్‌కుమార్, వాగల శ్రీహరి నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. మండలంలోని పది సంఘాలకు సంబంధించిన ఫలితాలను మండల తహశీల్దార్, మండల ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ మహమ్మద్ జియావుల్ హక్ వెల్లడించారు. 309-నిడుబ్రోలు నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సుఖవాసి అప్పారావు, శ్యామల రామమోహనరావు, 310-మాచవరం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా వేజండ్ల చంద్రశేఖర్, షేక్ సుబాని, 315-మామిళ్ళపల్లి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సూరిశెట్టి రామయ్య, చిలంకూరి అంకమ్మ, 317-దండమూడి అధ్యక్షు, ఉపాధ్యక్షులుగా బొలగాని రామారావు, నున్నా సూర్యనారాయణ, 319-పొన్నూరు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మానుకొండ పెద సుబ్బారావు, గుర్రం ధర్మారావు, 320-మునిపల్లె అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గణిపిశెట్టి రామకృష్ణ, తరణి అంజయ్య వురఫ్ ఆంజనేయులు, 321-జూపూడి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఉప్పాల భాను ప్రసాద్, సంసోను, 322-మన్నవ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా అన్నవరపు హనుమాయమ్మ, షేక్ జానీ సైదా, 323-ఉప్పరపాలెం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఊటుకూరి నరసింహారావు, మొవ్వా రామారావు, 326-వల్లభరావుపాలెం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బొద్దులూరి వెంకటేశ్వరరావు, టి.సాయిబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహశీల్దార్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించిన ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన వివిధ శాఖల అధికారులకు తహశీల్దార్ అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర గనులశాఖా మంత్రి కొల్లు రవీంద్రను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,డిసెంబర్14,ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్ర గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకటరమణ గుండెపోటుతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు



మచిలీపట్నంలోని మంత్రి కొల్లు రవీంద్ర నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆయన సోదరుడు వెంకటరమణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను తన ప్రగాఢ సాను భూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టాబత్తుని చిట్టిబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు "వరల్డ్ ఐస్ స్కేటింగ్ డే"

**గుంటూరు స్పోర్ట్స్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** స్థానిక బి.ఆర్.స్టేడియం స్కేటింగ్ రింక్‌లో వరల్డ్ ఐస్ స్కేటింగ్ డే వేడుకలు డిసెంబర్ 15వ తేది ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ ఖాజా,అధ్యక్షుడు మురళీ,ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ అబ్దుల్ హఫీజ్ ఆధ్వర్యంలో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.అండర్ 10,10-13, 13-15,15-17, 17-19 మరియు సీనియర్ కేటగిరి వారు కూడా పాల్గొన వచ్చన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి స్కేటింగ్ క్రీడాకారులు వరల్డ్ స్కేటింగ్ డే వేడుకలు జరుపుకుంటారని, పాల్గొన ప్రతిఒక్కరికి అసోసియేషన్ తరపున ధృవపత్రాలు ఇవ్వబడతాయన్నారు.

## మంచి నైతిక విలువలు ఉజ్వల భవిష్యత్తుకు పునాది

-ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ,డిసెంబర్14,ప్రభాతవార్త:** విద్యార్థులు నేర్చుకున్న మంచిని ఇలా విని అలా వదిలేయకుండా మంచి నైతిక విలువలు అలవర్చుకుంటే జీవితంలో ఉజ్వల భవిష్యత్‌కు



అవి పునాదిగా మారుతాయని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిక గంగినేని ఫంక్షన్ హాలు నందు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై ప్రేరణాత్మక అవగాహన కార్యక్రమం శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులుతోపాటు సినీనటులు, ప్రముఖ స్ఫూర్తి వక్త కేవీ ప్రదీప్‌లు పాల్గొన్నారు. అలాగే మోటివేషనల్ స్పీకర్స్ రావులపల్లి పుల్లారావు, మొలకా గోవర్ధనుడు, గజవల్లి వెంకట సుబ్బయ్య తదితరులు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే జీ.వీ వ్యక్తిత్వ వికాసంలో ఆదిగురువులు అమ్మనాన్నలే అన్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన తాను కష్టాలకు ఎదురీది ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా జన్మనించి తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, పుట్టిన గడ్డ విస్మరించరాదని ఉద్వేగభరితంగా మాట్లాడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. క్రమశిక్షణ, పట్టుదలతో నిలకడగా అనుకున్న ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని చెప్పారు. విద్యార్థులు అనవసరపు విషయాలకు సమయాన్ని వెచ్చించకుండా భవిష్యత్ లక్ష్యాలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం వక్తలు ప్రసంగించి విద్యార్థులకు అనేక విషయాలు వివరించారు. కార్యక్రమంలో పట్టణంలోని పలు విద్యాసంస్థల డైరెక్టర్లు యడవల్లి శ్రీదేవి, వై.ఎల్ కిషోర్, బొడ్డపాటి లింగారావు, శివశక్తి ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జీ.వీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

**పొన్నూరు, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ జన్మదిన వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1981-82బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పొన్నూరు, కసుకర్రు వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు పండ్లు, ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల ప్రశాంతరాజు, ఏమినేని బ్రహ్మం, షేక్ కరీముల్లా, మస్తాన్ జానీ, గౌస్, చక్కా శ్రీనివాసరావు, వడ్రాణం కోటేశ్వరరావు, వినుకొండ రమేష్‌బాబు, కనికిచర్ల వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



**ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆధ్వర్యంలో:** ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు, అవ్వారు వెంకటేశ్వరరావు, తదితరులు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో మరింత మెరుగైన పదోన్నతిని పొందాలని బాపనపల్లి ఆకాంక్షించారు.

## వైకాపా నాయకులకు రైతులు ఇప్పుడు గుర్తుకువచ్చారా : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,డిసెంబర్14,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులు ఉన్నారని వైఎస్ఆర్‌సిపి నాయకులకు ఇప్పుడు గుర్తుకువచ్చిందా అని మాజీమంత్రి, నియొజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. శనివారం ప్రత్తిపాటి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రైతన్నలకు పండించిన పంటకు మద్దతు ధర, నష్టపరిహారం కోసం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలియచేసేవరకు కనీసం క్షేత్రస్థాయి పర్యటనకు



రాని వైఎస్ఆర్‌సిపి నాయకులుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6నెలలైనా పూర్తికాక మునుపే రైతాంగానికి అన్యాయం జరుగుతుందని రోడ్డెక్కడం విడ్డూరంగా ఉందని ప్రత్తిపాటి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా రైతన్నలకు కనీస పంట నష్టపరిహారం చెల్లించడం జరగలేదని, గిట్టుబాటు ధరకూడా ఇవ్వలేదని నారా చంద్రబాబునాయుడు అసెంబ్లీలో క్రాప్ ఇన్సూరెన్స్‌పై నిలదీస్తే ఆఘమేఘాలమేద చెల్లించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయంలో ఉద్యానశాఖను నిర్వీర్యం చేశారని, రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులోకి లెకుండా చేశారని విమర్శించారు.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు భరోసాక్రింద రూ15వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చి ఒక్కొక్క రైతుకు కేవలం రూ13,500 మాత్రమే చెల్లించారని, ఇందులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ 6వేలు పోను మిగిలిన రూ7,500 మాత్రమే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చెల్లించి రైతులను మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6నెలలలోపే రైతులకు మద్దతు ధర చెల్లించడమే కాకుండా పంట కొనుగోలు చేసిన వెంటనే 24 గంటలలోపుగా రైతుల ఖాతాలో డబ్బులు జమచేసిందని అన్నారు. రైతన్నలకు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ప్రత్తిపాటి తెలిపారు.

## వాహనాలు ఢీ కొని చిన్నారి మృతి

నలుగురికి తీవ్ర గాయాలు

**ఈపూరు,డిసెంబర్14,ప్రభాతవార్త:** మండలంలోని కూచినపల్లి గ్రామ సమీపంలో రెండు కార్లు ఢీ కొన్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒక పాప మృతి చెందగా నలుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం నర్సరావుపేటకు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఈపూరు ఎస్ఐ ఉమామహేశ్వరరావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పాప మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ముప్పాళ్ళ 1 డబ్ల్యూయుఏ 194 నీటి సంఘం అధ్యక్షులుగా లింగ ప్రసన్న ఎన్నిక

**ఈపూరు,డిసెంబర్14,ప్రభాతవార్త:** మండలంలోని ముప్పాళ్ళ 1 డబ్ల్యూయుఏ 194 నీటి సంఘం అధ్యక్షులుగా లింగ ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారి బి. అరుణ ఎన్నిక ధృవపత్రాలు అందజేశారు.



## డబ్ల్యూయుఏ 248 నీటి సంఘం అధ్యక్షులుగా గంగినేని రాఘవ ఏకగ్రీవం

**నూజెండ్ల,డిసెంబర్14,ప్రభాతవార్త:** మండలంలోని త్రిపురాపురం మేజర్ డబ్ల్యూయుఏ 248 నీటి సంఘం అధ్యక్షులుగా గంగినేని రాఘవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా గంగినేని చిన్న వెంకటరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారి పోకల హనుమంతరావు ఎన్నిక ధృవపత్రాలు అందజేశారు.



## కూటమి ప్రభుత్వానికి ఏసుక్రీస్తు ఆశీస్సులు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల,డిసెంబర్14,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వానికి ఏసుక్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉన్నాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రమైన నాదెండ్లలో రక్షణక్రీస్తు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దైవజనులు బోటుమంచి సాధు ఏసోబు, మరియమ్మ మెమోరియల్ కన్వెన్షన్ హల్ ప్రారంభోత్సవానికి ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్వెన్షన్ హల్‌ను ఎంతో సుందరంగా నిర్మించారని, హల్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. క్రీస్తు జన్మించినరోజు జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలను ప్రత్తిపాటి తెలియచేశారు. ప్రపంచంలో చాలా దేశాలలో అత్యంత వైభవంగా జరుపుకునే అతిపెద్దపండుగ క్రిస్మస్ అని ప్రత్తిపాటి అన్నారు. గ్రామాలలో జరిగే సెమీక్రిస్మస్ వేడుకలలో తాను పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏసుక్రీస్తు ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, నెల్లూరి సదాశివరావు, నల్లమోతు హరిబాబు, సంఘపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

**దుర్గి, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** దుర్గి మండలంలో శనివారం జరిగిన ఓబులేశునిపల్లె నెమలిగండి చెరువు ఆత్మకూరు త్రాగునీటి చెరువులకు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయా య్యి. రెండు సాగునీటి చెరువుల క్రింద ఒకొక్క చెరువుకు 6 ప్రాదేశిక నియోజక వర్గాలున్నాయి. ఓబులేశుని పల్లె నెమలిగండి చెరువు డిస్ట్రిబ్యూషన్ కమిటి చైర్మన్‌గా పూనాటి భాస్కర్‌రావు, ఉపాధ్యక్షులుగా కిన్నెర మరియమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులుగా భాణావత్ హనుమానాయక్, ఉన్నం వెంకటేశ్వర్లు, కిన్నెర మరియమ్మ, పూనాటి భాస్కర్ రావు, చాట్ల శ్రీనివాసరావు, సింగు అంజమ్మలు ఏకగ్రీవం అయ్యారు. ఆత్మకూరు చెరువు ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు కూడా





ఏకగ్రీవం అవ్వగా డిస్ట్రిబ్యూషన్ కమిటి చైర్మన్‌గాభూసాని లింగయ్య, ఉపాధ్యక్షులుగా గోళ్ళ శివయ్య, సభ్యులుగా గాలి శరవయ్య, గాలి గణేష్, ఆరె కృష్ణయ్య, నామసాని మల్లిఖార్జున రావులు ఏకగ్రీవంగా ఎన్నికయా ్యరు. నెమలిగండి చెరువు సాగునీటి సంఘం ఎన్నికల అధికారిగా దుర్గి ఎంపిడిఒ శివ ప్రసాద్, ఆత్మకూరు సాగునీటి సంఘం ఎన్నికల అధికారిగా యన్‌యస్‌బి.జె.ఈ శివయ్య, ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

## 16న ప్రజాదర్బార్

**వినుకొండ,డిసెంబర్14,ప్రభాతవార్త:** ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేది ఉదయం 9 గంటలకు స్థానిక పురపాలక సంఘం కార్యాలయం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. పట్టణ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉంటే కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యేకు తెలియపర్చాలని కోరారు.

## అయ్యప్పస్వామి దేవస్థానంలో నేడు పుష్పయాగం

**చిలకలూరిపేటరూరల్,డిసెంబర్14,ప్రభాతవార్త:** మండలంలోని చినపసుమర్రు ఓగేరుకు దక్షణాన ఉన్న అయ్యప్పస్వామి దేవస్థానంలో మండల మహోత్సవంలో భాగంగా ఆదివారం అయ్యప్పస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానలో ఈ పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు రవిశంకర్ తెలిపారు. కావున ఈ కార్యక్రమంలోభక్తులందరూ పాల్గొని స్వామివారిని పూజించి తీర్ధప్రసాదాలు గైకొనవలసినదిగా ఆయన కోరారు.

## ఘనంగా శ్రీ కాశీనాయన 29వ ఆరాధన మహోత్సవం

**వినుకొండ,డిసెంబర్14,ప్రభాతవార్త:** స్థానిక ఏనుగుపాలెం రోడ్డు మార్కెట్‌యార్డు వద్ద గల కాశీనాయన ఆశ్రమంలో 29వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా శనివారం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం, ప్రత్యేక పూజలు, మహిళా భక్తులచే సత్సంగం పారాయణం, భజన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. 108 వంటకాలతో భక్తులకు అన్నదానం చేశారు. రాత్రికి బ్రహ్మంగారి పూర్తి నాటక ప్రదర్శన చేశారు.



## ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

**కారంపూడి, డిసెంబరు 14 ప్రభాతవార్త:** సాగునీరు చివరి భూముల వరకు అందించాలని సాగునీటి సంఘాల ద్వారానే సాధ్యమవుతుందనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించింది. సబ్ డివిజన్ పరిధిలో 16



నీటి సంఘాలు ఉన్నాయి. శనివారం కారంపూడి మండలంలోని కారంపూడి, మిరియాల-1, 2, చింతపల్లి, ఒప్పిచర్ల, చినగార్లపాడు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. కారంపూడి నీటి సంఘం అధ్యక్షునిగా కోదాటి పోలయ్య, ఉపాధ్యక్షునిగా బొమ్మిన శేషగిరి, చింతపల్లి అధ్యక్షునిగా పంగులూరి అంజయ్య, ఉపాధ్యక్షునిగా కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మిరియాల-1 అధ్యక్షునిగా కొనకంచి పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షునిగా మేకల వెంకటరెడ్డి, మిరియాల-2 అధ్యక్షునిగా దొడ్డా చినరమణ, ఉపాధ్యక్షునిగా నలబోతు సీతా రామయ్య, ఒప్పిచర్ల అధ్యక్షునిగా పంగులూరి అంజయ్య (నీళ్ల అంజయ్య), ఉపాధ్యక్షునిగా పాతూరి గురవయ్య, చినగార్లపాడు అధ్యక్షునిగా నంధ్యాల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షునిగా చల్లా శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. వీరితోపాటు పాలక మండలి సభ్యులు కూడా ఎన్నిక కావడంతో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గత వైకాపా ప్రభుత్వంలో సాగునీటి ఎన్నికలు నిర్వహించకపోవడంతో మేజర్లు మరమ్మతులకు నోచుకోలేదు. తెలుగుదేశం పార్టీ గతంలో 2003లో ఎన్నికలకు శ్రీకారం చుట్టగా 2015లో ఎన్నికలు నిర్వహించగా 2020తో ముగిశాయి. వైకాపా ప్రభుత్వం సాగునీటి సంఘాలను పట్టించుకోకపోవడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఎన్నికలు నిర్వహించింది. ఎన్నికల్లో గెలుపొందిన వారికి పత్రాలను అందజేశారు. డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, పోలింగ్ బూత్‌లను పరిశీలించి సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూశారు. ఎన్నికల అధికారులుగా ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ రవికుమార్, సబ్ డివిజన్ డీఈ వెంకట సుబ్బయ్య, వీఆర్వోలు రోహిణి, కోటేశ్వరరావు, బండ్ల రామారావు, దేవదాసు తదితరులు ఉన్నారు. చింతపల్లి నీటిసంఘం అధ్యక్షునిగా ఎన్నికైన అంజయ్యను తెలుగుదేశం పార్టీ నేతలు అభినందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, బొల్నేడి శ్రీనివాసరావు, గాడిపర్తి పూర్ణయ్య, రమావత్ నాగులునాయక్ పాల్గొన్నారు.

## నిడుబ్రోలు నీటి సంఘం అధ్యక్షుడిగా సుఖవాసి

**పొన్నూరు, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** 309-నిడుబ్రోలు నీటి సంఘం అధ్యక్షుడిగా సుఖవాసి అప్పారావు, ఉపాధ్యక్షుడిగా శ్యామల రామమోహనరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిడుబ్రోలు మునిసిపల్ హైస్కూల్‌లో జరిగిన ఎన్నికల్లో 12 టీసిలకు సంబంధించిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుఖవాసి అప్పారావు రెండు టీసి సభ్యుడిగా ఎన్నికవగా, రామమోహనరెడ్డి 12వ టీసి సభ్యుడిగా



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ నియామకపత్రాలను అందజేశారు. నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షులను, సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎఎస్ఓ నల్లాని ప్రసాద్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, ఎన్నికల సీనిరయ్ అసిస్టెంట్ హసన్ అహమ్మద్, పలువురు విఆర్వోలు, సిబ్బంది, నాయకులు సుఖవాసి సుధీర్‌చంద్, ఆరె ప్రసాద్, యామని శ్రీహరి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పంచారామ ప్రథమ క్షేత్రము అమరావతిలో దత్త జయంతి

**అమరావతి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** అమరావతి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి దేవస్థానంలో ఉపాలయమైన పంచాయతన పూర్వక అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శనివారం దత్తాత్రేయ స్వామివారికి అత్యంత భక్తి శ్రద్ధలతో పంచామృతాభిషేకాలు జరిపి తదనంతరం స్వామివారికి విశేష అలంకరణ చేసి ఆలయ అర్చకులు శంకరమంచి రాజశేఖర్ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మార్గశిర శుద్ధ చతుర్దశి, పౌర్ణమి ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సునీల్‌కుమార్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిఏర్పాట్లు చేశారు. భక్తులు అందరూ స్వామివారి పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించి తన్మయత్వం పొందారు.



## నేడు కుంచనపల్లిలో ఉచిత వైద్యశిబిరం

**తాడేపల్లి,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** మానవసేవా సంస్థ ఆధ్వర్యంలో కుంచనపల్లిలోని డీమార్ట్ పక్కన రామ్ స్నేహ ఎవెన్యూ అపార్ట్‌మెంట్‌లో ప్రతినెలా రెండవ ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయబడుతుందని మానవ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వంగర సురేష్‌కుమార్ తెలిపారు.డిసెంబర్ 15వ తేది ఆదివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఈ వైద్యశిబిరంలో కంటి వైద్యులు,జనరల్ వైద్యులు,డయాబెటిక్,దంత వైద్యులు పాల్గొని ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా అందిస్తారన్నారు.వైద్యశిబిరంలో ఉచితంగా షుగరు,బిపి పరీక్షలు చేయబడతాయన్నారు.ఈ అవకాశాన్ని రామ్ స్నేహ ఎవెన్యూలో నివసిస్తున్నావారు.కుంచపల్లి మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## అంబరాన్నంటిన సంబరాలు

-జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన అభిమానులు

**పొన్నూరు, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, సహ ఎమ్మెల్యేలు, జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన అశేష అభిమానంతో చింతలపూడి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మూడు దశాబ్దాలకు పైగా రాజకీయంగా రాష్ట్రంలోనే పేరున్న నాయకుడిగా ఎదిగిన



నరేంద్రకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు పోటీ పడ్డారు. మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు పలు అసోసియేషన్లు, పలు వార్డుల్లో జన్మదినోత్సవ వేడుకలను అంబరాన్నంటే విధంగా నిర్వహించారు. నియోజకవర్గమే కాదు జిల్లా మొత్తం నరేంద్రకుమార్ ప్లెక్సీలతో, కటౌట్లతో నిండి పోయింది. నియోజకవర్గంలోని ప్రతి వార్డులో , వీధిలో నరేంద్రకుమార్ జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలు ఆనందోత్సాహాల నడుమ జన్మదిన వేడుకలను నిర్వహించారు. వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు, వైద్యశాలల్లోని రోగులకు, వివిధ రకాల యాచకులకు కేక్‌లను, పంపిచపెట్టడంతోపాటు పండ్లు, ఫలాలు, ఆహార పొట్లాలను పెద్ద ఎత్తున పంచిపెట్టారు. నియోజకవర్గంలోని అధికారులు, అనధికారులు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ స్వగ్రామం చింతలపూడి వెళ్ళి నరేంద్రకుమార్‌కు దుశ్శాలువాలతో, బొకేలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం, ములుకుదురు శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం అర్చకస్వాములు నరేంద్రకుమార్ ఇంటి వద్ద వేదాశీర్వచనం చేశారు. టిడిపి నాయకులు, పత్రికా విలేకర్లు, వివిధ సంఘాల వారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలవారు తదితరులు నరేంద్రకుమార్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 9 టిసిలలో నీటి సంఘం అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం

**పెదకూరపాడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** నీటి సంఘాల ఎన్నికలు శనివారం నిర్వహించారు. 100 టి.సి.నీటి సంఘాల అధ్యక్షులుగా వేదగిరి రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రత్నా చంద్రరావు తెలిపారు. 110 కి భాష్యం శ్రీనివాసరావు, 111 కి ఎలమంచిలి రామకృష్ణ, 118 కి వడ్లమూడి అప్పారావు, 119 కి కొమ్మినేని



వెంకటేశ్వర్లు, 120 బోడపాటి బాల రమేష్, 121 కి ఓట్లపల్లి నాగేశ్వరరావు, 123 కి నంబూరు పుల్లారావు, 124 కి మద్దినేని చిన్నారావ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి నియామకపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, స్థానిక నాయకులు ఆర్తిమల్ల రమేష్, బెల్లంకొండ రామ్‌గోపాల్‌రావు, అజుముల్లా, వడ్లమూడి అప్పారావు, అంద్రా ప్రసాదు, ఏటుకూరి బ్రహ్మయ్య, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు నీటి సంఘం అధ్యక్షునిగా సుబ్బారావు

**పొన్నూరు, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** 319-పొన్నూరు నీటి సంఘం అధ్యక్షుడిగా మానుకొండ పెద సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా గుర్రం ధర్మారావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఇందులో 12టీసిలకు ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారి ఇరిగేషన్ ఎఈ కె.రామమూర్తి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇక్కడ సభ్యులందరినీ ఏకతాటిపైకి తేవడంలో పాత పొన్నూరుకు చెందిన టిడిపి నాయకులు కృతకృత్యులయ్యారు. గెలుపొందిన నూతన సంఘాన్ని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందించారు.



## నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులర్పిద్దాం

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 15వ తేది ఉదయం 10గంటలకు స్థానిక మార్కెట్‌సెంటర్‌లోని విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో ఎంపిలు,ఎమ్మెల్యేలు,అధికారులు నివాళులర్పిస్తారని,కావున నాయకులు,పురప్రజలు నివాళులర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు.

## 16నుంచి శ్రీరామనామ క్షేత్రంలో 98వ శ్రీరామకోటి మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీశృంగేరి పీఠ పాలిత శ్రీసీతారామ సంకీర్తన సంఘం,శ్రీరామానామ క్షేత్రం గుంటూరు కార్యనిర్వాహకులు రాగం వెంకట లీలాసుందరి,మస్తాన్‌రావు దంపతులు,క్షేత్ర పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో డిసెంబర్ 16నుంచి డిసెంబర్ 21 వరకు 98వ శ్రీరామకోటి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రాంగణంలో జరిగిన ఒక సమావేశంలో లీలాసుందరి తెలిపారు.ఈ సందర్భంగా రాగం వెంకట లీలాసుందరి మాట్లాడుతూ అంకురారోపణ,అఖండ జ్యోతి స్థపనతో ప్రారంభమై ప్రతిరోజు రాష్ట్ర,రాష్ట్రేతర ప్రాంతాల నుండి వస్తున్న సమాజాల అఖండ హరినామ సంకీర్తనలు,ఆధ్యాత్మిక ఉపన్యాసాలు,ప్రతిరోజు స్వామివారి అమ్మవార్ల నగరోత్సవం,బుర్రకథలు,హరికథలు జరుగుతాయన్నారు.ప్రత్యేకంగా 17వ తేది ఉదయం శ్రీరామకోటి తులసీ సహస్రనామార్చనలు,18న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం,19ఉదయం శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి సహస్ర నాగవల్లీ దళార్చన,20వ తేది ఉదయం శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం,21వ తేది తెప్పతిరునాళ్ళు క్షేత్ర పుష్కరిణి లో కనుల పండువగా జరుగుతుందన్నారు.భక్తులు కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలన్నారు.



# 16నుండి ధనుర్మాస వ్రత మహోత్సవాలు ప్రారంభం

### -త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు

**మంగళగిరి,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** మంగళగిరి బైపాస్ రోడ్డు బాపూజీ విద్యాలయం ప్రాంగణంలో ఈనెల 16నుంచి జనవరి 13వ తేది వరకు నెలరోజులపాటు ధనుర్మాస వ్రత మహోత్సవాలు నిర్వహించనున్నట్లు వైటిఆర్ ట్రస్ట్ చైర్మన్ యర్రాకుల తులసీరామ్ యాదవ్ తెలిపారు.శనివారం ఉదయం బాపూజీ విద్యాలయ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో లైలా గ్రూప్స్ చైర్మన్ గోకరాజు గంగరాజు తో కలసి వివరాలు వెల్లడించారు.తులసీరామ్ యాదవ్ మాట్లాడుతూ మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దివ్యఆశీస్సులతో అమరావతి రాజధాని అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ధనుర్మాస వ్రత మహోత్సవ పూజా, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు,కోలాటం, గీతా లాపన నిర్వహిస్తున్నట్లు తెలి పారు.ఆయా కార్యక్రమాలకు త్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో జరుగుతాయన్నారు.ఈనెల 16వ తేది సాయంత్రం 4గంటలకు పూజా మహోత్సవ



కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా తీర్థ ప్రసాదాలు అందజేస్తారని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.లైలా గ్రూప్స్ చైర మన్ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ నూతనంగా ఆవిర్భావించిన అమరావతి రాజధానిలో ధనుర్మాస మహోత్సవాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,మంత్రి నారాలోకేష్ లు తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొంటారని గంగరాజు తెలిపారు.నెలరోజులపాటు జరిగే మహోత్సవాల్లో ప్రతిరోజు 15వేల మంది భక్తులకు అన్నసంతర్పణ,తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందన్నారు.విలేకరుల సమావేశంలో క్రేన్ సంస్థ చైర్మన్ గ్రంధి కాంతారావు,జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సెక్రటరీ సదిమేల శ్రీకూర్మానాథస్వామి ,సీతానగరం జీయర్ ఆశ్రమ ప్రతినిధులు పురాణం వెంకటాచారు ్యలు,మధుసూదనాచార్యులు,సదిమేల రఘునాథ్,విశ్రాంత డిఐజీ వెంకటస్వామి,ధ్యానమండలి ప్రతినిధులు ఆకురాతి శంకరరావు,లక్ష్మీ,వికాస మండలి సభ్యులు పాల్గొన్నారు.

# బేస్ బాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** అండర్-19 బేస్ బాల్ పోటీలను శనివారం సత్తెనపల్లి పట్టణంలోని లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ



చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండాలన్నారు. క్రీడల్లో రాణించే వారికి ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలియజేశారు. ఎమ్మెల్యే ప్రవీణ్ వెంట పలువురు పార్టీ నాయకులు, ప్రముఖులు ఉన్నారు.

# జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**పెదకూరపాడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేసిన ముష్కాలను వెంటనే అరెస్ట్ చేయాలని పెదకూర పాడు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాలను చేపట్టారు. కడప జిల్లా పులివెందు లలో సాక్షి విలేకరులపై దాడులకు నిరసనగా శనివారం పెదకూరపాడు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ మీసాలు దానియేలుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్బరా దాసు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు



కఠినచట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. దాడులు చేసిన వారిని ఇంతవరకు అరెస్టులు చేయకపోవడం బాధాకరమన్నారు. దాడులు నివారించకపోతే భవిష్యత్తులో జర్నలిజానికి పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువచ్చే విలేకరులను దాడులు చేసి గాయపరచడం సరికాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ నాయకులు పరగటి రాజు, పర్చూరు పూర్ణచంద్రరావు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఉన్నత పదవులు అధిరోహించాలి

### -రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** పొనూ ్నరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం అభిలషించారు.శనివారం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌పుట్టినరోజు సందర్భంగా యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఉజ్వల హోమ్ లో కేక్ కట్‌చేశారు.అక్కడి అనాధ పిల్లలకు భోజనం,పండ్లు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ జన్మదినం సందర భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయ మన్నారు.భవిష్యత్తులో నరేంద్రకుమార్ ఉన్నతపదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో దూరవిద్య



కేంద్రం పరీక్షల ఇన్‌చార్జి సమన్వయకర్త ఆచార్య డి.రామచంద్రన్ మాట్లాడుతూ పొనూ ్నరు నియోజకవర్గం నుంచి అనేకసార్లు నరేంద్రకుమార్‌ను ప్రజలు గెలిపిస్తున్నారంటే కుల,మతాలకు అతీతంగా ఆయన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,అంకితభావం,నిస్వార్ధసేవలే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో దూరవిద్యా కేంద్రం ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఆచార్య వి.వేంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్,టిఎన్‌టియుసి సమన్వయకర్త డాక్టర్ మందూరి వెంకటరమణ,టిడిపి మండల నాయకులు కొరటాల రవీంద్ర,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కొర్రపాటి అభిషేక్,టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రాయవరపు హరిష్,ఉదయ్,మనోజ్,జెఎంజె హోమ్ నిర్వాహకులు సిస్టర్ రోజ్‌లీనా తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నికల్లో కొల్లూరు మండలంలో సత్తా చాటిన తెదేపా

**కొల్లూరు, డిసెంబర్ 14 (ప్రభాతవార్త) :** మాజీ మం త్రి, వేమూరు నియోజకవర్గ శాసన



సభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాల మేరకు మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు సాగునీటి సంఘాల ఎన్నికలలో కొల్లూరు మండలంలోని అన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నీటి సంఘం ఎన్నికల్లో కొల్లూరు, అనంతవరం నాగవల్లి రత్నబాబు అధ్యక్షులు, బొల్లిముంత వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు, రావికంపాడు కాసరనేని మోహన్‌రావు అధ్యక్షులు, బొందలపాటి రామ్మోహన్‌రావు ఉపాధ్యక్షులు, కొల్లూరు యలవర్తి కోటేశ్వరరావు అధ్యక్షులు, తాడేపల్లి శ్రీనివాసరావు ఉపాధ్య క్షులు, దోనేపూడి వెనిగళ్ళ నీలా కృష్ణమూర్తి అధ్యక్షులు, ఆరేపల్లి సుధాకర్‌రావు ఉపాధ్యక్షులు, ఈపూరు మల్లంపాటి హరిబాబు అధ్యక్షులు, తలసిల బోస్ ఉపాధ్యక్షులు నీటి సంఘం ఎన్నికల్లో ఎన్నికైన అభ్యర్థులందరికి కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికైన అభ్యర్థులక అభినందనలు తెలియజేశారు.

# డబ్ల్యూయుఏ అధ్యక్ష, ఉపాధ్యాక్ష ఎన్నికల్లో 7ఏకగ్రీవం

**అమృతలూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** మండలంలో 7 సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులను టిసి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తహశీల్దార్ కె.నెహ్రూబాబు తెలిపారు. శనివారం మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మూల్పూరు సాగునీటి సంఘం అధ్యక్షులుగా లీలాకృష్ణమూర్తిని, ఉపాధ్యక్షులుగా మొవ్వా ప్రభాకరరావును టిసి



సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కూచిపూడిలో యలవర్తి రఘుబాబు, ఉపాధ్యక్షులుగా కొండూరు శివశంకరరావును, అమృతలూరులో గోవాడ రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా లాం రాధాకృష్ణ సుబ్రహ్మణేశ్వరరావును, గోవాడలో అధ్యక్షులుగా కావూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా తురుమెళ్ళ రామమూర్తిని, ఇంటూరులో అధ్యక్షులుగా బోరుగడ్డ శామ్యూల్, ఉపాధ్యక్షులుగా సుకవాసి వాసుదేవవరప్రసాదరావును, మోపర్రులో అధ్యక్షులుగా ఎ.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా సుంకర శివరామకృష్ణను, ప్యాపర్రులో అధ క్షులుగా కొరటా లీలా సత్యసాయి, ఉపాధ్యక్షులుగా దాసరి మాధవరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిసి సభ్యులుగా, అధ్యక్ష, ఉపాధ్యాక్షులుగా ఎన్నికైన వారికి ధృవీకరణ(డిక్లరేషన్) పత్రాలను ఆయా సంఘాల ఎన్నికల అధికారులు అందజేశారు.

# జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

**గుంటూరు విద్య,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** మంచిని చేరవేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగానిలబడుతున్న జర్నలిస్టులపై దాడిచేయడం హేయమైన చర్య అని గుంటూరు జిల్లా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసిమళ్ళ రాజేష్ అన్నారు.



పులివెందులలో సాక్షి విలేఖరిపై కొందరు దుర్మార్గులుదాడి చేయడాన్ని నిరసిస్తూ గుంటూరు జిల్లా తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం నగరంపాలెం గుర్రం జాషువా విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వాసిమళ్ళ రాజేష్ మాట్లాడుతూ జర్నలిసు ్టలు వృత్తిలో భాగంగా వార్తల సేకరణకు ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పనిచేస్తున్నారని అలాంటి జర్నలిస్టులపై దాడిచేయడం దారుణమన్నారు. జర్నలిస్టులపై దాడికి పాల ్పడే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు జర్నలిస్టులకు రక్షణగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి.సాంబశివరావు కమిటీ మెంబర్స్ నేలటూరి నాగరాజు రామారావు, శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా సైకోల భరతం పట్టడానికి కొత్త చట్టాన్ని రూపొందించేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** సోషల్ మీడియా సైకోల భరతం పట్టడానికి కొత్త చట్టాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. ఈ చట్టం వల్ల సోషల్ మీడియాలో అణుచిత పోస్టులు పెట్టే వారి భరతం పచ్చవచ్చని తెలిపారు. తమకు నచ్చని వారిపై ఇష్టారాజ్యంగా అసభ్యకర పోస్టులు పెడుతున్నారని దీని వలన అనేక మంది ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే వారికి ఈ చట్టం ద్వారా అడ్డుకట్ట వేయవచ్చని చెప్పారు. ముందు



చూపున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రానికి అనేక పెట్టుబడులతో పాటు శరవేగంగా రాజధాని అభివృద్ధి చెందడానికి ప్రణాళికలు రూపొందించారన్నారు. ఇటువంటి నాయకుని ఆధ్వర్యంలో పని చేయటం తమకెంతో ఆనందం కలిగిస్తుందని తెలిపారు. అదే విధంగా సిఐడిఐటి రంగాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సముచితంగా ఉందన్నారు. దీనివల్ల ప్రజలకు న్యాయం జరుగుతుందని కత్తెర సురేష్‌కుమార్ తెలిపారు.

# ఉపకులాల ప్రయోజనాల కొరకే ఎస్సీ వర్గీకరణ

**గుంటూరు విద్య,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ అనేది ఎస్సీ కులంలో ఉన్న 59ఉపకులాల ప్రయోజనాల కొరకే కోరుతున్నామని,మాదిగల కొరకు మాత్రమే కాదని ఈ అంశాన్ని ఎస్సీలోని ప్రతి ఉపకులంలోఉన్న ప్రజలందరూ గమనించాలని స్వర్ణాంధ్ర ఎమా ్మర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.శనివారం సిటీ కార్యాలయంలో ఎమ్మార్పిఎస్ కార్యకర్తలతో సమీక్షా సమావేశం జరిగింది అందులో ఆయన మాట్లాడారు.వర్గీకరణ వల్లఇంతవరకు రిజర్వేషన్ ఫలాలు దక్కని ప్రతి ఒక్కరికి కూడా రిజర్వేషన్ ఫలాలు అందే అవకాశం ఉందన్నారు.ఈ వర్గీకరణ ఉద్యమం ఇప్పటిది కాదని దాదాపు 30ఏళ్ళ క్రితం ప్రారంభమైందని గుర్తుచేశారు.ఎసీ ్సకులాల్లోని చాలా ఉప కులాలకు సామాజిక న్యాయం,విద్య,ఉదో ్యగ,రాజకీయ సామాజిక సాంఘీక అంశాల్లో న్యాయం జరగటం లేదనే ఉద్దేశ్యంతోనే సుప్రీంకోర్టు ఎంతో ఉదాత్తమైన తీర్పును వెలువరించిన విషయాన్ని ఏసుబాబు మాదిగ గుర్తుచేశారు.సోమవారం నుండి ఎస్సీ కమీషన్ ఉత్తరాధి జిల్లాల్లో పర్యటిస్తున్న అంశాల్లో తప్పకుండా విజా ్ఞపన పత్రాలను మాదిగ సోదరులు అందజేయాలని,వర్గీకరణ వల్ల జరిగే సామాజిక న్యాయం ఎలా ఉంటుందో,ఎందుకు అవసరమో అనే విషయాలను తప్పకుండా కమీషన్ చైర్మన్‌కు లిఖితపూర్వకంగా అందజేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు.ఐకమత్యంతో ఉద్యమిస్తామని,వర్గీకరణ లక్ష ్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.

# వాగ్ధేవి కళాశాలలో జిల్లా 50వ కబడ్డీ జట్ల ఎంపిక

**నరసరావుపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** వాగ్ధేవి డిగ్రీ కళాశాలలో శనివారం గుంటూరు జిల్లా 50వ జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపిక జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్



చదలవాడ అరవింద్‌బాబు పోటీలను ప్రారంభించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్స్ కపలవాయి రాజేంద్రప్రసాద్, ఓగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు పాశం కృష్ణారావు, కె.కోటేశ్వరరావు, పి.డి. వై.చిరంజీవి పోటీలను పర్యవేక్షించారు. ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపు, ఓటములు సమంగా స్వీకరించాలన్నారు. క్రీడా స్ఫూర్తి ఉంటేనే ఆటలోనూ, జీవితంలోనూ విజయం సాధిస్తా మన్నారు. మానసిక, శారీరక దృడత్వం కోసం ఎటువంటి సమస్యలనైనా తట్టుకునేందుకు క్రీడలు అవసరమన్నారు. మరికొద్ది రోజుల్లో సిఎం చంద్రబాబునాయుడు పిలుపు మేరకు యువజనోత్సవాన్ని నరసరావుపేటలో నిర్వహిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. బాలికల విభాగం నుండి 18 మందిని, బాలుర విభాగం నుండి 18 మందిని పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో ఈ నెల 22 నుండి 24వతేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పి.డి. రాయల ఆంజనేయులు తెలియజేశారు.

# ద్విచక్ర వాహనాల కేసులో నిందితుని అరెస్టు


**నరసరావుపేట క్రైం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** గంజాయితో పట్టుబడిన నిందితుని నుండి రూ.6 లక్షల విలువైన ద్విచక్ర వాహనాలను పట్టణ వన్‌టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో సి.ఐ. విజయ్‌చరణ్, ఎస్.ఐ. వంశీకృష్ణతో కలిసి తెలియజేశారు. వరవకట్టకు చెందిన షేక్.అష్రఫ్



చెడు వెసనాలకు అలవాటుపడ్డాడు. మోటారు బైకుల చోరీతో పాటు గంజాయి విక్రయం వలన ఆదాయం వస్తుందని భావించి షేక్.షరీఫ్, ఉమర్‌సాధిక్‌లతో స్నేహం చేశాడు. వారు విశాఖపట్నం నుండి గంజాయిని తెచ్చి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో అష్రఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 1350 గ్రాములు గంజాయి, రెండు బుల్లెట్‌లు, ఒక పల్సర్ బైక్, మూడు స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ చూపిన కానిస్టేబుల్స్ వీరాంజనేయులు, రాజేష్, కోటేశ్వరరావు తదితరులను డిఎస్పీ కె.నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

# డయల్‌యువర్ డిఎంలో ఫిర్యాదుల స్వీకరణ

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** డయల్‌యువర్ డిఎం కార్యక్రమాన్ని శనివారం స్థానిక డిపో ఆవరణలో నిర్వహించారు. డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ ఫిర్యాదులను స్వీకరించారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు కార్యక్రమం జరిగినట్లు వారు తెలియజేశారు. పట్టణ, పరిసర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను, సూచనలను స్వీకరించామన్నారు. ముఖ్యంగా నరసరావుపేట నుండి చెన్నైకి సర్వీసులు నడపాలని అనీల్ అనే ప్రయాణికుడు కోరారు.



దీనిపై స్పందించిన డిఎం జి.ఎస్.వి.వి.కుమార్ మాట్లాడుతూ ఈ సమస్యను పరిష్కరించేందుకు ఉన్నతాధి కారులతో మాట్లాడటం జరిగిందన్నారు. మాచర్ల నుండి వెళ్తున్న చెన్నై సర్వీసును పిడుగురాళ్ళ, నరసరావుపేట మీదుగా పంపేందుకు ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఖచ్చితంగా డిపో పరిధిలో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ తెలియజేశారు.

# మాలల మహాగర్జనను జయప్రదం చేయండి

**రొంపిచర్ల, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** మాలల మహాగర్జనను జయప్రదం చేయాలని జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు అన్నవరపు కిషోర్ పిలుపునిచ్చారు. పట్టణంలో శనివారం జరిగిన మహాగర్జన గోడ పత్రికల ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షులు రవికుమార్, వెంకట్రావులు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ డిసెంబర్ 15న భారీ



బహిరంగ సభ జరుగుతుందన్నారు. నల్లపాడు సమీపంలో జరిగే సభను జయప్రదం చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల బలం ఏమిటో చూపిస్తామన్నారు. ఎస్సీ వర్గీ ్గకరణ విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# క్రీస్తు బోధనలు ఆచరణీమైనవి

### - ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

**బాపట్ల,డిసెంబర్14,ప్రభాతవార్త :** క్రీస్తు బోధనలు అచరణీమైనవని వేగేశన ఫౌండేషన్ చైర్మన్,బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక సూర్యకాళీప్లాజా కళ్యాణమండవంలో వేగేశన ఫౌండేషన్ అధ్వర్యంలో దైవజనుల సెమీక్రిస్మస్ 2024 సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. తోలుత క్రిస్మస్ భారీ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ సర్వమానవాళి రక్షణకే క్రీస్తు జన్మించారన్నారు. ప్రేమించటం, తోటివారికి



సహాయం చేయడంలోనే క్రిస్మస్ అనందం ఉందన్నారు. దేవుడు ప్రజలను వారి పాపముల నుండి రక్షించి, చీకటి జీవితాల్లో వెలుగును నింపి ప్రతిఒక్కరిని ఒక ప్రకాశవంతమైన వెలుగుగా చేసి పరిశుద్ధాత్మతో నింపాడన్నారు. విశ్వమానవాళి అనందోత్సవాలతో జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన జనులంతాసుఖసంతోషాలతో విలసిల్లాలని అకాంక్షించారు. వేదికపై ఉన్నవారికి, దైవసేవకులకు క్రిస్మస్, నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ అనేది ఒక మతం కాదని మార్గం అని అన్నారు.క్రిస్తు బోధనలు అచరణీమన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మరియు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,టిడిపి నాయకులు తానికొండ దయాబాబు,పల్లం సరోజని,గొలపల శ్రీనివాసరావు,మోదుల శంకర్‌రెడ్డి,కర్లపాలెం మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ బాజీ,నిజాం,పమిడి రవీంద్ర,నియోజకవర్గ దైవ జనులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నీటి సంఘాల ఎన్నికలు

**కర్లపాలెం,డిసెంబర్14,ప్రభాతవార్త :** కర్లపాలెం మండలంలో శనివారం నిర్వహించిన



నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. రైతులు అన్ని నీటి సంఘాల పరిధిలో రైతులని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.338 మల్లావరపు శ్రీనివాసరావు అధ్యక్షులు,గవిని శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడు,334 పులుగు పానకాల రెడ్డి అధ్యక్షులు,మురళీ కృష్ణ ఉపాధ్యక్షుడు,335 దోప్పలపూడి రాశేఖర్ అధ్యక్షులు,ఆంజనేయులు ఉపాధ్యక్షులు,336 పెనుమత్స రంగరాజు అధ్యక్షులు,పిట్టు కృష్ణా రెడ్డి ఉపాధ్యక్షులు,337 బోయిన మునలయ్య అధ్యక్షులు,అక్కల వెంకటరెడ్డి ఉపాధ్యక్షుడు,యాజలి గోరంట్ల ఆంజనేయులు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నీటిపారుదల శాఖ ఏఈ రమణ తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించామని ఆయన వివరించారు.కర్లపాలెం ఎంవిరాజుపాలెం హైస్కూల్లో జరుగుతున్న ఎన్నికలను ఆర్డిఓ గ్లోరియా పరిశీలించారు.మొత్తం మీద నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగియటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ధాన్యానికి మద్దతు ధర లేక అల్లాడుతున్న రైతులు

**కర్లపాలెం,డిసెంబర్14,ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర లేక రైతులు అల్లాడి పోతున్నారు. ప్రస్తుతానికి 76కేజిల బస్తా ధాన్యం రూ.1400లకే కొనుగోలు చేస్తూ ఉండటంతో పెట్టుబడి కూడా రాదని రైతులు ఆవేదన చెందుతున్నారు.గత ప్రభుత్వ హయాంలో ఒక బస్తా రూ.1800 వరకు



విక్రయించామని ఇప్పుడు ధాన్యానికి ధర పడిపోవటంతో రైతన్నలు ఆందోళన చేందుతున్నారు.ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి వ్యవసాయం చేసామని అయినా ధాన్యానికి కనీసం గత సంవత్సరం ఉన్న రేటైనా ఇప్పించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వరికి మద్దతు ధరను ప్రకటించాలని రైతుల వద్ద నుంచి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసి బస్తాకు రూ.1800 ఇప్పించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైభవంగా 4వ రోజు కొనసాగిన సామూహిక హోమాలు

**నిజాంపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నిజాంపట్నంలో వేంచేసి



యున్న శ్రీవేణుగోపాలస్వామి, శ్రీ ప్రసన్నాంజ నేయస్వామి ఆలయ ప్రాంగణంలో బ్రహ్మశ్రీ సద్గురు జగన్నాథస్వామి అనుగ్రహంతో బ్రహ్మశ్రీ సద్గురు జగన్నాథస్వామి ఆశ్రమ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవకోటి జప నవ వింశతి 29వ పూర్ణాహుతి మహాయజ్ఞం సామూహిక హోమాలు 4వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణారావు దంపతులు, మోపిదేవి హరనాధ్ దంపతులు, కుటుంబసభ్యులు శనివారం హోమాలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచన, హోమాలను భక్తులు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి ఆశ్రమ సేవాసమితి, బ్రహ్మశ్రీ శివకేశవ జగన్నాధస్వామి పీఠం అధ్యక్షుడు కనిగల్పుల మోహన్‌కృష్ణప్రసాద్, నిర్వాహకులు బుజ్జాయి, కృష్ణారావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుంబాక సాగునీటి సంఘం అధ్యక్షునిగా రాధాకృష్ణమూర్తి

**చెరుకుపల్లి, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండలంలోని ఆరుంబాక సాగునీటి సంఘం అధ్యక్షునిగా మొహమాటం రాధాకృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాధాకృష్ణమూర్తి ఎంపికపట్ల మండలంలోని తెదెపా పార్టీనాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం గూడవల్లి, ఆరుంబాక, రాంభొట్లపాలెంల సాగు నీటి సంఘాల ఎన్నికలు పూర్తికావటంతో తుదిఎన్నికలపై ఆయా సంఘాల అధ్యక్షులు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. చెరుకుపల్లి సాగునీటి సంఘాల ఎన్నికల్లో సజావుగా



నిర్వహించటంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, పూషడపు కుమారస్వామి,కొనకాల రవికిరణ్, మండలంలోని పలువురు సీనియర్ నాయకులు సమిష్టిగా విశేషకృషి చేయటంపట్ల మండలంలోని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికలను ఆర్‌డిఓ రామలక్ష్మి పర్యవేక్షించారు. ఫలితాలను తహశీల్థార్ పద్మావతి ఆధ్వర్యంలో ప్రకటించి గెలుపొందినవారికి దృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈపూరు దుర్గాప్రసాద్, ఉప్పాల సాంబశివరావు, పులి ఏడుకొండలు, నాగుల పున్నారావు, చక్రవర్తి, ఆళ్ళ విజయభాస్కర్, దివి రాంబాబు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయపురిసౌత్ సీహెచ్‌సీలో పూర్తిస్థాయిలో గైనకాలజీ సేవలు : డీసీహెచ్‌ఎస్ రంగారావు

**విజయపురిసౌత్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** విజయపురిసౌత్ సీహెచ్‌సీలో పూర్తిస్థాయిలో గైనకాలజీ సేవలు అందుబాటులో ఉంటాయని డీసీహెచ్‌ఎస్ రంగారావు అన్నారు. విజయపురిసౌత్‌లో సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్క సిజేరియన్ ఆపరేషన్ కూడా జరగలేదన్నారు. స్థానిక వైద్యులు సాహసోపేత నిర్ణయంతో సిజేరియన్ ఆపరేషన్‌ను శుక్రవారం నిర్వహించారు. స్థానికంగా నివాసం ఉండే భార్గవి శ్రీవల్లి తాయారుకి పురిటినొప్పులు రావడంతో భర్త బ్రహ్మశ్రీ రామానుజదాస స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. గైనకాలజీ డాక్టర్ దేవి సౌమ్య పరీక్షించి సుఖప్రసవం కోసం పరిశీలనలో ఉంచారు. సాయంత్రం ప్రసవం ఇబ్బందిగా మారుతుందని గ్రహించి వెంటనే డీసీహెచ్‌ఎస్ రంగారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలోనే సిజేరియన్ చేయమని సూచించారు. గైనకాలజిస్టు సిబ్బందితో కలిసి ఎమర్జెన్సీ సిజేరియన్ ఆపరేషన్ చేశారు. భార్గవి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. దీంతో ఇకపై నార్మల్ డెలివరీలతోపాటు ఆపరేషన్ ద్వారా కూడా డెలివరీలు ఉంటాయని ఆయన తెలిపారు. మాచర్ల నుంచి గైనకాలజిస్టును వారానికి రెండుసార్లు డెప్యుటేషన్‌పై బుధవారం, శుక్రవారం పనిచేస్తున్నారన్నారు. త్వరలోనే నియామకాల ద్వారా రెగ్యులర్ గైనకాలజీని నియమిస్తామన్నారు. వైద్యుల సాహసోపేత నిర్ణయానికి సహకరించిన దంపతులను డాక్టర్లు, గ్రామస్థులు అభినందించారు.

# మండలంలో ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

**నకరికల్లు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** మండలంలో ప్రశాంత వాతావరణంలో శనివారం సాగునీటి సంఘ ఎన్నికల పోలింగ్ జరిగింది. నకరికల్లు ఎస్.ఐ. సురేష్, ఎంపిడిఓ కాశయ్య, ఈవోపిఆర్‌డి కె.వి.ఎస్.ప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పోలింగ్‌ను పర్యవేక్షించారు. చేజర్లలోని జెడ్పీ పాఠశాలలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో ఎస్.వెంకట్రావు అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా



పమ్మి కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. మరో ఆరుగురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోలింగ్ ఆఫీసర్‌గా పేరిరెడ్డి వ్యవహరించారు. సహాయకులు, పంచాయితీ కార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కంచికచర్ల మండలంలోని నీటి సంఘాలు, చెరువు సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

**కంచికచర్ల డిసెంబర్ 14 ప్రభాతవార్త:** కంచికచర్ల మండలంలోని నీటి సంఘాలను, చెరువు సంఘాలనే ఏకగ్రీవంగా సాధించిన తెలుగుదేశం కంచికచర్ల మండలంలోని ఆరు సంఘాలను తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. ఎన్నికైన సభ్యులను నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కంచికచర్ల మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కోగంటి బాబు అభినందించారు. వైస్ ప్రెసిడెంట్ గా గొర్రిముచు జోజి గని ఆత్కూరు సంఘానికి ప్రెసిడెంట్ యరసమ శ్రీనివాసరవారు వైస్ ప్రెసిడెంట్గా బండారుపల్లి కోటేశ్వరరావు గండేపల్లి ప్రెసిడెంట్ షేక.సైదా మియా వైస్ ప్రెసిడెంట్ దగ్గుబాటి మధ గొట్టుముక్కల ప్రెసిడెంట్ గా గోగినేని కాళేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ గా గోనేపల్లి పెదనాగేశ్వరరావు మొగులూరు సంభం ప్రెసిడెంట్ కూను మౌళ్లేశ్వరరావు ఉపాధ్యక్షులుగా నసరత్ పాషా కంచికచర్ల చెరువు సంఘం అధ్యక్షులుగా కనగాల నరేంద్ర, ఉప అధ్యక్షులు జూలూరి శ్రీనివాసరావు గొట్టుముక్కల చెరువు సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ వెంకటేశ్వరరావు ఉప ఉపాధ్యక్షులుగా గోగినేని కోటిరామయ్య పరిటాల చేరువు సంగం అధ్యక్షులుగా గణపనేని సాంబశివరావు ఉపాధ్యక్షులుగా మంగళగిరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఏకగ్రీవంగా నీటి సంఘాల ఎన్నికలు



**చందర్లపాడు డిసెంబర్ 14 ప్రభాతవార్త:** 16వ ప్రాదేశిక నియోజకవర్గం సాగునీటి సంఘ ఎన్నికలు ఆదిమూలం అప్పారావు నరేంద్ర వేల్పుల రాంబాబు జక్కుల రామారావు తెలుగుదేశంపార్టీ నాయకులు వీరి ఆధ్వర్యంలో చందర్లపాడు మండల పరిధిలోనిత్వరలో చందర్లపాడు గ్రామం నందు నీటి సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నందు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ దాసరి వెంకట నరసింహారావు శెట్టి ఉపాధ్యక్షుడిగా కొమ్మూరు వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు సభ్యులుగా ఎన్నికైన వారు నల్లాన్ని గురునాథం, పొల్లా లక్ష్మయ్య, పిడుగు అశోక్, గుత్తా వెంకటనారాయణ బాల గాని నాగమల్లి, శిలం రామ్మూర్తి ఆదిమూలం వెంకటేశ్వర్లు పురంశెట్టి శ్రీనివాసరావు మొలకలపల్లి వెంకటేశ్వరరావు బోజడ్ల రామకృష్ణ తదితరులతోపాటు ఎన్నికల అధికారులు కూడా పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ఊరచెర్వు చుట్టూ వాకర్స్‌ట్రాక్ ఓపెన్ జిమ్-గ్రీనరీ-మినీ క్యాంటీన్ ఏర్పాటు

### -ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని ఊరచెర్వు, బుద్ధవిహార్



ప్రాంతాలను దశలవారీగా అభివృద్ధి పరుస్తూ, గ్రీనరీని ఏర్పాటుచేయనున్నామని ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ యంత్రాంగం, పలువురు కౌన్సిలర్లతో కలిసి ఊరచెర్వు, బుద్ధవిహార్ ప్రాంతాలను రాజగోపాల్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను నిర్మాణం చేయటంతోపాటు పచ్చదనాన్ని పెంపొందిస్తామని, అలాగే వాకర్స్ కూర్చునేందుకు వీలుగా సిమెంట్ బల్లల ఏర్పాటు, ఓపెన్ జిమ్, మినీ క్యాంటీన్ కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఇటీవల చెరువులో పెరిగిపోయిన తూటుకాడను తొలగించటం జరిగిందని, అయితే తొలగించిన వాటిని వాకింగ్ ట్రాక్‌పై వేశారని, వాటిని తొలగించే పనులు నిర్వహించారని అన్నారు. బుద్ధవిహార్ వద్ద ఓపెన్ జిమ్‌తోపాటు ఒక మినీక్యాంటిన్ కూడా ఏర్పాటుచేస్తామన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, ఇర్రి నరసింహారావు, నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, కర్ల జోజి, తమ్మిశెట్టి నరసింహారావు, సతీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాగ్దేవి నర్సింగ్ కళాశాలలో ఫుడ్‌పెస్ట్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని వాగ్దేవి నర్సింగ్ కళాశాలలో శనివారం సెకండ్ ఇయర్ బిఎస్‌సి నర్సింగ్ స్టూడెంట్స్, న్యూట్రిషనల్ ఫుడ్‌పెస్ట్ కార్యక్రమాన్ని ప్రతిభావంతంగా నిర్వహించారు. నిత్యం మనం స్వీకరించే ఆహర పదార్థాల్లో ఆకు కూరలు, కాయకూరలు, డ్రైఫ్రూట్స్ వంటి ఆహార పదార్థాల్లో ప్రొటీన్స్, విటమిన్స్, కార్బోహైడ్రేట్స్, ఎంజైమ్స్ వంటి పోషక విలువలు ఏవిధంగా ఉంటాయో తెలియపరుస్తూ ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ మాట్లాడుతూ భారతదేశంలో పోషకాహార లోపం వలన అరవై శాతం పేద ప్రజలు పలు రకాల వ్యాధులకు గురవుతున్నారని, వారికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఏవిధంగా తీసుకోవాలో అవగాహన కల్పించేందుకు వాగ్దేవి నర్సింగ్ విద్యార్థులతో ఈప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సరిత, డైరెక్టర్ కెఎస్ఆర్, నర్సింగ్ కలాశాల ప్యాకెల్టిట ఈశ్వరి, ప్రవీణ, గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ తరగతులు



**తిరువూరు, డిశంబరు 14, ప్రభాతవార్త :** తిరువూరు పట్టణంలోని ప్రయివేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయులకు ఓరియెంటేషన్ క్లాసెస్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా పాల్గొన్నారు.

# కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే తంగిరాల

**నందిగామ డిసెంబర్ 14 ప్రభాతవార్త:** నందిగామ పట్టణం పాత బైపాస్ గ్యాస్ కంపెనీ రోడ్డు మరియు మాగల్లు గ్రామం నందు జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో శుక్రవారం నాడు రాత్రిసంఘస్తులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, దైవ సేవకులు మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఏపీ ప్రభుత్వ విప్‌గా శాసనసభ్యులుగా ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషదాయకం డిసెంబర్ నెల అంటేనే సంబరాలు ప్రారంభమవుతాయి దేవాది దేవుడు మానవ రూపంలో ఈ లోకానికి రావడం తననితాను తగ్గించుకొని ఈ లోకాన్ని సృష్టించిన దేవుడు బంగారు భవనంలో జన్మించవచ్చు ఎంతో మంది ప్రదేశం లో జన్మించవచ్చు



కానీ ఒక పశువుల తొట్టెలో జన్మించడంలోనే అర్థం చేసుకోవచ్చు . దేవునితగ్గుదల ఎలా ఉన్నదని క్రీస్తు రూపం ప్రేమ, దయ, సేవ అని వీటిని అనుసరించు వాడే క్రైస్తవుడని ఈ సందర్భంగా తెలియజేశారు. పరిషుద్ధాత్మ ద్వారా ఆయన జన్మించారని అది గ్రంథాలలోవ్రాయబడినదని, ఒక గ్రామం కాదు ఒక ప్రాంతం కాదు, ఒక రాష్ట్రం కాదు ఒక దేశం కాదు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో అన్ని భాషలు మాట్లాడే వారు అన్ని కులాలు, మతాలు, జాతుల వారు జరుపుకనే ఏకైక పండుగ క్రిస్మస్ అని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి నియామకం పట్ల తెదేపా నేతల హర్షం

**ఎ కొండూరు, డిశంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల పందారంలో భాగంగా ఎపి స్టేట్ గౌడ కార్పోరేషన్ చైర్మన్‌గా వీరంకి వెంకట గురుమూర్తిని నియమించగా విజయవాడలో లారీ అసోసియేషన్ హాల్లోని కళ్యాణ మండపంలో శనివారం జరిగిన వీరంకి వెంకట



మూర్తి చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం నుండి టిడిపి మండల బిసి నాయకుడు చీమలపాడు టిడిపి అధ్యక్షుడు బెజవాడ శంకర్ టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కె ఆదం షరీఫ్, ఎస్‌కె సుభాని, టిడిపి సీనియర్ నాయకుడు పర్సా వీరయ్య రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్ఎం ఫైజాన్ మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ గొల్లపూడి తదితరులు కలిసి శాలువతో సత్కరించి పూలబొకే అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తిని నామినేటెడ్ పదవుల్లో భాగంగా ఎంపిక చేయడం పట్ల బెజవాడ శంకర్, ఆదం షరీఫ్, సుభాని, వీరయ్య, ఎస్ఎం ఫైజాన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) హర్షం ప్రకటించారు.

# ఆర్టీసిలో సమయపాలన నిరంతర ప్రక్రియ

## -ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.అప్పలరాజు

తెనాలి, డిసెంబర్ 14 (ప్రభాతవార్త) : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో సమయపాలనా మాసోత్సవాలు నిర్వహిస్తున్న నేపధ్యంలో శనివారం స్థానిక ఆర్టీసి డిపోలోని గ్యారేజీని, ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.అప్పలరాజు, గుంటూరు డిపో, డిపిటిఓ ఎం.రవికాంత్‌లు సందర్శించారు. సమయపాలన అంశంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన మాసోత్సవాల ప్రాధాన్యత వివరిసూ్త



దూర ప్రాంతం వెళ్ళు బస్సులు స్టార్టింగ్ పాయింట్లో తప్పని సరిగా సమయపాలన పాటించాలన్నారు. తద్వారా మధ్యలో ఉండే పికప్ పాయింటులో అధిక సమయం బస్సు నిలుపుకొనుటకు, అవకావం ఉంటుందని, తద్వారా రూట్‌లో ఉన్న ప్యాసింజర్లను ఎక్కువ మందిని ఎక్కించుట ద్వారా ఆర్టీసికి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. సమయపాలన మాసోత్సవాలు కేవలం ఒక నెల మాత్రమే కాదని, అది నిరంతర ప్రక్రియ అని అన్నారు. అన్ని సర్వీసులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా అత్యధిక ఆదాయము తీసుకొచ్చిన ముగ్గురు కండకర్టర్లకు ప్రశంసా పత్రములు, నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గ్యారేజీలోని ఏసీ మెకానిక్ బి.జోషిబాబు, సేవలను గుర్తించి అన్‌కాల్ డ్రైవర్ కె.ఎస్.కృష్ణ ప్రశంసా పత్రం, పారితోషకముతో సత్కరించారు. డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్ పర్యవేక్షించిన సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ.జయప్రసాద్‌రావు, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ అభిరాంనాయక్, వివిధ అసోసియేషన్ల నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# కుసుమహర ప్రేమతత్వం విశ్వశాంతికి సోపానం

## -వజ్రాల రామలింగాచారి

**తెనాలి, డిసెంబర్ 14 (ప్రభాతవార్త) :** కుసుమ హర పంచిన ప్రమతత్వం విశ్వశాంతికి సోపానమని మహాత్మా సేవా శాంతి ఆశ్రమం వ్యవస్థాపకులు వజ్రాల రామలింగాచారి పేర్కొన్నారు. స్థానిక నందులపేట నేషనల్ క్లబ్ రోడ్‌లో గల కుసుమ హరనాథ మందిరంలో శనివారం కుసుమ కుమారి 154వ జయంతి, ఆధ్యాత్మిక వేడుకలు విశేషంగా నిర్వహించారు. జై హరనాథ, జై కుసుమ కుమారి, జై నామస్మరణతో అత్తోట భజన బృందం నిర్వహించిన భజన కీర్తనలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కార్యక్రమంలో ఆత్మీయ అతిధిగా పాల్గొన్న మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి మాట్లాడుతూ కుసుమహర మందిరం ద్వారా సుజాతమ్మ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలను వివరించారు. అవకాశం ఉన్న వారు వీలైనంత వరకు సమాజానికి సేవ చయడం అలవర్చుకోవాలని అన్నారు. త్యాగం, ధర్మం, సత్యం, ప్రేమ కరుణ ఈ పంచ సూత్రాలను ప్రతి ఒక్కరూ ఆచరించడం ద్వారా విశ్వశాంతి నెలకొంటుందని, ఆదిశగా కుసుమహర మంఇర సేవలో తరిస్తున్న సుజాతమ్మలో మాతృమూర్తిని చూశామన్నారు. ఆధ్యాత్మిక వేత్త సుజాతమ్మ మాట్లాడుతూ మనల్ని మనం ఎలా చూసుకుకుంటున్నామో ఎదుటి వారిని కూడా అలా చూడగలిగే విధానం ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. కేవలం డబ్బుతోనే అన్ని పనులు కావని, మాట సాయంతో కూడా ఇబ్బ ందిలో ఉన్న వారిలో మనో ధైర్యం పెంచవచ్చని అన్నారు. విశేష పూజలు అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఎం.రమణయ్య, ఆర్.హరగోపాల్, నరసింహ, రాధాదేవి, హరినాథ్, కిషోర్, నరేష్, నాగభూషణం, విజయమ్మ, తదితర భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలి : శరత్‌చౌదరి

తెనాలి, డిసెంబర్ 14 (ప్రభాతవార్త) : ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొన దాని కోసం కృషి చేయాలని రోటరీ 3150డిస్ట్రిక్ట్ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి సూచించారు. స్థానిక రావి సాంబయ్య మున్సిపల్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ సంయుక్తంగా బిజిఆర్ మైనింగ్ లిమిటెడ్ కంపెనీ సిఎస్ ఆర్ నిధులతో నిర్మించిన సైకిల్ స్టాండ్ మరియు డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెనాలి రోటరీ అధ్యక్షుడు ఈదర శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ గవర్నర్ కాట్రగడ్డ శరత్‌చౌదరి మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన వివరించిన పలు అంశాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు తాము అనుకున్న కార్య సిద్దికి కృషి చేయాలని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ ఎస్.వి.రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం ప్రకృతికి దూరమవుతుందని దాని దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థి తప్పని సరిగా ఒక మొక్క నాటి దానిని పెంచాలని, అదే విధంగా తమ తల్లిదండ్రులకు కూడా చెట్ల ఆవశ్యకతను తెలిపి ఇంటి వద్ద జరిగే అనేక కార్యక్రమాలలో చెట్లు నాటే కార్యక్రమాన్ని తప్పని సరిగా చేసేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. జిబిఆర్ కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మరియు రావి సాంబయ్య మున్సిపల్ పాఠశాలకు తిరిగి సేవ చేసే అవకాశం లభించటం ఎంతో అదృష్టమని పాఠశాల అభివృద్ధికి అవసరమైన తమ వంతు కృషి చేస్తానని తన తండ్రి తల్లి జ్ఞాపకార్థం వివేకానందుని నిలువెత్తు విగ్రహం పాఠశాలలో ప్రతిష్టించినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ అధ్యక్షులు విసిరెడ్డి బాలకోటిరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ కార్యకలాపాలు నిర్వహించే ప్రాంతంలోనే కాకుండా పట్టణాలను వదిలి గ్రామాలలో సైతం పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి జరుగుతుందని, దీనికి సహకరించిన జిబిఆర్ కంపెనీ డైరెక్టర్లను ఆయన అభినందించారు. పాస్ట్ డిస్టిక్ గవర్నర్ అన్నే రతన్ ప్రభాకర్ మాట్లాడుతూ రాబోయే రోజులలో తెనాలి మరియు హైదరాబాద్ రోటరీ క్లబ్బుల ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు రూపొందించుకొని వాటి అమలుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రోటరీ క్లబ్ తెనాలి అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు ప్రసంగిస్తూ తెనాలిలో 17లక్షల విలువతో మునిసిపల్ బాలుర పాఠశాలలో సైకిల్ షాప్ మరియు డైనింగ్ హాల్ నిర్మించడానికి సహకరించిన జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ మరియు జిబిఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ తెనాలి కార్యదర్శి దేవ యజనం మురళీకృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మౌలాభి తదితరులు ప్రసంగించారు. తొలుత రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. కార్యక్రమంలో షుమారు 30మంది దాతలు రక్తాన్ని దానం చేశారు. అనంతరం రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటరీ ఆధ్వర్యంలో నిర్మించిన సైకిల్ షర్ట్ మరియు డైనింగ్ హాల్‌ని ప్రారంభించారు. తదనంతరం స్కూలు పూర్వ విద్యార్థి చుండూరు విజయానంద్ మరియు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నిర్మాణ కమిటీ ఈదర వెంకట పూర్ణచంద్, మల్లాది అర్జున్, జీవి నారాయణ, కొల్లి రాజేంద్రప్రసాద్, కాకుమాను ఉపేంద్ర, రొటేరియన్స్ గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళి, చేతన్‌రాజు, కొఠారి, తదితరులు పాల్గొన్నారు.


# 19న దళిత బహుజన పార్టీ మహాధర్నా

**గుంటూరు విద్య,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ,క్రిమలేయర్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయకపోతే...బానిసత్వం తప్పదని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,సు ప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు.డిసెంబర్ 19న నిర్వహించే హలో దళిత్...చలో అమరావతి పోరాట మహాధర్నా కార్యక్రమంలో బహుజనులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణ స్వరూప్ విజ్ఞప్తి చేశారు.తొలుత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.టిడిపి,జనసేన.బిజెపి చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌ల ఎన్డీఏ రాష్ట్ర సర్కార్ చేపట్టిన వర్గీకరణ క్రిమిలేయర్ అమలును దళిత జాతులు అడ్డుకోవాలన్నారు.అడ్డుకోకపోతే రానున్న రోజుల్లో బానిసత్వం తప్పదన్నారు.ఈనెల 19న నిర్వహించే ఆందోళన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ,పార్టీ జిల్లా ఇన్‌చార్జి రాజాల నాగేశ్వరరావు,మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు,సిపిఐ జిల్లా నాయకులు సాక రామకృష్ణ,స్థానిక నాయకు దడాల అజిత్,ఏలేటి విఘ్నేశ్వరరావు,కొల్లం రవికుమార్,బోడపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ గ్రాడ్యుయేట్లకు పెరిగిన ఉపాధి సామర్థ్యం

**గుంటూరు, డిసెంబర్ 14, ప్రభాత'వార్త' :** భారతీయ గ్రాడ్యుయేట్లలో ఉపాధి సామర్థ్యం ఈ సంవత్సరం 7శాతం స్థిరమైన పెరుగిందని ఒక ప్రముఖ సంస్థ నివేదిక వెల్లడించింది. 2025లో ఇది 54.81శాతంకు చేరుకుందని, గత సంవత్సరం 51.25 శాతం నుండి ఇది వృద్ధి చెందిందని వెల్లడించింది. భారత శ్రామిక శక్తిలో 65శాతం మంది 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సుకలవారవడంతో గల్ఫ్, ఆగ్నేయాసియా, యూరప్, ఆఫ్రికాలోని పరిశ్రమల డిమాండ్లను తీర్చడానికి భారత్ యువ, డైనమిక్ టాలెంట్ పూల్ తోడ్పడుతుందని, భారత నైపుణ్యం కలిగిన నిపుణులు, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదకశక్తి, ఏఐ, ప్రపంచ ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నారని నివేదిక వెల్లడించింది.

# లోక్‌అదాలత్‌లో 739కేసులు పరిష్కారం



**తిరువూరు, డిశంబరు 14, ప్రభాతవార్త :** తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో క్రిమినల్ కేసులు 727, సివిల్ దావాలు 12 మొత్తం 739 పరిష్కరించడమైనది. తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ కె.మోతీలాల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వాకదాని లక్ష్మీనారాయణ, షేక్ గౌసిద్దిన్, ఏపిపి షేక్ బడేమియా, లోక్ అదాల్ మెంబర్ షేక్ సుభాని, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎం.రాము సీనియర్ నాయ్యవాదులు సంకురాత్రి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ నిపుణులకు విస్తృత ఉపాధి అవకాశాలు

**గుంటూరు విద్య,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో క్లినికల్ రీసెర్చ్ అండ్ రెగ్యులేటరీ రైటింగ్ ఇన్ మెడికల్ డివైసెస్ ఐమ్‌డిఆర్ అండ్ ఈయుఎండిఆర్ అనే అంశంపై హైదరాబాద్‌లోని క్లినాక్సి ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో డిసెంబర్ 13న వర్క్‌షాప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు.సమావేశానికి ముఖ్యఅతిధిగా క్లినాక్సీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ వి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఫార మ్రీసీ నిపుణులకు క్లినికల్ రీసెర్చ్ రంగంలో ఉత్తమ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మనదేశంలో వివిధ



నగరాల్లో 100క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్లు ఉన్నాయని,నూతన ఔషదాలపై నిర్వహించే క్లినికల్ ట్రయల్స్ ఫార్మకోవిజిలెన్స్,క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్ రెగ్యూలేటరీ అప్రూవల్స్ లాంటి పరిశోధనల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.కళాశాల యాజమాన్యం ముఖ్యఅతిధిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిధి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు.కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్.ఎస్.మధుసూదనరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష,డాక్టర్ పి.నాగరాజు,సిహెచ్ ప్రసాదరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర కులజన గణన జరగాలి

గుంటూరు విద్య,డిసెంబర్ 14,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ హైకోర్టు న్యాయవాది ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుమ్మా శ్రీనివాస్‌యాదవ్ 42అంశాలతో లేఖను పంపారు. ఓబిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు, సమగ్రకుల జనగణన,చట్టసభల్లో డిసీలకు రిజర్వేషన్,న్యాయవాదుల రక్షణకొరకు రక్షణ చట్టం,రాష్ట్రవ్యాప్తంగా ప్రతికోర్టుల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు,న్యాయవాదులకు కోర్టుల్లో చాంబర్లు ఏర్పాటుచేయాలి,జూనియర్ న్యాయవాదులకు ప్రతినెల రూ.10వేల స్టైఫండ్ ఇవ్వాలి,60సంవత్సరాల దాటిన న్యాయవాదులకు అర్హతను బట్టి నెలకు రూ.15వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలి,పోలీసు శాఖను స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన సంస్కరణలు చేయాలని కోరుతూ శ్రీనివాస్ యాదవ్ లేఖను సీఎంకు పంపారు.వేడుకలు,ర్యాలీల్లో శబ్ధకాలుష్యం చేసే డిజే,బాణాసంచాలపై నిషేదం,విద్యా వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలి.భూగరిష్ట పరిమితి చట్టం అమలు,రైతులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి ,తిరుమల తిరుపతి దేవస్థానాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి సనాతన ధర్మాన్ని రక్షించే బోర్డును ఏర్పాటుచేయాలి,దేవాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలి,గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూమిలేని రైతులకు రెండేకరాల భూమిపంపిణీ చేయాలి ,ఆహార కల్తీ,స్మగ్లింగ్,డ్రగ్స్,మానవ అక్రమ రవాణా నివారణకు చర్యలు మరియు కఠినమైన చట్టాలు చేయాలి,1956నుంచి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసిన వారినుండి స్వాధీనం చేసకొని,అన్యాక్రాంతం చేసినవారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా శిక్షించాలి.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయితీ పరిధిలో ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక భద్రత వ్యవస్థను ఏర్పాటుచేయాలి,ఎస్సీ,ఎస్టీ లపై సమాజంలో వివక్ష తొలగించే విధంగా కఠినమైన నిబంధనలు తీసుకురావాలి.రాజ్యసభకు ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించడానికి రాజ్యాంగ సవరణ చేయడానికి అసెంబ్లీలో తీర్మానం చేయాలి.మెగా డిఎస్సీ ఉద్యోగాల భర్తీలో వయోపరిమితి 45కు పెంచాలి .ఉద్యోగాల భర్తీలో వయోపరిమితి 46కు పెంచాలి.యూపిఎస్‌సీ తరహాలో ఉద్యోగాలు భర్తీచేయాలి,ఉద్యోగాలకు ఎంపికైన ప్రతి అభ్యర్థి యొక్క వివరాలు,వెబ్‌సైట్‌లో నమోదుచేసేలా ఆదేశాలు జారీ చేయాలనే అంశాలతో రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ పంపారు.

# పరవశింపజేసిన భజరే గోపాలం


**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై శనివారం మెరైన్ ఇంజనీర్ లింగం చంద్రశేఖర్,గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ సౌజన్యంతో భజరే గోపాలం నామసంకీర్తన ప్రేక్షకులను పరవశింపచేశారు.చెన్నైకి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, నాదోపాసకులు శ్రీరామపాద భాగవతార్, రమాశ్రీరామ్,గోకుల్ కృష్ణ,విక్రమ్,



హరిహరన్‌లు తమ గాత్రధారణలో వాగ్గేయకారుల సంకీర్తనలను శ్రావ్యంగా ఆలాపించారు.బృందం సంప్రదాయ నామసంకీర్తనలతో భక్తులను స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు,సంగీత రశికులు నామసంకీర్తనలను విని ఆనందభరితులయ్యారు. ఆదిశంకర,భగవత్పాద, అన్నమాచార్య,రామదాసు కీర్తనలను శ్రీరామపాద భాగవతార్ ఎంతో స్వరబద్ధంగా తన బృందంచే రామనామంతో ప్రారంభించిన నామ సంకీర్తనలను హనుమంతుని స్తుతితో మంగళం పాడారు.శ్రీరామపాదకు,శ్రీమతి గాత్ర సహకారం అందించగా హార్మోనియంపై రాజారాం,మృదంగం పై గోపాల్,డోలక్ సాకేత్‌రామ్ లు చక్కటి వాయిద్య సహకారం అందించారు.ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గం,నిర్వాహకులు నామసంకీర్తన కళాకారుల్ని ఘనంగా సత్కరించారు.రాగయుక్తంగా కొత్త ఒరవడితో సాగిన ఈ కచేరి చక్కని దివ్యానుభూతిని కల్గించిందని పలువురు వక్తలు కొనియాడారు.శ్రీరామపాద భాగవతార్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రామానామ సంకీర్తన ఈ వేదికపై కచేరి చేయడం తమకు లభించిన భాగ్యమని పేర్కొన్నారు.

# మండలంలో ప్రశాంతంగా సాగునీటి ఎన్నికలు

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియ శనివారం ప్రశాంతంగా జరిగింది. ఎంపిడిఓ టి.వి.కృష్ణకుమారి, తహశీల్దార్ వేణుగోపాల్ పోలింగ్‌ను పర్యవేక్షించారు. ములకలూరు సాగునీటి సంఘానికి సంబంధించి గోపాలరావు, సాంబశివరావులు ఛైర్మన్‌గా, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఎంపికయ్యారు. అభిమన్యుడు, సైదారావు, వీరరాఘవయ్య, కోటయ్య, శిరీష, తిరుపతయ్య, నాగేశ్వరరావు, అయ్యప్ప సభ్యులుగా



ఎంపికయ్యారు. వారికి ధృవీకరణ పత్రాలను ఎంపిడిఓ టి.వి.కృష్ణకుమారి అందజేశారు. అదే విధంగా రావిపాడు పాఠశాలలో జరిగిన సాగునీటి సంఘాల పోలింగ్ ప్రక్రియను తహశీల్దార్ వేణుగోపాల్ పర్యవేక్షించారు. విజేతలకు ధృవీకరణపత్రాలను వారు అందజేశారు.


# వీరంకి కి అభినందనలు తెలియజేసిన జొన్నాదుల



**మంగళగిరి,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వీరంకి వెంకట గురుమూర్తికి,గుంటూరు జిల్లా పద్మశాలి సాధికార సమితి సభ్యుడు జొన్నాదుల బాలకృష్ణ పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలయిజేశారు. అలాగే ఆయనకు జన్మదినోత్సవం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,భవిష్యత్తులోమరెన్నో ఉన్నత పదవులు పొందాలని బాలకృష్ణ ఆకాంక్షించారు..

# 5నీటి సంఘాలకు అధ్యక్షులు,ఉపాధ్యక్షులు ఏకగ్రీవం

కొల్లిపర,డిసెంబరు 14 ప్రభాతవార్త: మండలంలో 5 సాగునీటి సంఘాలకు శనివారం



ఎన్నికలు నిర్వహించారు.అయిదు సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్థ తెలిపారు.వల్లభాపురం నీటి సంఘానికి అధ్యక్షుడుగా బొట్టా శ్రీరాములు రెడ్డి, ఉపాధ్యక్షుడుగా ఆరిగ పూర్ణచంద్రారెడ్డి ,మున్నంగి నీటి సంఘం అధ్యక్షుడుగా బోనం వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడుగా జొన్నల నాగిరెడ్డి,కొల్లిపర నీటి సంఘం అధ్యక్షుడుగా కోటా వీరాంజనేయులు, ఉపాధ్యక్షుడుగా కట్టా శ్రీహరిరెడ్డి,చివలూరు నీటి సంఘం అధ్యక్షుడుగా తోటా ఏడుకొండలు, ఉపాధ్యక్షుడుగా ఆరిమండ శివనాగమల్లీశ్వరరెడ్డి, అత్తోట నీటి సంఘం అధ్యక్షుడుగా సోమరాజు హరిప్రసాద్,ఉపాధ్యక్షుడుగా మున్నంగి విజయభాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఎన్నికల అధికారులుగా తనతో పాటు ఎంపీడీఓ విజయలక్ష్మి,ఏడిఏ ఉషారాణి,ఇరిగేషన్ ఏఈ శివాజీ,పిఆర్‌ఏఈ అవుతు సాంబిరెడ్డిలు వ్యవహరించినట్లు తెలిపారు.కార్యక్రమంలో కూటమి నాయకులు భీమవరపు చిన కోటిరెడ్డి,వంగా సాంబిరెడ్డి,బొమ్ము శివారెడ్డి, ఆళ్ళ సురేష్‌రెడ్డి, అడపాల నాగేశ్వరరావు, కోటా మార్కండేయులు కొఠారు అంజనేయులు,దివ్వెల ఏడుకొండలు, దాసరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల నిమిత్తం గ్రామాలలో విద్యుత్ నిలిపివేత

**కొల్లిపర,డిసెంబరు 14 ప్రభాతవార్త:** విద్యుత్ మరమ్మత్తుల కారణంగా మండలంలోని కొల్లిపర,మున్నంగి సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

# రాజ్యాంగాన్ని విమర్శించిన సావర్కర్

## లోక్‌సభలో రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** రాజ్యాంగంలో భారతీయత లోపించిందని హిందూత్వ సిద్ధాంతకర్త వీడి సావర్కర్ గతంలో చేసిన వ్యాఖ్యలను శనివారం రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రస్తావించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక చర్చలో మాట్లాడుతూ అధికార ఎన్డీయే ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాజ్యాంగం మనుస్మృతి మధ్య వైరుధ్యాన్ని వివరించారు. మనుస్మృతి సిద్ధాంతాలను అనుసరించి రాజ్యాంగం ఉండాలని సావర్కర్ విశ్వసించారని, రాజ్యాంగాన్ని తెరచినపుడు అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్ లాల్‌నెహ్రూ ఆలోచనలు వారి మాటలు అందులో కనిపిస్తాయన్నారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడుతూ చారిత్రకలోపాలను దాచిపెట్టి అప్పట కాంగ్రెస్ రాజ్యాంగ అంశాలను ఎంపిక చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరును విమర్శిస్తూ శనివారం చర్చను ప్రారంభించారు. దీనిపై రాహుల్ తీవ్రంగా మండిపడ్డారు.

రాజ్యాంగం ఆధునిక భారతావనికి సంబంధించిన ఒక తాళపత్ర గ్రంధం లాంటిదని, కానీ ప్రాచీన భారత విలువలు అందులో ఉన్నాయి. సావర్కర్ రాజ్యాంగాన్ని విమర్శిస్తే మీరు రాజ్యాంగ రక్షణ గురించి మాట్లాడుతున్నారు. మీ ఆత్మబంధువును అవహేళన చేసినట్లు అనిపించడంలేదా అని రాహుల్ చురకలు వేసారు. గడచిన పదేళ్ల లో ఎన్డీయే ప్రభుత్వ చర్యలవల్ల వేలాదిమంది ఉద్యోగార్థులకు తీవ్రనష్టం వాటిల్లిందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేసారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ సుమారు 70పరీక్ష పేపర్లు లీకయ్యాయి. దీనితో ప్రతిభావంతులైన వేలాదిమంది ఉద్యోగాలు సాధించలేకపోయారు. దీనికిబాధ్యులెవరు? హత్రస్ సామూహిక అత్యాచార బాధితురాలి ఇంటికివెళ్లి పరామర్శించానని నేరానికి పాల్పడినవారు నిర్భయంగా వీధుల్లో తిరుగుతున్నారని బాధితులు మాత్రం ఇంటినుంచి బయటికి రాలేని పరిస్థితి ఉందని రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పిస్తోందని, బిజెపి మాత్రం దాడిచేస్తూనే ఉందని రాహుల్ ఆరోపించారు. భారత్‌లో ప్రస్తుతం యుద్ధం జరుగుతోందని చెపుతూ ద్రోణాచార్యుడికి ఏకలవ్యుడు తనబొటన వేలిని గురుదక్షిణగా ఇచ్చిన కథను రాహుల్ ప్రస్తావించారు. అదానికి ధారావి ప్రాజెక్టును అప్పగించినపుడే అక్కడి చిన్న మధ్యతరహా వ్యాపారుల బొటనవేళ్లను ప్రధానిమోడీ కోసేసినట్లయింది. తాజాగా గిట్టుబాటు ధర అడిగిన రైతులపై భాష్పవాయువు ప్రయోగించారు. ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా అని రాహుల్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా కులగణన చేపడతామని పునరుద్ఘాటించారు.

# 'డే లైట్ సేవింగ్ టైమ్'ను రద్దు చేస్తా: డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 14:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ మరి కొన్ని రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో బాధ్యతలు చేపట్టాక చేయనున్న విషయాలను ముందుగానే వెల్లడిస్తున్నారు. తాజాగా డే లైట్ సేవింగ్ టైమ్ (డిఎస్‌టి)ను రద్దు చేస్తానని ప్రకటించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'రిపబ్లికన్ పార్టీ డే లైట్ సేవింగ్ టైమ్‌ను రద్దు చేయనుంది. ఈ పద్ధతిని అనుసరించడం ఎంతో అసౌకర్యంగా ఉంది. దీని వల్ల అమెరికన్లపై చాలా భారం పెడుతుంది' అని రాసుకొచ్చారు. ఈ డిఎస్‌టి రద్దుక 2021లో 'న్యూ స్టాండర్డ్ టైమ్' అనే బిల్లును సెనేటర్ మార్కో రూబియో తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన ట్రంప్ కార్యవర్గంలో స్టేట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ డిఎస్‌టి ద్వారా ఆర్థిక భారం ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే, అప్పట్లో ఆయన తీసుకొచ్చిన బిల్లుకు ఆమోదం రాకపోవడంతో అధ్యక్షుడు జో బైడెన్ ముందుకు రాలేదు. తాజాగా తాను దీన్ని రదునద చేస్తానని ట్రంప్ ప్రకటించడం గమనార్హం. మొదటి ప్రపంచ యుద్ధకాలం నుంచి ఈ డే లైట్ సేవింగ్ టైమ్‌ను (డిఎస్‌టి) అమెరికన్లు పాటిస్తున్నారు. దీని ప్రకారం వసంతకాలంలో ఒక గంట ముందుకు, శరద్రుతువులో ఒక గంట వెనక్కి గడియారంలో సమయాలను అమెరికన్ ప్రజలు మార్చుకుంటున్నారు. అయితే, ఇది 'ఇది కాలం చెల్లిన పద్ధతి'గా పలువురు అభిప్రాయపడుతున్నారు.



## క్షీణిస్తున్న శాంతిభద్రతలపై అమిత్‌షాకు కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలో నేరాలు నానాటికీ పెరుగుతున్నాయని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో నెలకొన్న పరిస్థితిని గురించి కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. శాంతి భద్రతల సమస్యను వివరించేందుకు తనకు సమయం ఇవ్వాలని కోరారు. భారత్‌లోని మెట్రో నగరాలతో పోలిస్తే అత్యధికంగా మహిళలపై నేరాలు జరుగుతున్నది ఢిల్లీలోనే. ఆ విషయంలో తొలి స్థానంలో ఉంది. హత్యలు, దోపిడీలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. నేర గణాంకాలను పరిశీలిస్తే నేర రాజధానిగా మన దేశం, ఢిల్లీ మారేలా ఉన్నాయి. పాఠశాలలు, విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు తరచూ వస్తున్నాయి. డ్రగ్స్ సంబంధిత నేరాలు 300 శాతానికి పైగా పెరిగాయి అని కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత భయపడుతున్నారో ఊహించారా? నిత్యం వారంతా భయంభయంగా బతుకుతున్నారు. పట్టపగలే హత్యలు, కాల్పులు, కిడ్నాప్‌లు జరుగుతున్నాయి. రాజధానిలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. ఈ వైఫల్యాల కారణంగా ఢిల్లీకి రేప్ క్యాపిటల్, క్రైం క్యాపిటల్ అనే కొత్త పేర్లు వస్తున్నాయి. రాజధానిలో నెలకొన్న పరిస్థితి గురించి మరింత స్పష్టంగా వివరించేందుకు సమయం ఇవ్వాలని కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు. కాగా ఇటీవల ఈశాన్య ఢిల్లీలోని షహదారాలో మార్నింగ్‌వాక్‌కు వెళ్లిన సునీల్ జైన్ అనే వ్యాపారిని బైక్‌పై వచ్చిన దుండగులు తుపాకీతో కాల్చిచంపారు. మరో ఘటనలో దక్షిణ ఢిల్లీలోని గోవింద్‌పురిలో మరుగుదొడ్డి పరిశుభ్రతపై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి కత్తిపోట్లకు గురైప్రాణాలు కోల్పోయాడు. కుమారుడు తల్లిని దారుణంగా హత్య చేసిన సంగతితెలిసిందే. ఈ ఘటనపై మరోసారి స్పందించిన కేజ్రీవాల్ కేంద్రమంత్రికి లేఖ రాశారు.

# రైతుల ఢిల్లీ చలో మార్చ్ మళ్లీ ఉద్రిక్తం

### 16న పంజాబ్ బయట ట్రాక్టర్ల ర్యాలీ

### 18న రైల్‌రోకోకు

### పిలుపునిచ్చిన రైతునేతలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పంజాబ్ హరియానా సరిహద్దుప్రాంతం శంభు వద్ద మరోసారి ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. శనివారం మధ్యాహ్నం ఢిల్లీచలో మార్చ్ ప్రారంభించిన రైతులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు జలఫిరంగులనుప్రయోగించారు. కనీస మద్దతుధర సహా 11 డిమాండ్ల సాధనకోసం 101 మంది అన్నదాతలు ఈ మార్చిలో పాల్గొన్నారు. డిసెంబరు 6 నుంచి ఢిల్లీవైపుగా వెళ్లేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. కానీ ఈరోజుతో కలిపి మూడోసారి వారి ప్రయత్నాన్ని పోలీసులు భగ్నంచేసారు. కాగా తాజా మార్చ్‌ని దృష్టిలో ఉంచుకుని హర్యానా ప్రభుత్వం ముందస్తు చర్యలుచేపట్టింది. మొబైల్ ఇంటర్నెట్‌సేవలు నిలిపివేసింది. ఇవాళ ఉదయం ఆరు గంటలనుంచి 17వ తేదీ అర్థరాత్రివరకూ సేవలను నిలిపివేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసింది. ఒకవైపు రైతులనుఅ డ్డుకోవడంలేదని ప్రభుత్వం చెపుతోంది. మరోపక్క వారిపై జలఫిరంగులు, భాష్పవాయుగోళాలను ప్రయోగిస్తోందని, పాకిస్థాన్ సరిహద్దు అన్నట్లుగా వ్యవహరిస్తోందని న్యాకులు ఢిల్లీకివెళ్లి నిరసన తెలపాలనుకుంటే అనుమతి తీసుకుంటారా అని అన్నారు. రైతులు తమ పంటలకు కనీస మద్దతుధర కావాలనిమాత్రమే అడుగుతున్నారని వారికి మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని స్టార్ రెజ్లర్ కాంగ్రెస్‌నేత బజరంగ్‌పూనియా శంభుసరిహద్దు ఉద్రిక్తతపై స్పందించారు. లాఠీఛార్జి టియర్‌గ్యాస్ ప్రయోగాల్లో 17 మంది రైతులు గాయపడ్డారు. పలువురిపరిస్థితి తీవ్రంగా ఉందని తేలింది. పోలీసుల తీరుపై రైతు నాయకుడు సర్వాన్‌సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈనెల 16న పంజాబ్ బయట ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తామని, ఈనెల 18న రైల్‌రోకోకు పిలుపునిచ్చామని తెలిపారు. రైల్‌రోకోలో పంజాబీ రైతులంతా పాల్గొని జయప్రదంచేయాలని సర్వాన్‌సింగ్ కోరారు. ప్రతిపక్షాలు తమ పాత్రను సక్రమంగా నిర్వహించాలనిసూచించారు. రైతులకు మద్దతుగా కేవలం ప్రకటనలతో సరిపెట్టుకోవద్దని హితవు పలికారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలనికోరారు. ఇతర అంశాలపై పార్లమెంటును స్తంభింపచేసినట్లే రైతు సమస్యలపై కూడా పార్లమెంట్‌ను స్తంభింపచేయాలని డిమాండ్‌చేసారు. లోక్‌సభలో రైతు సమస్యలపై తన గళం వినిపిస్తానని చెప్పిన రాహుల్ గాంధీ ఇంకా తన హామీని నిలబెట్టుకోలేదని సర్వాన్ సింగ్ వ్యాఖ్యానించారు.

# జమిలి ఎన్నికల బిల్లుకు అంత తొందర దేనికి?

### ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ,డిసెంబరు 14:** సమాజ్‌వాదీ పార్టీ అధినేత ఎంపి అఖిలేష్‌యాదవ్ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుతం కొనసాగుతున్న శీతాకాల సమావేశాల్లో వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును ఆమోదించాలని కేంద్రం భావిస్తోందన్నారు. అత్యవసరంగా జమిలి ఎన్నికల బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోడీకి అంత తొందర ఉంటే వెంటనే ప్రభుత్వాన్ని రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈనెల 16న లోక్‌సభ ముందుకు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కేంద్రన్యాయశ్శాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లుకింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలోప్రవేశపెట్టనున్నారు. అయితే ఈప్రతిపాదనపై ప్రతిపక్షనేతలు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి దిగ్విజయ్‌సింగ్‌మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలను చర్చించారు. జమిలి ఎన్నికలు జరిగిన ఆరునెలల అనంతరం ఏదైనా రాష్ట్రంలో వివిధపరిస్థితుల వల్ల మెజార్టీని కోల్పోతే రాబోయే నాలుగేళ్లపాటు రాష్ట్రాన్ని ఎవరు పరిపాలిస్తారని ప్రశ్నించారు. ఈవిధానం ఆచరణకు అసాధ్యమన్నారు. బిల్లు ఫెడరలిజం, ప్రజాస్వామ్య సూత్రాలకు విఘాతం కలిగిస్తోందని, కావున జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించాలని కాంగ్రెస్ ఎంపి జైరామ్‌రమేష్ డిమాండ్‌చేసారు. ఈ ఏడాది ప్రారంభంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కు తమ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే పంపిన వివరణాత్మక లేఖను ఉటంకిస్తూ ఈ ఆలోచనను కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నదని పునరుద్ఘాటించారు. దేశంలో జమిలి ఎన్నికలకు రెండు బిల్లులను ముందు రోజు కేంద్రకేబినెట్ ఆమోదించింది. అజెండాలో ఈ బిల్లులు లేకపోయినా ప్రధానిమోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల సూచనతో ఇవి ఆమోదం పొందాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 16న లోక్‌సభముందుకు వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు ప్రకటించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లుకింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

# దక్షిణ కొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానానికి ఆమోదం

### యూన్ సుక్ యోల్ అధికారాల్లో కోత



**సియోల్, డిసెంబరు 14:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌పై నేషనల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానానికి మరోసారి ఓటింగ్ నిర్వహించారు. తాజాగా జరిగిన ఓటింగ్‌లో అధ్యక్షుడికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 204–85 ఓట్ల తేడాతో జాతీయ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. తాజా పరిణామాలతో ఆయన అధికారాలకు కోత పడే అవకాశం ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. దక్షిణ కొరియా నేషనల్ అసెంబ్లీలో 300 మంది సభ్యులు ఉన్నారు. యూన్ సుక్ యోల్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం 204–85 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. ఈ తీర్మానానికి సంబంధించిన పత్రాలను రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానానికి పంపుతారు. వాటిని పరిశీలించేందుకు కోర్టుకు 180 రోజుల గడువు ఉంటుంది. ఆలోగా అధ్యక్షుడిగా అతడిని కొనసాగించాలా? లేదా తొలగించాలా అన్న అంశంపై న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఆయ నను పదవి నుంచి తొలగిస్తే 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి.

అప్పటివరకు ప్రధానమంత్రి అధ్యక్ష బాధ్యతలను నిర్వహిస్తారు. కాగా దక్షిన కొరియాలో ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించిన విషయం తెలిసిందే. ఆయన నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను వెనక్కు తీసుకున్నారు. అయినప్పటికీ ఆయన చర్యను ప్రతిపక్షాల తీవ్రంగా తప్పుపట్టాయి. అధ్యక్షుడు పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

ఈ నేపథ్యంలోనే ఇటీవల 'మార్షల్ లా' ప్రకటనను వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. తర్వాత మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. అధ్యక్షుడిపై విపక్ష నేత అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. అధికార పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) బాయ్‌కాట్ చేయడంతో ఆయనకు పదవీగండం తప్పిందని ఊపిరి పీల్చుకునేలోపు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తాజా ఓటింగ్‌లో తీర్మానాన్ని సభ ఆమోదించింది. దీంతో ఆయన మళ్లీ చిక్కుల్లో పడ్డారు.

# పార్లమెంట్‌లో అవసరమైన అంశాలపై చర్చ వారికి ఇష్టం లేదు

### బిజెపిపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ విసుర్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పార్లమెంట్‌లో అసలైన అంశాలు లేవనెత్తడం ఎన్డీఎ సర్కారు ఇష్టం లేదని కాంగ్రెస్‌పార్టీ జాతీయ కార్యదర్శి, ప్రియాంకగాంధీ వాద్రా విమర్శించారు. శుక్రవారం లోక్‌సభలో చేసిన తొలి ప్రసంగంలోనే ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. శనివారం మరోసారి కేంద్ర సర్కారు వైఖరిని తప్పుపట్టారు. నిజాలు మాట్లాడితే కేంద్రానికి నచ్చడం లేదని అన్నారు. శుక్రవారం లోక్‌సభలో తాను చేసిన ప్రసంగం నుంచి అదానీ అనే పదాన్ని తొలగించారని ప్రియాంకా గాంధీ ఆరోపించారు. ఆ పదాన్ని ఎందుకు తొలగించాల్సి వచ్చిందని ఆమె ప్రశ్నించారు. వాళ్లు పార్లమెంటులో ఎవరి పేరైనా ఎత్తవచ్చు, కానీ తాము మాత్రం ఆదానీ పేరు ఎత్తకూడదా..? అని మండిపడ్డారు. బిజెపి నేతలు తరచూ నెహ్రూ, ఇందిర, రాజీవ్ పేర్లు ప్రస్తావించడంపై ఆమె ఈ విధంగా స్పందించారు.

# జార్జియా అధ్యక్షుడుగా మాజీ సాకర్ ఆటగాడు కెవలాష్విలి




**తిబ్లిసీ,(జార్జియా), డిసెంబరు 14:** ఐరోపా యూనియన్‌లో జార్జియాను విలీనంచేయాలనే తీవ్ర నిరసనల మధ్య జార్జియా అధ్యక్షుడుగా మాజీ సాకర్ ఆటగాడు మైకేల్ కవెలాష్విలి(53) ఎన్నికయ్యారు. 1990 ప్రాంతంలో ఇంగ్లీష్ సాకర్ టీమ్ మాంచెస్టర్ సిటీకి ప్రాతినిధ్యం వహించిన కవెలాష్విలి తాజాగా అధ్యక్షుడుగా ఎన్నికయి సంచలనం సృష్టించారు. రష్యాచేఇలో పావుగా మారే అధికార పార్టీ ఈయూలో జార్జియాను కలపడానికి నిరాకరిస్తున్నదనే తీవ్ర నిరసనల అనంతరం ఆదేశంలో చోటుచేసుకున్న కీలకపరిణామం సాకర్ ఆటగాడు అధ్యక్షుడుగా ఎన్నికవడమే. అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా కవెలాష్విలి ఒక్కరే అధ్యక్షుడుగా నామినేషన్ వేసారు. మొత్తం 300 ఎంపిలు స్థానిక ప్రభుత్వాలప్రతినిధులు మంది సభ్యులకుగాను 225 మంది సభ్యులు పార్లమెంటుకు హాజరయ్యారు. ఈమేర 224 మంది కెవలాష్విలి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడానికి అనుకూలంగా ఓటేయడం విశేషం. దాంతో కెవలాష్విలి ఏకగ్రీవడం ఎన్నికయినట్లుప్రకటించారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఎన్నికలు నిర్వహించిందని ఆరోపిస్తూ ఈ ఏడాది అక్టోబరునుంచి నాలుగు ప్రధానప్రతిపక్ష పార్టీలుసైతం పార్లమెంట్‌ను బహిష్కరించడం కూడా కెవలాష్విలి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి కీలకంగా దోహదం చేసింది. పశ్చిమదేశాల ఆధిపత్యంపై తీవ్రస్థాయిలో మండిపడే కెవెలాష్విలికి రానున్న కాలం మరింత గడ్డుకాలమే. ఒకవైపు రష్యా అనుకూల శక్తులు, మరొకవైపు యూరోపియన్ యూనియన్ అనుకూల నిరసనకారుల మధ్య ఉద్రిక్తపరిస్థితులను కవెలాష్విలి ఎలా నియంత్రిస్తారన్నది అంతుబట్టకుండా ఉంది. ప్రస్తుత అధ్యక్షురాలు సలోమ్ జొరాబిచివలి మాత్రం ఎన్నికయిన ఫలితాలను తిరస్కరించారు. పార్లమెంటు చట్టబద్ధతను గుర్తించేందుకు నిరాకరించారు. దేశాన్ని ఐరోపానుంచి రష్యావైపు తీసుకెళ్లేందుకు జరిగిన తిరుగుబాటుగా వర్ణించారు. దేశభవిష్యత్తుపై పాలకపక్షంయుద్ధంచేస్తోందని ఆరోపించారు. తాను ఇక్కడే ఉంటానని మళ్లీవ స్తానని యూరోపియన్ యూనియన్ నిరసన కారులకు మద్దతిస్తూ ఆమె చెప్పారు. ఐరోపా కూటమిలో జార్జియాచేరిక ప్రతిపాదనలను నాలుగేళ్లపాటు వాయిదా వేస్తున్నట్లు ప్రస్తుత అధ్యక్షురాలు ప్రకటించడం దేశంలో ఆగ్రహావేశాలను పెంచింది. ఐరోపా కూటమి సిఫారసులను వెంటనే నెరవే ర్చాలన్న షరతుతో ఈయూ 2023 డిసెం బరులో జార్జియాకు అభ్యర్థిహోదా ఇచ్చింది. అయితే విదేశీ ప్రభావచట్టాన్ని ఆమోదించిన తర్వాత విలీనాన్ని నిలిపివేసింది. ఆర్థికమద్దతు కూడా ఈయూ తగ్గించింది. ఈక్రమంలోనే జార్జియాలో గత అక్టోబరులో ఎన్నికలు జరి గాయి. అధికార జార్జియన్ డ్రీమ్ పార్టీనే ఎన్ని కల్లో విజయం సాధించింది. అయితే జార్జియాను తనతోనే ఉంచాలన్న రష్యా ప్రభావంతో ఓటింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ ఎన్నికలపై యూరో పియన్ యూనియన్ కూడా అధికార పార్టీపైనే విమర్శలు చేసింది. జార్జియాపై ఆంక్షలు విధించాలని, ప్రభుత్వంతో అధికారిక సంబంధాలు పరిమితం చేయాలని, సభ్యులు పిలుపునిచ్చారు.




## నా రాజీనామా వార్తలు కేవలం పుకార్లే..

### మహారాష్ట్ర పిసిసి చీఫ్ నానా పాటోల్

**ముంబయి, డిసెంబరు 14:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు నానాపాటోల్ రాజీనామాచేశారంటూ వచ్చిన వార్తలను ఆయన కొట్టివేసారు. తాను ఎలాంటి రాజీనామా చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తన పదవీకాలం మూడేళ్లు మాత్రమేనని కానీ తాను నాలుగేళ్లుగా అధ్యక్షపదవిలో కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. అయినా తాను పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవికి పోటీచేయడం, చేయకపోవడం అనేది తమ పార్టీ అంతర్గత వ్యవహారమని పాటోల్ వ్యాఖ్యలుచేసారు. ప్రతి ఒక్కరికీ పార్టీకోసం పనిచేసే అవకాశం రావాలని ఆయన అన్నారు. మా పార్టీ గెలిచిన క్రెడిట్ తాను ఎన్నడూ తన ఖాతాలో వేసుకోలేదని, అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా ప్రతి ఒక్కరూ బాధ్యులేనని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహావికాస్ ఆగాడి కూటమి విజయం సాధిస్తుందని అందరూ భావించారు. కానీ అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మళ్లీ బిజెపి మహాయుతి కూటమికే మరాఠా ప్రజలు పట్టం కట్టారు. దేవేంద్ర ఫడ్నవిస్ సీఎంగాను అజిత్‌పవార్, ఏక్‌నాథ్‌షిండేలు డిప్యూటి సిఎంలుగాను ప్రమాణాలు చేసిన సంగతి తెలిసిందే.

# ఢిల్లీస్కూళ్లకు బాంబు బెదిరింపులు

### కాల్స్ చేసింది 12 యేళ్ల విద్యార్థిగా గుర్తించిన పోలీసులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలో వరుస బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. పశ్చిమ విహార్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, కేంబ్రిడ్జ్ పాఠశాలతో సహా పలు విద్యాసంస్థలకు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ కాల్స్ చేసింది 12 ఏళ్ల విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపు వస్తున్నాయని మీడియాలో కథనాలు చూసి తాను మెయిల్ చేసినట్లు బాలుడు వెల్లడించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు పట్టుకోవడం లేదన్న ఆవేదనతో తాను ఆ పని చేశానని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో అధికారులు బాలుడితో సహా అతడి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. మరో శనివారం సైతం ఆర్కేపురంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌తో సహా పలు విద్యాసంస్థలకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్యదళంతో అక్కడకు చేరుకుని తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఢిల్లీలో ఇలా పాఠశాలలకు బెదిరింపు రావడం వారంలో ఇది మూడోసారి కావడం గమనార్హం. డిసెంబర్ 9న కూడా 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. పాఠశాల ఆవరణలో పేలుడు పదార్థాలను అమర్చామని, వాటిని పేల్చకుండా ఉండాలంటే 30 వేల డాలర్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించారు. అయితే అది నకిలీదని ఆ తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ యేడాది ఆరంభంనుంచి ఢిల్లీ, ఇతర ప్రాంతాల్లో పాఠశాలలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అక్టోబర్‌లో రోహిణి ప్రాంతంలోని ఓ సిఆర్పీఎఫ్ స్కూల్ బయట బాంబు పేలుడు చోటుచేసుకోవడం తీవ్రకలకలం రేపింది.


# ఇస్రోలో సరికొత్త సాంకేతిక పరికరాలు

### వర్క్‌షాప్‌లో మాట్లాడిన చైర్మన్ సోమనాథ్



**శ్రీహరికోట (తడ), డిసెంబరు 14 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలు, వాటి ఫలితాలు భవిష్యత్‌లో ఇస్రో చేసే సరికొత్త సాంకేతిక వ్యవస్థల గురించి బెంగళూరులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఇస్రోతో పాటు ఇన్‌స్పేస్ అధికారులు పాల్గొన్నారు. అంతరిక్ష పరిశోధనలు, వాటి ఫలితాలు, సాంకేతిక వ్యవస్థలు తదితర వాటిని ఉపయోగించే విధానంపై ఈ సెమినార్‌లో చర్చించారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్, ఇన్‌స్పేస్ ఛైర్మన్ డాక్టర్ పవన్ గోయింక, వివిధ ఆటోమొబైల్ పరిశ్రమల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆటోమొబైల్ పరిశ్రమల్లో ఇస్రో ఉపయోగించే కెమెరాలు, సెన్సార్లు వంటివి ఉపయోగించే విధానాన్ని చర్చించారు. భారత పరిశ్రమలను మరింత బలోపేతం చేసే దిశగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పలువురు పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల కారణంగా ఇప్పటికే వైద్యరంగంలోనూ విస్తృతంగా సేవలు అందిస్తున్నామని, అదేవిధంగా పారిశ్రామిక, వివిధ రంగాలకు అంతరిక్ష పరిశోధనల ఉపయోగించుకోగలమన్నారు. ముఖ్యంగా అంతరిక్ష విజయాలు, భవిష్యత్ టెక్నాలజీని అభివృద్ధి చేసేందుకు పరస్పర సహకారాల అవసరాల గురించి మాట్లాడారు.

# గోవా నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి





### వారిపై క్యాసినో డైరెక్టర్, అనుచరులు దాడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులపై జరుగుతున్న వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఓ కేసు నేపథ్యంలో క్యాసినో నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి అధికారులపై దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గోవాలోని ఆఫ్‌షోర్ క్రూయిస్ ఫ్రైడ్ క్యాసినో నౌకలో సోదాలకు వెళ్లిన ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ పోలూరి చెన్నకేశవరావు, ఇద్దరు సిబ్బందిపై క్యాసినో డైరెక్టర్, అతడి అనుచరులు దాడికి పాల్పడినట్లుగా గోవా పోలీసులు వెల్లడించారు. మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి తాము స్వాధీనం చేసుకున్న ఆధారాలను సైతం ధ్వంసం చేశారని అధికారులు ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదుచేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని నిందితులు బెదిరించారన్నారు. గత నెలలో ఢిల్లీలోని బిజ్వాసన్ ప్రాంతంలో ఓ సైబర్ మోసం కేసును ఇడి అధికారులు దర్యాప్తు చేస్తున్నసమయంలో పలువురు దుండగులు వారిపై దాడులకుపాల్పడ్డారు.

జనవరిలోనూ పశ్చిమబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో కేసు దర్యాప్తుకు వెళ్లిన అధికారులపై అక్కడి వారు దాడి చేయడంతో ముగ్గురు అధికారులు గాయ పడ్డారు.

దీంతో కేంద్ర దర్యాప్తు సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# అద్వానీకి అస్వస్థత



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** బిజెపి అగ్రనాయకుడు మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వానీ అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆయనను ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. రెండు రోజులక్రితమే ఆరోగ్యం క్షీణించడంతో ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించినట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. 97యేళ్ల వయసులో ఉన్న ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధపడుతు న్నారు. ఈ ఏడాది ఆగస్టులో కూడా అపోలోలో చికిత్స తీసుకున్నారు. 1927 నవంబరు 8న అవిభక్త భారత్ లోని కరాచిలో జన్మించిన అద్వానీ సుదీర్ఘకాలం బిజెపిలో పనిచేసి వివిధ హోదాల్లో సేవలం దించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నతో సత్కరించింది.

# అదానీతో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయండి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ, డిసెంబరు 14,ప్రభావార్తప్రతినిధి:**అదానీ అవినీతి ఆరోపణల దృష్ట్యా సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేసారు. ఈ వ్యవహారంపై శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సీపీఐ నేత లేఖ రాశారు. అదానీ ఇచ్చిన ముడుపుల్లో 86 దాదాపు రూ.1750 కోట్లు నాటి వైకాంగ్రెస్ పార్టీప్రభుత్వ హయాంలో చేతులు మారాయని అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ బయటపెట్టిందని కె.రామకృష్ణ అన్నారు. అదానీతో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాల వల్ల 25 ఏళ్ల పాటు లక్ష కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. మన రాష్ట్రంలో కాకుండా సోలార్ విద్యుత్ ఉత్పత్తి రాజస్థాన్‌లో చేపట్టడం వల్ల దాదాపు రూ.8 వేల కోట్లు పన్నుల రూపంలో రాజస్థాన్ ప్రభుత్వానికి దక్కుతుండగా, రాజస్థాన్‌లో 14 వేల మందికి ఉద్యోగ అవకాశాలతో పాటు, సౌర విద్యుత్ కోసం భూములు ఇచ్చిన రైతులకు 30 ఏళ్ల పాటు లీజు లభిస్తుందని తెలిపారు. సౌర విద్యుత్ ఒప్పందాలలో లోపాలపై సీపీఐ తరపున హైకోర్టులో తాను ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయగా, నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా మరో పిటిషన్ వేశారన్నారు. కోర్టులో వేసిన పిటిషన్లు పెండింగ్‌లో ఉండటం, 2024 అక్టోబర్ నాటికి అందాల్సిన 3000 మెగావాట్ల సౌర విద్యుత్ అందకపోవటం, అదానీ అవినీతి ఆరోపణల దృష్ట్యా సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతున్నానని సీపీఐ నేత రామకృష్ణ లేఖలో పేర్కొన్నారు.ఇక అదానీతో ఒప్పందాలపై హైకోర్టులో విచారణ జరిగింది. సెకి నుంచి అదానీ ద్వారా అధిక ధరకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ గతంలోనే టీడీపీ నేత పయ్యావుల కేశవ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిటిషన్లు వేయగా.. డిసెంబర్ 11న దీనిపై హైకోర్టు ముందుకు విచారణకు వచ్చింది. పిటిషనర్ల తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆదినారాయణ రావు వాదనలు వినిపించగా.. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ధమ్మాలపాటి శ్రీనివాస్ హాజరయ్యారు. అయితే కౌంటర్ వేసేందుకు సమయం కావాలని అడ్వకేట్ జనర్ శ్రీనివాస్ కోరడంతో విచారణకు కోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. పిటిషనర్ల తరపున న్యాయవాది ఆదినారాయణ రావు వాదనలు వినిపించారు. గుజరాత్‌లో తయారైన విద్యుత్‌ను ఏపీకి తీసుకురావడానికి అదనంగా చార్జీలు పడుతున్నాయని.. కేవలం మానుఫ్యాక్చర్ అనే ఒక పదాన్ని చేర్చి అదానీకి సెకి నుంచి విద్యుత్‌ను కొనుగోలు ఒప్పందం చేసుకున్నారని, దీని వలన తక్కువ ధరకు విద్యుత్ దొరుకుతున్న సమయంలో అధిక ధరకు యూనిట్ 2.49 రూపాయలకు కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. గుజరాత్‌కు యూనిట్‌కు 1.89 పైసలకు దొరుకుతుందన్నారు. పార్లమెంటులోనూ ఈ అంశంపై పార్లమెంటరీ కమిటీ వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. కౌంటర్ వేసేందుకు సమయం కావాలని అడ్వకేట్ జనరల్ కోరడంతో తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# డోకిపర్రు భూసమేత వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సిఎం చంద్రబాబు



**గుడివాడ, ప్రభాతవార్త:** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత వేంకటేశ్వర స్వామి వారి బ్రహోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. అలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆలయ వ్యవస్థాపక ధర్యకర్తలు పివి. కృష్ణారెడ్డి దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అనంతరం ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ డోకిపర్రు గ్రామంలో నిర్మించిన శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పివి.కృష్ణారెడ్డి దంపతులు అద్భుతంగా అభివృద్ధి చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో పేదరిక నిర్మూలన విషయం ప్రస్తావించారు. 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం, దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ అగ్రభాగాన ఉంటుం దన్నారు. జమిలి విధానంలో భాగంగా దేశంలో అని ఎని కలు ఒక్కసారి జరిగితే అభివృద్ధి చేసుకోవడానికి ఎక్కువ సమయం ఉంటుందన్నారు. మూడు నెలలకు ఒక్కసారి దేశంలో ఎన్నికలు జరుగుతూ ఉంటే నాయకులు ఎన్నికల కోసమే పని చేయాల్సి ఉంటుందని చంద్రబాబు అన్నారు. పి4 విధానంలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని బిపిఎల్ కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పివి.కృష్ణారెడ్డికి సూచించగా వెంటనే అంగీకరించారు. ప్రతి జిల్లాలోని పారిశ్రామిక వేత్తలు ఆయా గ్రామంలోని పేదలను ఆర్థికంగా తోడా ్పటు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన ్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని పూర్ణవీరయ్య, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మొగలిచెర్ల మందిరంలో దత్తజయంతి

**తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** మార్గశిరమాసం పౌర్ణమిఘడియల్లో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లగ్రామంలోని దత్తాత్రేయమందిరంలో ఆదివారం (నేడు) దత్తజయంతి మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఉదయం 5గంటల నుండి రాత్రి పల్లకీసేవ వరకు జరగనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్‌తెలిపారు. ఆదివారం ఉదయం 5గంటల నుండి మందిరంలో బృందావన అభిషేకం, 11రకాల భోగ హారతులతో విశేష ప్రభాతసేవ జరుగుతుంది. ఉదయం 9.30గంటల నుండి దత్తహోమం, రాత్రి 7గంటలకు పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఆరోజు మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు విశేష పూజలకు 9908973699,9948742865నంబర్లకు సంప్రదించవచ్చున్నారు.

# శ్రీమహావిష్ణువును ఆరాధించే ధనుర్మాసం రేపటి నుంచి

**తొట్టంబేడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కాలాన్ని కొలిచేందుకు మనం అనేక కొలమానాల్ని వాడుతాము. వాటిలోచాంద్రమాన, సౌరమానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏనక్షత్రంలో ఉంటే దానిని బట్టి చంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కొరాశిని దాటడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు. ఈనెల 16 నుంచి వచ్చేనెల 15వ తేదీ వరకు ధనుర్మాసం ఉంటుంది. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనస్సంక్రమణం. కాగా ధనస్సులో సూర్యుడు ఉండే కాలం ధనుర్మాసం అంటారు. మానవులకు ఒక ఏడాది, దేవతలకు ఒకరోజు అంటారు. ఈలెక్కను ఉత్తరాయణం రాత్రి, దక్షిణాయనం పగలుగా భావించబడుతోంది. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించుట కర్కాటక సంక్రమణం అంటారు. అక్కడ నుంచి దక్షిణాయనం ప్రారంభం. అనగా..ఇది రాత్రి కాలం. మకరరాశిలో ప్రవేశించు సమయం మకర సంక్రమణం. ఇక్కడి నుంచి ఉత్తరాయణం. అనగా..పగలుగా భావన. ఇలా భావించినపుడు..దక్షిణాయణమునకు చివరిది.. ఉత్తరాయణమునకు ముందుది అయిన ధనురా ్మసం ప్రాతఃకాలం వలె పవిత్రమైంది. సాత్వికమైన ఆరాధనలకు ప్రధానమైనది. కనుక సత్వగుణ ప్రధానమైన విష్ణువును ఈనెలలో ఆరాధిస్తారు. ఈనెల విష్ణుమూర్తికి ప్రీతికరమైనది. గోదాదేవి కథ ఈమాసానికి సంబంధించిందే. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించడాన్ని పండుగ నెలపెట్టడం అని కూడా అంటారు. ఈనెల రోజులు ఇంటి ముందు పండుగ హడావుడిని గుర్తు చేస్తూ ప్రతిరోజు ఇంటిముందు రంగవల్లులు వేసి మధ్యలో గౌరమ్మను ఏర్పాటు త్రిమూర్తులుగా కొలువబడే ముగ్గురు ప్రధాన దేవుళ్ళలో విష్ణువు ఒకడు. బ్రహ్మను సృష్టికర్తగాను, విష్ణువును సృష్టిపాలకునిగాను, శివుని సృష్టి నాశకునిగాను భావిస్తారు. శ్రీవైష్ణవం సంప్రదాయంలో విష్ణువు లేదా శ్రీమన్నారాయణుడు సర్వలోకైకనాధుడు, పరబ్రహ్మం,సర్వేశ్వరుడు. శంకరాచార్యుని పంచాయతన విధానాన్ని అనుసరించే స్మార్తుల ప్రకారం మహావిష్ణువు ముఖ్యమైన దేవుడు. యజుర్వేదం, ఋగ్వేదం, భాగవం, భగవద్గీత వంటి సనాతన ధార్మిక గ్రంధాలు నారాయణుడే పరమదైవమని కీర్తిస్తున్నాయి. ఆండాళ్ లేదా గోదాదేవి, శ్రీవిష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత గోదాదేవి, శ్రీవారు అయిన రంగనాధుడినే తన పతిగా పొందాలని తలచింది.

విష్ణుచిత్తుడు ప్రతిరోజు స్వామివారికి పూలమాలలు అలంకరణగా తీసుకుని వెళ్ళేవారు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపసాగింది. ఓరోజు ఈ రహస్యం తండ్రి అయిన విష్ణుచిత్తుడు తెలుసుకుని ఎంతో భాదపడి స్వామివారికి మాలదారణ కావించరు. దానితో స్వామి మోహం చిన్నబోతుంది. దీనికంతటికి తన కుమార్తె తప్పిదమే కారణమని భాదపడుతుంటే స్వామివారు విష్ణుచిత్తుడితో అదేం లేదని, అంతేకాకుండా ఇకపై ప్రతిరోజు తనకు గోదాదేవి ధరించిన మాలధారణే కావాలని ఆదేశిస్తారు. దానితో విస్ణుచిత్తుడు అలాగే చేస్తాడు. తర్వాత గోదా అమ్మవారు, తన తోటి బాలికలతో కలసి తిరుప్పావు వ్రతాచరణ చేస్తారు. తర్వాత స్వామివారి ఆదేశానుసారం గోదాదేవికి, రంగనాధస్వామికి వివాహం జరుగుతుంది. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది.

# సినీ హీరోలకు ఇచ్చే ప్రాధాన్యత రైతులకు ఇవ్వరా? : సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** సీపీఐ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామలో స్వాతంత్ర సమరయోధుడు అయ్యదేవర కాళేశ్వరరావు తోట ట్రస్టుమైదానంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జనసేవాదళ్ రెడ్ షర్ట్ వాలంటీర్స్ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా కవాతు నిర్వహించిన ఎర్రదండు,శత వసంతాల సూచికగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 100 మీటర్ల సిపిఐ జండా... విశాలాంధ్ర నందిగామ:తెలుగు రాష్ట్రాల్లో సినిమా హీరోలకి ఇచ్చే ప్రాధాన్యత రైతులకు లేకుండా పోయిందని సిపిఐ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు సిపిఐ శతజయంతి ప్రారంభ ఉత్సవాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నందిగామ అయ్యదేవర కాలేశ్వరరావు ప్రాంగణంలో నిర్వహించిన రెడ్ షర్ట్ వాలంటీర్ జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా నందిగామ గాంధీ సెంటర్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పాల్గొన్నారు అంతకుముందు నందిగామ సిపిఐ కార్యాలయం నుండి 100 అడుగుల ఎర్రజెండా తో రెడ్ షర్ట్ వాలంటీర్స్ నందిగామ గాంధీ సెంటర్ వరకు కవాతు నిర్వహించారు ఎర్ర టీ షర్టులతో నందిగామ ప్రధాన రహదారులు ఎర్ర జండాలతో కళకళలాడాయి ఎర్రజెండాలు ఎర్ర టీషర్టు 100 అడుగుల సిపిఐ జండా తో నందిగామ రహదారుల్లో సిపిఐ నాయకులు తో కలిసి రెడ్ షర్ట్ వాలంటీర్స్ నిర్వహిస్తుంటే నందిగామ లో కామ్రేడ్ సూర్యదేవర నాగేశ్వరరావు నందిగామ ప్రజలకు మరోసారి గుర్తుకు వచ్చేలా నిర్వహించిన ఈ కార్యక్రమం పలువురిని అబ్బుర పరిచింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సినీ హీరోలకు ఇచ్చిన ప్రాధాన్యత రైతులకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు వందల కోట్ల రూపాయల ఖర్చు పెట్టి సినిమాలు తీసి వారి లాబా పేక్ష కొరకు చేసే పనులకు ప్రభుత్వాలు అడ్డగోలుగా సపోర్ట్ చేయటం ఏంటని ప్రశ్నించారు ఓ ధియేటర్లో తొక్కిసలాటలో ఆడపడుచు మృతి చెందగా ఆమె కుమారుడు ప్రస్తుతం కోమా లో ఉన్నారని ఆ కుమారుడు లేచి నా తల్లి ఎక్కడ అంటే ఏ రాజకీయ పార్టీ అయినా తీసుకురాగలదు అని ప్రశ్నించారు ఓ బిజెపి మంత్రి ఒక్కసారైనా బాధిత కుటుంబాన్ని పరామర్శించ కుండా ప్రభుత్వం దే తప్పు అని ప్రగల్బాలు పలుకుతున్నారు అటువంటి మంత్రులకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు రైతులు పంటలు పండక అరా కొరగా పండిన పంటలకు కనీస సౌకర్యాలు కల్పించని ప్రభుత్వాలు ఒకవేళ వ్యయ ప్రయాసలు పడి పండించిన పంటలకు గిట్టుబాటు లేక నాన ఇబ్బందులు పడుతుంటే వారిని పట్టించుకోలేని ప్రభుత్వాలు అడ్డగోలుగా సినిమా హీరోలకు ఊడిగం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు సిపిఐ శతజయంతి ఉత్సవాలు ప్రారంభ కార్యక్రమం కామ్రేడ్ సూర్యదేవర నాగేశ్వరరావు పుట్టిన గడ్డపై నిర్వహించటం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు అదే స్ఫూర్తితో ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా నాయకుల సారథ్యంలో నందిగామలో రెడ్ షర్ట్ వాలంటీర్స్ జనసేవాదళ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించటం సంతోషకర మన్నారు రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో అడ్డగోలుగా జగన్ ప్రభుత్వం పరిపాలన సాగించిందని ప్రజలతోనే కాకుండా మంత్రులతో కూడా ఎమ్మెల్యేలతో కూడా పనిలేదన్నట్లు పరిపాలించిన జగన్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం తెలిపారని ప్రభుత్వాలు ప్రజలకు అండగా నిలవాలని పోరాటాలు చేస్తున్న వారిని కట్టడి చేయకూడదన్నారు.



బహిరంగసభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుకు దరఖాస్తుల గడువు పెంపు

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుల దరఖాస్తుల స్వీకరణ గడువును వైద్య ఆరోగ్య శాఖ పెంచింది. దరఖాస్తు గడువును ఈ నెల 16వ తేదీ వరకు పెంచుతూ ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ సూర్యకళ శుక్రవారం వెల్లడించారు. దరఖాస్తు గడువు 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు 97, సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 280 భర్తీకి ఈ నెల 2న వైద్య ఆరోగ్య శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. పారా మెడికల్ పోస్టులను ఆయా జిల్లాల్లోని ఆస్పత్రుల పరిధిలో ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు ప్రభుత్వ ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చింది.వాటి దరఖాస్తు తుది తేదిని పెంచాలని అభ్యర్థులు కోరుతున్నారు.ఏపీలోని వివిధ ప్రాథమిక, సామాజిక,ఏరియా ఆస్పత్రిలో దంత,ఆప్మాలిక్ వైద్యుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం సన్నద్ద మవుతున్నట్లు సమాచారం.

# సామ్రాజ్యవాద యుద్ధ సంస్కృతిపై ఐక్యఉద్యమం అవసరం

## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పిలుపు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 14 ప్రభాతవార్త:** అరుణోదయ సంస్కృతిక సమాఖ్య 50 వసంతాల సభలు శనివారం ప్రారం భమ య్యాయి. ఇందులో భాగంగా బాగ లింగంపల్లి సుం దరయ్య పార్కు నుండి ప్రజాకలల ప్రదర్శ నలతో ఎర్రజెండాల రెప రెపలతో ఘనంగా ప్రారం భమై దప్పు, డోలు, గుసాడి మర్ఫా, కోలాటం, జెముడికా, ఒగ్గుడోలు, శారద గాండ్లు తదితర సాంప్రదాయ నృత్యాలతో ఉదయించే సూర్యుని గుర్తు గల అరుణోదయ జండాలతో అత్యంత ఆకర్ష ణీయంగా సాగింది. అరుణోదయ ఉభయ రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు విమలక్క, తెలంగాణ కార్యదర్శి మల్సూర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బోయ సుంకులు, సుధాకర్ తదితరులతో పాటు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు జయదీర్ తిరుమలరావు ప్రొ. నాగేశ్వరరావు, ఆచార్య కట్టా భగవంత రెడ్డి ప్రొ.కొల్లాపురం విమల, ప్రొఫెసర్ మనోజ, తెలంగాణ,ఏపీ రైతు కూలీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కర్నాకుల వీరాంజ నేయు లు పటోళ్ల నాగిరెడ్డి, శివీజూ (స్త్రీ విముక్తి) సుజ్ఞానమ్మ అరుణ, శిదీళీగీ (విజ్ఞం భన) నాయకులు అల్లూరి విజయ్, ఎ.పి. సతీష్ తదితరులు ర్యాలీ వెంట నడిచారు. అరుణోదయ పూర్వ నాయకులు అంబిక, ప్రొఫెసర్ వినయ్‌బాబు తదితరులు హాజర య్యారు. ర్యాలీ అనంతరం సీనియర్ అరుణోదయ నాయకులు కానూరి సహచరులు బోయ సుంకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులతోపాటు విమలక్క ముఖ్యఅతిథి జ్ఞాన అలోసియస్, ప్రారంభో ఉప న్యాసకులు కే.శ్రీనివాస్ తదితరులను పోతుల రమేష్ వేదిక మీదికి ఆహ్వానించారు. అలాగే ముంబై,కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రజాసాంస్కృతిక సంఘాలకు చెందిన అనేకమంది సౌహార్ద ప్రతినిధులు హాజరయ్యారు.



కార్యక్రమంలో పాల్గొన్న గాయనీ విమలక్క, జ్ఞాన అలోసియస్, కె.శ్రీనివాస్ తదితరులు

# మహిళపై చిరుత దాడి



**ఆదిలాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** ఆదిలాబాద్ జిల్లాలో జనావాసాల్లో పులుల సంచారం కొనసాగుతూనే ఉంది. పులుల నుంచి ముప్పు ఉండటంతో స్థానికులు ఆందోళనకు గురౌతున్నారు. తాజాగా బజార్ హత్నూరా మండలంలో చిరుతపులి దాడి జరిగింది. ఓ మహిళపై చిరుత దాడి చేయడంతో ఆమె ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెకు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. చిరుతపులి దాడి సమయంలో మహిళ గట్టిగా కేకలు వేయ డంతో గ్రామ స్తులు అక్కడకు చేరుకున్నారు.గ్రా మస్తులను చూ సి చిరుత భయ పడి పారిపో యింది. ఈ ఘటన తర్వాత గ్రామస్థులందరూ భయాందోళనకు గురౌతున్నారు. అటవీ ప్రాంతం సమీపంలో ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతుండటంతో వారికీ నిద్రపట్టడం లేదు. గ్రామస్తులు ఈ సమస్యను ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చర్యలు తీసుకుని చిరుతను పట్టుకోవాలని కోరుతున్నారు. అటవీ శాఖ అధికారులు గ్రామస్తులకు కొన్ని సూచనలు చేశారు.

# బిఆర్ఎస్ గురుకులబాటతో ప్రభుత్వంలో చలనం: మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 14:** బీఆర్ఎస్ గురుకుల బాటతో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎట్టకేలకు చలనం వచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు గురుకులా పర్యటన నేపథ్యంలో ప్రభుత్వం తీరును విమర్శిస్తూ శనివారంనాడు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలు అధిరోహిస్తే.. ఏడాది కాంగ్రెస్ పాలనలో విద్యార్థులను ఆసుపత్రి మెట్లు ఎక్కించారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో సామాన్య విద్యార్థులు, తల్లిదండ్రుల్లో భయాందోళనలు కలిగాయని, సంక్షేమ పాఠశాలలను సంక్షోభంగా మార్చి భయాందోళనకు గురి చేశారని ఆరోపించారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారని వ్యాఖ్యానించారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.

# కల్లు గీత వృత్తిని మరింత ప్రోత్సహిస్తాం

## - గౌడ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి

**విజయవాడ,డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** గీత కుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందిస్తామని ఏపీ గౌడ సంక్షేమం. అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తెలిపారు.విజయవాడబెంజిసర్కిల్ లో ఉన్న కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోషియేషన్ హాల్ లో ఏపీ గౌడ సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా వీరంకి వెంకట గురుమూర్తి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బీసీ కులాల చేతి వృత్తులకు పునర్ వైభవం తీసుకువస్తామని గతంలో ఎన్నడూ లేనివిధంగా గీత వృత్తిని మరింత ప్రోత్సహిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన గౌడ్ కుల కార్పొరేషన్ చైర్మన్ పదవి ద్వారా రాష్ట్రంలోని బీసీలకు సేవ చేసే అదృష్టంగా భావిస్తానన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు ఒక్క ఏడాదిలోనే రూ. 39,000 కోట్ల బడ్జెట్ కేటాయించారన్నారు. గౌడ కులాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా కేరళలో ఉన్న నీరా ఉప ఉత్పత్తులను అక్కడ ఏవిధంగా ప్రోత్సహిస్తున్నారో ఏపీలో కూడా ఉప ఉత్పత్తులను ప్రోత్సహిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమైన ప్రతి ఇంట్లో పారిశ్రామికవేత్తలను తయారు చేసినట్లే గౌడ కులాల్లో కూడా పరిశ్రమలు పెట్టుకునేలా ప్రోత్సాహం అందిస్తామన్నారు.గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ తాను నమ్ముకున్న వారికి పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటూ వారి పక్షాన నిలబడుతుందన్నారు. ఈ పదవి రావడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. నాకు 25 సంవత్సరాలుగా గురుమూర్తి వ్యక్తి గతంగా తెలుసునన్నారు. బీసీలకు అండగా ముఖ్యమంత్రి అనేక పథకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం గౌడ కార్పొరేషన్ కు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసారన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ గత 5 ఏళ్లలో ఎన్నోపోరాటాలు చేశారని దాని ఫలితమే ఈ పదవి అని కొనియాడారు. బీసీ కులాలందరికీ అందుబాటులో ఉంటూ వారి ఐక్యత కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బడుగు వర్గాల కోసం పాటుపడితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిని ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ తెచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నేడు ఎంతో మంది బీసీలు ప్రముఖ స్థానంలో ఉండటానికి కారకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని తెలిపారు. చైర్మన్ గా గురుమూర్తికి సముచిత స్థానం లభించిందన్నారు. గతంలో బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. బీసీ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాల్లో బీసీ కులగణన చేసుకునే విధంగా రాష్ట్రాలకు స్వేచ్ఛ నిచ్చారన్నారు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, అంగర రామ్మోహన్, శాసనసభ్యులు వర్ల కుమార రాజా, గద్దె రామ్మోహన్, వెనిగండ్ల రాము, నక్కా ఆనంద బాబు, బోడే ప్రసాద్, గౌతు శిరీష, కాగిత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, నిమ్మకాయల చినరాజప్ప, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు కొనకళ్ల నారాయణ, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రావి వెంకటేశ్వరరావు, లంక దినకర్.. మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు టి.డి. జనార్ధన్, స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, నాయకులు నాగుల్ మీరా, గొట్టిపాటి రామకృష్ణు పాల్గొన్నారు.

# అంబరాన్ని దాటి దుర్గమ్మను చేరిన కలశజ్యోతుల కాంతులు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 14, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైన దుర్గమ్మ వారిని నియమబద్ధ దీక్షతో పూజించి అనుగ్రహం పొందటానికి కంచి కామకోటి పీఠాధిపతుల ఆదేశానుసారం 1981 నుండి ప్రారంభమైన భవానీ దీక్షలు, కలశజ్యోతి ఊరేగింపులు సత్యనారాయణపురంలోని శ్రీ శివరామకృష్ణక్షేత్రం (రామకోటి) నుండి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ప్రారంభమయిన కలశజ్యోతుల సంబరాలు సాయంత్రం నాగేశ్వరరావు పంతులు రోడ్డు, గాంధీనగర్, ఏలూరురోడ్డు నుండి కంట్రోల్‌రూం , కళాక్షేత్రం , కెనాల్‌రోడ్డు, కనకదుర్గానగర్ గుండా దుర్గమ్మ ఆలయానికి చేరుకుని, ఆలయంలో శ్రీదుర్గామల్లేశ్వరులకు నిరాజనాలుగా జ్యోతులు సమర్పణ గావించారు. రాత్రి 10.45 గంటలకు కూడా రోడ్డు జ్యోతి కలశముల సంబరాలకు భక్తులు తండోపతండాలుగా వస్తూనే ఉన్నారు. ఈ ఉత్సవంలో ఆలయ వేళల్లో సడలించి, భక్తులకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ కలశ జ్యోతుల కాంతిలో శ్రీ స్వామి అమ్మవార్లు నగర వీక్షణ విహారములో ఆలయ ఈవో కెఎస్ రామారావు, స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ ఆలయ వేద పండితులు, సిబ్బంది తదితరులు ఉత్సవంలో పాల్గొన్నారు.

- రక్తికట్టించిన పలు కళా నీరాజనాలు : ఇంద్రకీలాద్రికి కలశ జ్యోతుల ఉత్సవం సందర్భంగా పలు చోట్ల నుండి రాత్రి సమయానికి కూడా కలశ జ్యోతులతో వస్తున్న భక్తులతో ఇంద్రకీలాద్రి పరిసర ప్రాంతమంతా ట్రాఫిక్ స్థంభించింది. ఈ కలశ జ్యోతి ఉత్సవాలకు పలు చోట్ల నుండి కలశజ్యోతులతో గరగ నృత్యం, శాస్త్రీయనృత్యం, కేరళ చెండా మేళం, పంచ వాయిధ్యం, కోయనృత్యం, కోలాటం తదితర కళాకారులతో విజయవాడ పరిసరాలు భక్తమయమయ్యాయి. ఆదివారం పౌర్ణమి సందర్భంగా ఘాట్‌రోడ్డు కామధేను అమ్మవారి నుండి స్వామి అమ్మవార్లు నగర వీక్షణలో గిరిప్రదక్షిణ గావిస్తారు.

- దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు : శనివారం దుర్గమ్మ దర్శనార్థమై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ మధుకర్ భగవత్ రాగా, వారిని ఆలయ మర్యాదలతో సాంప్రదాయ మంగళవాయిధ్యములతో, వేద మంత్రాల నడుమ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈవో కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు, ఆలయ సిబ్బంది వారిని స్వాగతించి, వారికి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు.

15-12P□g7exHMNWJQE.qxd:15-12P□g7exHMNWJQE.qxd 01/01/01 10:16 AM Page 1



# కార్ రేసింగ్‌లో కెటిఆర్ అక్రమాలు రుజువైతే చట్టరీత్యా చర్యలు



**చట్టం ముందు అందరూ సమానులే**
**సిఎం రేవంత్ బంధుప్రీతి ప్రదర్శించలేదు**
**తెలుగు చిత్రసీమకు, కాంగ్రెస్‌కు విడదీయరాని బంధం**
**పిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాత వార్త:** కార్ రేసింగ్ స్కామ్‌లో కెటిఆర్ అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడి యాతో మాట్లాడుతూ కార్ రేసింగ్‌లో నిధులు గోల్‌మాల్ జరిగినట్లు అధికారులు గుర్తించారని ఆయన వివరిం చారు. పదేళ్ల కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు, కవితలు అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ధ్యాస ఎందుకు పెట్టలేదని ఆయన నిల దీశారు. ఇచ్చిన మాటకు నిలబడి సిఎం రేవంత్‌రెడ్డికి అల్లు అర్జున్ కుటుం బంతో బంధుత్వం ఉందని మహేష్‌కుమార్ గుర్తుచేశారు. అల్లు అర్జున్ మామ మా పార్టీకి చెందిన నాయకుడే సిఎం రేవంత్‌రెడ్డి బంధుప్రీతి ప్రదర్శించలేదని ఆయన కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొ న్నారు.

చట్టం ముందు అందరు సమానులే చట్టానికి ఎవరూ అతీతులు కాదు, చెప్పుకొచ్చారు.

పుష్ప-2 సినిమా ప్రదర్శన థియేటర్‌లో అల్లు అర్జున్ కారణంగా తొక్కి సలాటలో సామాన్యురాలు ప్రాణాలు కోల్పోయింది. ఆమె కొడుకు చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నారని టిపిసిసి చీఫ్ తెలిపారు. తెలుగు చిత్రసీమకు కాంగ్రెస్‌కు విడదీయరాని బంధం ఉందని ఆయన చెప్పారు. ఫిల్మ్ స్టుడియోలు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఇచ్చి వెసులుబాటు కల్పించడం వల్లే చిత్రసీమ మద్రాసు నుంచి హైదరాబాదకు వచ్చిందని ఆయన తెలిపారు. చరిత్ర తెలుసుకొని బిజెపి నేతలు మాట్లాడాలని ఆయన హితవు చెప్పారు. బిఆర్‌ఎస్ ఎందుకు రౌండ్ టేబుల్ సమావేశం పెడుతోందని ఆయన నిలదీశారు.



# సాంకేతిక ఆలంబనగా ముందుకు సాగండి

### యువ వాయుసేన అధికారులకు ఎయిర్ చీఫ్‌మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్ పిలుపు

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 14, ప్రభాతవార్త:** భారతీయ రక్షణ దళాలు విలువలను కాపాడుతూనే సాంకేతికత ఆలంబనగా యువ అధికారులు సేవలు అందించాలని ఎయిర్ చీఫ్‌మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్ పిలుపు నిచ్చారు. శనివారం నగర శివారు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో గ్రాడ్యుయేషన్ పెరేడ్ జరిగింది. ఆరు నెలలుపాటు శిక్షణ పొందిన 204 మంది ఫ్లైయింగ్ క్యాడెట్స్‌లో 178 మంది యువకులు 26 మంది మహిళలు నేవీ, కోస్ట్‌గార్డ్ విభాగాలకు చెందిన వారితోపాటుగా వియత్నాం దేశానికి చెందిన అధికారులు ఉన్నారు. ముఖ్యఅతిథి ఎయిర్ చీఫ్ మార్షల్ వాయుసేనలోకి అడుగు పెడుతున్న యువఅధికారులకు వింగ్స్‌ను ప్రదానం చేశారు. అంతకు ముందు ఫ్లైయింగ్ ఆఫీసర్ పారాగ్ ధన్‌కర్ నేతృత్వంలో జరిగిన పెరేడ్ హైలెట్‌గా నిలిచింది. ఎయిర్‌చీఫ్ వారి నుంచి గౌరవవందనం స్వీకరించారు. శిక్షణలో బాగంగా ఫ్లైయింగ్ బ్రాంచిలో ఉత్తముడిగా ఫ్లైయింగ్ ఆఫీసర్ పారాగ్ ధన్‌కర్ నిలవగా ప్రెసిడెంట్ ఫ్లాగ్‌తో పాటుగా స్వోర్డ్ ఆఫ్ హానర్‌ను అందుకున్నారు. గ్రౌండ్ డ్యూటీ బ్రాంచ్‌నందు ఫ్లైయింగ్ ఆఫీసర్ రామ్ ప్రసాద్ గురజార్ ఉత్తముడిగా ఎంపిక కాగా ఆయన ప్రెసిడెంట్ ఫ్లాగ్‌ను స్వీక రించారు. ఎయిర్ చీఫ్‌మార్షల్ మాట్లాడుతూ దేశరక్షణ కోసం అహర్నిశలు శ్రమించాలని కోరారు. గ్రాడ్యుయేషనే పెరేడ్ సందర్భంగా నిర్వహించిన వాయు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిలాటిస్, హాక్, కిరణ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు పెరేడ్ సందర్భంగా ఫ్లైపాస్ట్‌ను నిర్వహించాయి. యుద్ధవిమానమైన సుఖోయ్ 30 ఎంకెఐ నీలాకాశంలో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందజేత

### మంత్రి కొండా సురేఖ

**హత్నూర, డిసెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన పౌష్టికాహారం అందించేలా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో నేటి నుంచి నూతన మెనూ అమల్లోకి తీసుకు వచ్చిందని అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంచరీ జూనియర్ కళాశాల ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూ కార్యక్ర మాన్ని మంత్రి కొండా సురేఖ ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో వసతిగృహాలలో ఈరోజు నూతన మెనూ ప్రకారం భోజనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వాములు అయ్యారన్నారు. గురుకుల విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆడపిల్లలకు మంచి డైట్ ఇవ్వాలి, కానీ గత ప్రభుత్వం వారికి ఇవ్వలేద న్నారు. దీంతో బాలికలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరికొత్త నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. 16 పెరగని పెరుగని డైట్ చార్జీలను, కాస్మెటిక్ చార్జీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం పెంచిందన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే భోజనంలో నూతన మెనూ ప్రకారం చికెన్, గుడ్డు, మటన్‌లలో ఏదో ఒకటి ఉండేలా మెనును రూపొందించినట్లు మంత్రి తెలిపారు. మెనూ ప్రకారం తప్పనిసరి భోజనాలు అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్ర వ్యయం రూ.10లక్షల కోట్లు

### కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పనితీరుతో ప్రగతి, ప్రతిష్ట తిరోగమనం : మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్



**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధి కోసం గత పదేళ్లలో నరేంద్ర మోడి ప్రభుత్వం దాదాపు రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందని మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వ హించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పని తీరుతో తెలంగాణ ప్రగతి, ప్రతిష్ట తిరోగమనంలో నడుస్తున్నదన్నారు. కాంగ్రెస్ వస్తే మోసపోయి గోసపడతామని 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనే చెప్పామని, మాటల గారడీ, కల్లబొల్లి మాటలు, 6 అబద్ధాలు, 66 మోసా లతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో తెలంగాణ అభివృద్ధి మసకబారి ప్రమాదంలో పడింద న్నారు. గల్లీలో తిట్లు, ఢిల్లీలో మెట్లు, దేవుడి మీద ఒట్లు అన్న చందంగా ఉంది రేవంత్ రెడ్డి పాలన తీరు ఉందన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంపై, బిజెపిపై విమర్శలు, ఢిల్లీలో వివిధ ఆఫీసుల మెట్లు ఎక్కడం, దేవుళ్ల మీద ఒట్లు పెట్టి హామీలివ్వడం, ఇదే రేవంత్ రెడ్డి పనితీరు అన్నారు. యేడాది పాలనలో 24 సార్లు ఢిల్లీకి వెళ్లి గిన్నిస్ రికార్డ్ సృష్టించారని అన్నారు. ఇప్పుడేమో తాము పబ్లిసిటీ చేసుకునేందుకు పైసలివ్వాలని రేవంత్ రెడ్డి కేంద్రాన్ని అడుగుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.2 లక్షల 40 వేల కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు కావాలని రేవంత్‌రెడ్డి అడుగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి పదేపదే కేంద్ర ప్రభుత్వాన్ని అడుగు తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలోనే తెలంగాణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఇప్పుడు తెలంగాణలో బిజెపి సభ్యత్వ పర్వం, సంఘటన పర్వం నడుస్తోందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వందకు వందశాతం తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుంది. ఈ మీడియా సమావేశంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సమత, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**మరిపెడ, డిసెంబరు 14, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌తో కలసి నూతన మెనూను ప్రారంభించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విద్యార్థిని విద్యార్థులకు చాలీచాలని మెస్ చార్జీలు ఇచ్చి నాసిరకమైన భోజనాన్ని అందించారన్నారు. కాంగ్రెస్ హయాంలో పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు మెస్ చార్జీలను 40శాతం పెంచామన్నారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదివి కన్న తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామిలతో పాటు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నూతన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి, నాయకులు రఘువీరారెడ్డి, తాజుద్దీన్, రవినాయక్, యుగంధర్‌రెడ్డి, అంబరీష, అభినవరెడ్డి, విజయనాయక్, అఫ్జల్, బట్టునాయక్, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



నూతన మెనూను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి




# గురుకుల విద్యార్థినికి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శ

**హైదరాబాద్ (పంజగుట్ట), డిసెంబరు 14, ప్రభాతవార్త:** నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లీలావతి అనే గురుకుల విద్యార్థినిని మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈనెల 10న కిచిడి తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారన్నారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లోనే ఉంచి వారికి చికిత్సను అందించారన్నారు.నాలుగురోజులైనా వారింకా పూర్తిగా కోలుకోలేదన్నారు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్సను అందిస్తున్నారన్నారు. తోటి విద్యార్థులతో ఆడుతూ పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి మౌనంగా ఇలా ఆసుపత్రి బెడ్‌పై ఉండడం చూస్తే మనసు కలచి వేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాన్నారు.

# దేశాభివృద్ధికి ఐదు సూత్రాలను ప్రకటించిన దార్శనికుడు సంజయ్ గాంధీ

### గాంధీభవన్‌లో సంజయ్‌గాంధీ 44వ వర్ధంతి, నేతల నివాళులు



**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాత వార్త:** దేశాభివృద్ధికి ఐదు సూత్రాలను ప్రక టించిన దార్శనికుడు సంజయ్‌గాంధీ అని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ కొని యాడారు. సంజయ్ గాంధీ 44వ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్‌లో శనివారం ఆయన చిత్రపటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. దేశంలో క్షేత్రస్థాయి నుంచి యువత రాజకీయాల్లోకి తీసుకొచ్చి కొత్త ఆలోచనలు చేయడమే కాకుండా గ్రామ గ్రామన యువజన సంఘాలను ఏర్పాటు చేసి రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు ఆయన కృషిచేశారని అన్నారు. జనతాపార్టీ వైఫల్యం చెందాక ఇందిరాగాంధీని తిరిగి ప్రధాన మంత్రిగా దేశంలో చూపించేందుకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయమైందని అన్నారు. విమాన ప్రమాదంలో ఆయన మృతి దేశంకు మరో మంచి నాయకత్వం లేకుండా చేసిందని ఆవేదన చెందారు.

# ఇరిగేషన్ అధికారులపై దాడిచేసిన మెడికల్ కాలేజీ యాజమాన్యాన్ని శిక్షించండి

### ఎఇఇ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** అబ్దుల్లాపూర్ మెట్ జఫర్ గూడలో బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు వెళ్ళిన ఇరిగే షన్ అధికారులపై నోవా మెడికల్ కాలేజి యాజమాన్యం బౌన్సర్లతో దాడి చేయిం చారని ఆ కళాశాల యాజమాన్యం దాడిలో పాల్గొన్న బౌన్సర్లను శిక్షించాలని తెలంగాణ ఎఇఇ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ సెక్రటరీ నాగ రాజులు సంయుక్తంగా డిమాండ్ చేశారు. తెలంగాణ ఎఇఇ అసోసియేషన్ సమావేశం శనివారం ప్రత్యేకంగా జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీర్లు సోమవారం నుంచి నల్లబ్యాడ్జ్‌లు ధరించి నిరసన తెల పాలని ఆయన కార్యాచరణ ప్రకటించారు. ప్రభుత్వం దాడిచేసినవారిని చట్ట రీత్యా అరెస్టు చేయకపోతే దశలవారిగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మొదటిదశలో నోవా మెడికల్ కాలేజి ముందు ధర్నా చేస్తామని తెలిపారు.

# గురుకులాల్లో పౌష్టికాహారానికి యేటా రూ.470 కోట్లు

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ వాసవి గృహాలతో పాటు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం రూ.470 కోట్లు నిధులు కేటాయిం చిందని రాష్ట్ర నీటి పారుదాల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం సికిందరాబాద్ మహేంద్ర హిల్స్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల రెసిడెన్షియల్ హైస్కూల్, జూనియర్ కళాశాలలో నిర్వ హించిన డైట్‌మెను ప్రారంభోత్సవ, విద్యార్థులు నిర్వహించిన సహపంతి భోజన వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 40 శాతం మెస్ ఛార్జీలను పెంచిందన్నారు. రాష్ట్రంలో 10,25 రెసిడెన్షియల్, 313 ఆశ్రమ పాఠశాలలు, 495 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, 2,100 సాంఘీక నసంక్షేమ హాస్టల్స్ ఉన్నాయన్నారు. వీటికి ప్రతి ఏటా 470 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను, పౌష్టి కాహారాన్ని అందిస్తున్నా మన్నారు.

అదే విధంగా కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తనకు రాజకీయంగా ప్రోత్సాహాన్ని అందించారన్నారు. మహేం ద్రహిల్స్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు చల్లటి నీటితో స్నానం చేయాలంటే వణికి పోతున్నారని, మంత్రి దృష్టికి ప్రిన్సిపాల్ ఈ విషయాన్ని తీసుకొనిరాగా సోలార్ వాటర్ హిటర్, ఇన్‌వేటర్, ల్యాబ్ సౌకర్యాల కోసం తక్షణమే రూ.25 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

# సహకార బ్యాంకుల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

### సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం మహాసభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సహకార బ్యాంకుల బలోపేతం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రభుత్వ శాఖలకు చెందిన నిధులను కొంత శాతం సహకార బ్యాంకులలో డిపాజిట్ చేసి .. కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. అలాగే సెంట్రల్ బ్యాంకుల్లోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ సహకార సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం 4వ మహాసభలో కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వ్యవసాయ రంగానికి, రైతుకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న సహకార బ్యాంకుల బలోపేతం కోసం ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమానికి టిసిసిబిఇఎ అధ్యక్షులు, ఎపిటిబిఇఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టిఎస్కాబ్) అధ్యక్షులు మార్నేని రవీందర్ రావు, ఎఐసిబిఇఎఫ్ చైర్మన్ తపన్ కుమార్ బోస్ తదితరులు పాల్గొన్నారు. సహకార బ్యాంకుల యాజమాన్యం, సహకార బ్యాంకుల వ్యవ స్థలో రెండంచెల వ్యవస్థను అమలు చేయాలనే ఉద్యోగుల డిమాండ్ న్యాయమైనదని, దీని వల్ల వ్యవస్థాపరమైన ఖర్చులు, వడ్డీ తగ్గి ప్రధాన లబ్ధిదారులైన రైతులకు మేలు జరుగుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

# తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటులో కెసిఆర్ పొరపాటే సిఎం కూడా చేశారు

### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో మాజీ సిఎం కెసిఆర్ చేసిన పొరపాటునే సిఎం రేవంత్‌రెడ్డి చేశారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆరోపించారు. గతంలో కెసిఆర్ తన కుమార్తె కల్వకుంట్ల కవిత రూపంలో తెలంగాణతల్లి విగ్రహాన్ని రూపొం దిస్తే, రేవంత్‌రెడ్డి తన తల్లి రూపంలో ఊరు, పేరులేని మరో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారన్ని ఆయన దుయ్యబట్టారు. ఇలాంటి తల్లి విగ్రహాలను తాము ఎందుకు అమోదించాలన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూలీకి వెళ్లే తల్లి కొడవలి పట్టుకుంటుందని, కంకులు పట్టుకోదని, తలకు కిరీటం, నడుముకు వడ్డాణం, పట్టుచీర ఉండద న్నారు. పేదవర్గాల కోసం జీవితాలను త్యాగం చేసిన చాకలి ఐలమ్మ, సదాలక్ష్మి వంటి తల్లుల రూపాలను ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. తెలంగాణ తొలి ఉద్యమంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ మంత్రి పదవికి రాజీనామా చేశారని, మలిదశ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్, గాదె ఇన్నయ్య, ననుమాస స్వామి ఉనత

# చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఏమైంది?

### బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు ఇచ్చిందని, అలా ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంశాలు బడ్జెట్‌లోనూ కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులను దారిమళ్లిస్తోందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు అధ్యయనం చేసేందుకు తనిఖీల పేరుతో తూతూమంత్రంగా రాష్ట్ర మంత్రులు మూకుమ్మడిగా బయల్దేరారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 8 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతమేర దొడ్డుబియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాలు నరకకూపాలుగా మారిపోయాయన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆహారం వికటించి తొమ్మిదిమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. నాణ్యమైన భోజనం పెట్టాలని డిమాండ్ చేస్తే కాంగ్రెస్ మంత్రులేమో ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక కుట్ర దాగి ఉందంటూ ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలో హాస్టళ్ల, గురుకులాల్లో అనేకమంది అభశుభం తెలియని విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడం, అనారోగ్యం , ప్రాణాలు కోల్పోవడం ఇలాంటి ఘటనలతో ఆవేదన కలుగుతుందన్నారు. రాష్ట్రంలో గురుకులాల్లో తప్పిదాలను సరిదిద్దుకోకుండా చోద్యం చూస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ వైఖరితో మాసబ్‌ట్యాంక్ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖలో నిధుల్లేకుండా వెలవెలబోతున్నదని అన్నారు. విద్యార్థుల కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల సంఖ్యను పెంచుతామంటూ హామీలు గుప్పించిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. టార్గెట్లేమో వందలు అమలు మాత్రం పదుల సంఖ్యలోనా అంటూ ప్రశ్నించారు.

విద్యార్థుల తల్లిదండ్రులేమో అప్పులు చేసి పిల్లలను విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు పంపించగా, ఆర్థిక భారంతో సతమతమవుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు, అత్యంత వెనుకబడిన తరగతుల వారికి రూ. 400 కోట్లు, గిరిజన సబ్సిడీ పథకాలకు రూ. 300 కోట్లు కేటాయిస్తామని చెప్పారు, కానీ ఖర్చు చేసింది అరకొర మాత్రమే అన్నారు.

# కొంతమంది కోసం రాజ్యాంగం తాకట్టు

### ఆ అంశం చర్చకు రాకుండా లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ ప్రయత్నం: ఎంపి చామల

**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని కొంత మంది వ్యక్తులకోసం ఎన్‌డిఎ ప్రభుత్వ పెద్దలు తాకట్టుపెట్టే కుట్రలు చేస్తున్నదని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై మీద చర్చ జరుగాలని శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయినరోజే మేము ఇండియా కూటమి పట్టుపట్టాము కానీ ఎన్‌డిఎ పాలకులు అడ్డుకొంటున్నారని ఆవేదన చెందారు. బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఎన్‌డిఎ పాలకులు అడుగడుగున ఉల్లంఘిస్తున్నారని ఆయన ఆరోపించారు. 400 మంది ఎంపిలు బిజెపి గెలిచి వుంటే రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేసే ఆలోచన ఉండేదని ఆయన భాష్యం చెప్పారు. దేశప్రజలు సహకరించలేదని ఆయన వివరించారు. నేను పార్లమెంట్ సభ్యుడిగా కొత్తగా ఎన్నికైనాను ఉభయ సభల్లో కూడా ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం అంశంపై చర్చ రాకుండా లోక్‌సభలో స్పీకర్, రాజ్యసభలో చైర్మన్ ప్రయత్నం చేశారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ సస్పెన్స్‌కు తెర



## హైబ్రిడ్ మోడల్‌లోనే మ్యాచ్‌లు

### ఐసిసి, పిసిబి మధ్య కుదిరిన ఒప్పందం

### ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకూ టోర్నీ

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025 నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకూ తలెత్తిన గందరగోళానికి ఎట్టకేలకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) తెరదించింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) షరతులకు ఐసిసి అంగీకరించింది. ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించాలని అధికారికంగా నిర్ణయించింది. ఈ మెగా క్రికెట్ టోర్నీ నిర్వహణకు సంబంధించి ఐసిసి, పిసిబి మధ్య ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం 2026లో భారత్‌లో జరిగే టి20 ప్రపంచ కప్ ఆడేందుకు పాక్ జట్టు భారత్‌కు రావడం లేదు. అంటే టీమ్ ఇండియా మ్యాచ్‌లు వేరే చోట నిర్వహించడం వల్ల పాకిస్థాన్ మ్యాచ్‌లు కూడా వేరే చోట నిర్వహించాల్సి వస్తుంది. ఐసిసితో జరిగిన సమావేశంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించింది. దీనిప్రకారం టీమిండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఒకవేళ టీమ్ ఇండియా ఫైనల్ చేరితే ఆ మ్యాచ్ కూడా దుబాయ్‌లోనే జరగనుంది. అంటే భారత్ పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్ జరిగితే ఆతిథ్య దేశం దుబాయ్ వెళ్లాల్సి ఉంటుంది. హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించాలని ఐసిసి పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు షరతు విధించింది. ఆ క్లాజుకు ఐసిసి కూడా ముందుకొచ్చింది. ఆ నిబంధన ప్రకారం 2026లో భారత్, శ్రీలంక వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న టి20 ప్రపంచకప్‌ను శ్రీలంకలోని కొలంబో వేదికగా నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే, పాకిస్థాన్‌లో భారత జట్టు మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాన్ని కోల్పోయినందుకు పిసిబికి ఎలాంటి పరిహారం ఇవ్వడానికి ఐసిసి నిరాకరించింది. అయితే, 2027 తర్వాత ఐసిసి మహిళల ట్రోఫీని నిర్వహించేందుకు ఐసిసి సుముఖత వ్యక్తం చేసింది. నిజానికి ఇప్పటి వరకు ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటించకపోవడానికి ప్రధాన కారణం భారత్‌పాక్ మధ్య జరిగిన టగ్ ఆఫ్ వార్. ఒకవైపు టీమ్ ఇండియాను పాక్ పంపేందుకు భారత ప్రభుత్వం అంగీకరించకపోగా, మరోవైపు పిసిబి కూడా హైబ్రిడ్ మోడల్‌కు మేం సిద్ధంగా లేమని పట్టుదలగా ఉంది. అయితే ఇప్పుడు టోర్నీని హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించేందుకు పిసిబి అంగీకరించినందున ఈ టోర్నీ షెడ్యూల్ కూడా త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఫిబ్రవరి నెలాఖరులో టోర్నీ ప్రారంభమయ్యే అవకాశంఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుండి మార్చి9వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొంటాయి మరియు ఆ 8 జట్లను 4 జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపు నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీస్‌లో గెలిచిన జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది.



## వర్షంతో భారత్, ఆసిస్ మూడో టెస్టు బ్రేక్

### 13.2 ఓవర్ల వద్ద అర్థంతరంగా ముగిసిన తొలి రోజు మ్యాచ్

**న్యూఢిల్లీ:** టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టుకు వర్షం ఆటంకం కలిగించింది. వరణుడి కారణంగా బ్రిస్బేన్‌లో తొలి రోజుఆట అర్థం తరంగాముగిసిపోయింది. ఇరు జట్లమధ్య గబ్బా మైదానంలో శనివారం మూడో టెస్టు ప్రారంభమైంది. వర్షం కారణంగా టాస్ అలస్యమైంది. తర్వాత కాస్త తెరిపినివ్వడంతో అట మొదలైంది. టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నేపథ్యంలో ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కొత్త బంతితో బరిలోకి దిగాడు. మరో ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు మహ్మద్ సిరాజ్, అకాశ్ దీప్ కూడా వరుస ఓవర్లలో బౌలింగ్ చేశారు. అయితే అస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో 13.2 ఓవర్ల అట ముగిసిన తర్వాత మరోసారి వర్షం అంతరాయం కలిగించింది. దీంతో భోజన విరామం వరకూ అటను వాయిదా వేశారు. కానీ వర్షం మాత్రం తగ్గకపోవడంతో రెండో సెషన్ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే అ తర్వాత కూడా ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో మైదానాన్ని కవర్లతో కప్పేశారు. వర్షం వల్ల మ్యాచ్ కొనసాగే పరిస్థితి లేనందువల్ల అంతటితో తొలి రోజు అటను ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో శనివారం నాటి అట పూర్తయ్యే సరికి అస్ట్రేలియా 13.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా 19 పరుగులు, నాథన్ మెక్‌స్వీనీ 4పరుగులతో క్రీజులోఉన్నారు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామున రెండో రోజు ఆట మొదలు కానుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5.20 నిమిషాలకు మొదలై కనీసం 98 ఓవర్ల పాటు, మ్యాచ్ సాగనుంది. ఇక బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా అస్ట్రే లియాతో 5 టెస్టులు అడేందుకు టీమిండియా అక్కడకు వెళ్లింది. ఇందులో కనీసం 4 మ్యాచ్‌లు గెలిస్తేనే రోహిత్ సేన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 ఫైనల్‌కు నేరుగా అర్హత సాధిస్తుంది. ఈ క్రమంలో పెర్త్ టెస్టులో విజయంతో సిరీస్ మొదలు పెట్టిన భారత్, అడిలైడ్లో మాత్రం ఆసీస్ ముందు తలవంచింది. పింక్ బాల్ టెస్టులో మరోసారి కంగారూ జట్టు చేతిలో ఓడిపోయింది. ఫలితంగా ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది.

## వరల్డ్ టూర్ నుండి భారత్ ఔట్

### లీగ్‌తోనే ముగిసిన గాయత్రి-ట్రెసా పోరు

**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్-2024 ఫైనల్స్ నుంచి భారత జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ లీగ్ దశలోనే ఇంటి దారిపట్టింది. మొదటిసారి ఈటోర్నీకి అర్హత సాధించిన గాయత్రి-ట్రెసా జంట సెమీ ఫైనల్స్ చేరాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిపోయింది. గ్రూప్ ఎలో భాగంగా చైనాలోని హాంగ్జౌలో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో గాయత్రి-ట్రెసా ద్వయం 17-21, 13-21తో ప్రపంచ నాలుగో ర్యాంక్ జంట, జపాన్‌కు చెందిన నామి మసుయామా-చిహారు షిడా చేతిలో ఓడిపోయింది. గ్రూప్ ఎలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన చెనాకు చెందిన లియు షెంగ్ షు-టాన్ నింగ్, నామి మసుయామా-చిహారు షిడా జోడీలు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మూడో స్థానంలో నిలిచిన గాయత్రి-ట్రెసా జాలీ జోడీకి 32,500 డాలర్లు (భారత్ కరెన్సీలో 27 లక్షల 56 వేల రూపాయల ప్రైజ్ మనీ లభించింది.

# టి20 సిరీస్ ప్రోటీస్ జట్టు కైవసం



### దక్షిణాఫ్రికా చేతిలో 7వికెట్ల తేడాతో పాకిస్థాన్ చిత్తు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో రెండో టి20లో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. పర్యాటక జట్టును 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఈ క్రమంలో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే పాక్‌తో టి20సిరీస్‌ను 2-0తో ప్రోటీస్ జట్టు కైవసం చేసుకుంది. కాగా మూడు టీ20, మూడు వన్డే, రెండు టెస్టులు ఆడేందుకు పాకిస్థాన్ క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా దర్బన్ వేదికగా జరిగిన తొలి టి20లో దక్షిణాఫ్రికా 11 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై గెలిచింది. ఈ క్రమంలో సెంచూరియన్ వేదికగా రెండో టి20లో ఇరుజట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లలో కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 11 పరుగులు చేసి విఫలం కాగా, సయీమ్ ఆయుబ్ అద్భుత ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. మొత్తంగా 57 బంతులు ఎదుర్కొన్న ఆయుబ్ 11 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 98 పరుగులు సాధించి ఆఖరి వరకూ అజేయంగా నిలిచాడు. మిగతా వాళ్లలో వన్‌డౌన్ బ్యాటర్ బాబర్ ఆజం 20 బంతుల్లో 31 పరుగులు, ఆరోస్థానంలో వచ్చిన ఇర్ఫాన్‌ఖాన్ 16 బంతుల్లో 30 చేసి రాణించారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో పాకిస్థాన్ 5 వికెట్లు నష్టపోయి 206 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మన్ 2 వికెట్లు, డయాన్ గాలియెమ్ 2 వికెట్లు తీయగా, జార్జ్ లిండే ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఇక పాక్ విధించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. పాక్ యువపేసర్ జహన్‌బాద్ ఖాన్ ఓపెనర్ రియాన్ రికెల్టన్‌ను రెండు పరుగుల వద్ద పెవిలియన్‌కు పంపాడు. వన్‌డౌన్ బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్ 12 పరుగులను కూడా తక్కువ స్కోరుకే పరిమితం చేశాడు. అయితే, మరో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ విధ్వంసం ముందు పాక్ బౌలర్లు తలవంచకతప్పలేదు. రీజా 63 బంతుల్లోనే 7 ఫోర్లు, 10 సిక్స్‌ల సాయంతో ఏకంగా 117 పరుగులు సాధించాడు. ఇక రీజాకు తోడుగా రాసీ వన్ డెర్ డసెన్ మెరుపు ఇన్నింగ్స్ 38 బంతుల్లో 66 పరుగులతో అజేయంగా నిలిచాడు. ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్ రీజా విధ్వంసకర సెంచరీ, డసెన్ ధనాధన్ బ్యాటింగ్ కారణంగా దక్షిణాఫ్రికా 19.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

## హైదరాబాదీ స్టార్ పేసర్‌పై వేటు


### భారత టి20, వన్డేలో చోటు దక్కని అరుంధతీ రెడ్డి



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ నేపథ్యంలో భారత మహిళల జట్టు ఎంపికలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నిలకడగా ఆడుతున్న హైదరాబాద్ పేసర్ అరుంధతీరెడ్డిపై సెలక్షన్ కమిటీ వేటు వేయడం చర్చనీయాంశంగా మారింది. కాగా సొంతగడ్డపై భారత్-వెస్టిండీస్ మహిళల జట్టుతో టి20, వన్డే సిరీస్ ఆడనున్న తరుణంలో అనుభవజ్ఞురాలైన అరుంధతీరెడ్డిని తప్పించారు. రెండు ఫార్మాట్లలోనూ ఆమెకు ఉద్వాసన పలకడం గమనార్హం. నిజానికి జట్టులో చోటు కోల్పోయేంత పేలవంగా ఆమె ప్రదర్శన అయితేలేదు. కుదురుగా బౌలింగ్ చేస్తున్న ఆమె వికెట్లు లేదంటే పరుగుల కట్టడితో ఆకట్టుకుంటోంది. అయినప్పటికీ వేటు వేయడం గమనార్హం. ఇక విండీస్ సిరీస్ నేపథ్యంలో భారత జట్టులో ముగ్గురు కొత్త ముఖాలకు చోటిచ్చారు. ప్రతిక రావల్, తనూజ కన్వర్‌లను తొలిసారి వన్డే జట్టులోకి తీసుకోగా, నందిని కశ్యప్, రాఘవి బిస్త్‌లను తొలిసారి టి20 జట్టులోకి ఎంపిక చేశారు. ఈ రెండు జట్లకు రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. ముందుగా భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ జరుగుతుంది. నవీ ముంబైలోని డీవైపాటిల్ స్టేడియంలో ఈ నెల 15, 17, 19 తేదీల్లో టి20 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం వడోదరలో ఈ నెల 22, 24, 27 తేదీల్లో మూడే వన్డేల సిరీస్ జరుగుతుంది. ఇక ఈ రెండు సిరీస్‌లకు షఫాలీ వర్మను కూడా ఎంపిక చేయలేదు.

# గ్లోబల్ రిచ్ ఫ్యామిలీస్ వీళ్లే !

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రపంచంలోని 25 సంపన్న కుటుంబాల లిస్టును బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసింది. ఈ యేడాది వీరి సంపద రూ.34.5 లక్షల కోట్లు పెరిగింది. కన్స్యూమర్ రిటైల్ కంపెనీ వాల్‌మార్ట్ నడుపుతున్న వాల్టన్ కుటుంబం ఈ లిస్టులో టాప్లో ఉంది. అయితే గతేడాది రెండో స్థానంలో ఉండగా ఈ కుటుంబం మొత్తం సంపద విలువ రూ.36.7 లక్షల కోట్లు. గతేడాది కంటే రూ.14.6 లక్షలకోట్లు ఎక్కువ. యుఎఇ, ఖతార్ రాజ కుటుంబాలు ఈ లిస్టులో రెండు ఇంకా మూడోస్థానాల్లో ఉన్నాయి. ఈ లిస్టులో 8.45 లక్షల కోట్ల మొత్తం సంపద విలువతో భారతీయ వ్యాపార వేత్త, బిలియనీర్, అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ కుటుంబం 8వస్థానంలో ఉంది. ఇండియాకి చెందిన మిస్త్రీ కుటుంబం రూ.3.5లక్షల కోట్లతో 23వ స్థానంలో నిలిచింది. షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఈ కుటుంబానికి చెందిందే. ప్రపంచంలోని టాప్ 25 సంపన్న కుటుంబాల మొత్తం సంపద రూ.211 లక్షల కోట్లు. గత కొన్ని సంవత్సరాలుగా 70 కంటే ఎక్కువ కుటుంబాలు ఈ లిస్టులో టాప్ 25 కుటుంబాలలో చేరాయి. వాల్టన్ కుటుంబం: 1950లో సామ్ వాల్టన్ అమెరికాలో ఫైవ్ అండ్ డైమ్ స్టోర్‌లను ప్రారంభించాడు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 10,600స్టోర్స్ ఉన్నాయి. వాల్‌మార్ట్‌లో46వాటా ఉంది. ఫ్రాన్స్‌కు చెందినహెర్మేస్ కుటుంబం: ప్రపంచంలో నాల్గవ అత్యంత సంపన్న కుటుంబం.



వీరికి ఒక ఫ్రెంచ్ లగ్జరీఫ్యాషన్ కంపెనీఉంది. 1837లో థియరీ హెర్మేస్ గుర్రపు బ్రీడల్స్ తయారు చేసే వ్యాపారాన్ని ప్రారంభించారు. మార్స్ కుటుంబం: పోలియోతో బాధపడుతున్న ఫ్రాంక్ మార్స్ 1902లో క్యాండీ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఈ బిజినెస్ మిల్కీ వె, స్నికర్స్ బార్‌కు ప్రసిద్ధిచెందిింది. ఇప్పుడు ప్రపంచంలోని ఈ 7వ అత్యంత సంపన్న కుటుంబం దృష్టి పెంపుడుజంతువుల ఉత్పత్తులపై ఉంది. అంబానీ కుటుంబం: ధీరూభాయ్‌అంబానీ 1955లో రిలయన్స్ కమర్షియల్‌కార్పొరేషన్ కంపెనీని స్థాపించారు. వెస్టర్న్ దేశాలకు సుగంధ మసాలాలు ఎగుమతి చేసే వ్యాపారాన్ని ప్రారంభించారు. నేడు రిలయన్స్‌కి టెలికాం, పెట్రోలియం, రిటైల్ సహా ఇతర వ్యాపారాలు ఉన్నాయి. అంబానీ కుటుంబం సంపద భారతదేశ జిడిపి 10%, కుటుంబ వ్యాపారాలు 2024 సెప్టెంబర్‌లో విడుదల చేసారు. దీని ప్రకారం అంబానీ కుటుంబం మొత్తం విలువ రూ.25.75 ట్రిలియన్లు, అంటే భారతదేశ జిడిపిలో 10%. బార్క్లేస్‌హురున్ ఇండియా నివేదిక ప్రకారం, రిలయన్స్ ఇండస్ట్రీస్ కుటుంబ వ్యాపార సామ్రాజ్యం ఇంధనం, రిటైల్ అండ్ టెలికాం రంగాలలో విస్తరించి ఉంది.

## ఆధార్ గడువు మరోసారి పొడిగింపు

**ముంబై, డిసెంబరు 14:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగియనున్న వేళ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరో మారు పెంచుతున్నట్లు ఉదయ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 2025 జూన్ 14 వరకు అంటే ఏకంగా ఆరు నెలలు గడువు పెంచింది. దీనితో ఆధార్ కార్డులో చిరునామాను వెంటనే మార్చుకునే వారు ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోండి. యూఐడీఏఐ నిబంధనల ప్రకారం ప్రతి పదేళ్లకో సారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. దీని కోసం ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు మై ఆధార్ పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచిత గడువు ముగిశాక ముందులాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీతో లాగిన్ అయిన వెంటనే మీ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అందులోని వివరాలన్నీ సరైనవో, కాదో చెక్ చేసుకోండి. ఒకవేళ వీటిలో సవరణ ఉంటే చేయాలి. లేదా ఉన్న వివరాలను వెరిఫై చేసుకొని నెక్స్‌పై క్లిక్ చేయాలి. తర్వాత కనిపించే డ్రాప్ డౌన్ జాబితా సాయంతో డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్ చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేయాలి. 14 అంకెల అప్డేట్ రిక్వెస్ట్ నంబర్ వస్తుంది. దీని ద్వారా అప్డేట్ స్టేటస్ ఎక్కడివరకు వచ్చిందో దానికి చెక్ చేసుకోవచ్చు.




## ఎస్‌బిఐ వడ్డీరేట్ల సవరణ

**ముంబై, డిసెంబరు 14:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. వివిధ రుణాలకు ప్రామాణికంగా తీసుకునే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ (ఎంసిఎల్‌ఆర్) రేట్లను సవరించినట్లు తెలిపింది. సవరించిన కొత్త రేట్లను డిసెంబర్ 15, 2024 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఈ కొత్త రేట్లు జనవరి 15, 2025 వరకు అమలులో ఉంటాయని తెలిపింది. వడ్డీరేట్లలో కీలక మార్పులు వివిధ రుణాలపై వడ్డీ రేట్లలో మార్పులకు కారణం కావచ్చు. అందులో హోమ్ లోన్స్, పర్సనల్ లోన్స్ వంటివి సైతం ఉంటాయి. ఆ వివరాలు తెలుసుకుందాం. ఎస్‌బీఐ లెండింగ్ రేట్లను అన్ని టెన్యూర్లపై ఎలాంటి మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగిస్తోంది. ఎస్‌బిఐ ఓవర్ నైట్ ఎంసీఎల్‌ఆర్, నెలరోజుల ఎంసీఎల్‌ఆర్ రేటు ప్రస్తుతం 8.20 శాతంగా ఉంది. ఇక మూడు నెలల ఎంసీఎల్‌ఆర్ రేటు 8.55 శాతం, ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ రేటు 8.90 శాతంగా ఉన్నాయి. ఆటో రుణాలకు లింక్ అయి ఉండే యేడాది టెన్యూర్ ఎంసీఎల్‌ఆర్ రేటు 9 శాతంగా ఉంది. రెండేళ్లు, మూడేళ్ల ఎంసీఎల్‌ఆర్ రేట్లు వరుసగా 9.05 శాతం, 9.10 శాతంగా ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే పర్సనల్ లోన్లు రెండేళ్ల ఎంసీఎల్‌ఆర్ రేటుతో లింక్ అయి ఉంటాయి. ఈ ఎంసీఎల్‌ఆర్ రేటు ఆధారంగానే ఎస్‌బీఐ లోన్ వడ్డీరేట్లను లెక్కిస్తారు. ప్రస్తుతం రెండేళ్ల ఎంసీఎల్‌ఆర్ రేటు 9.05 శాతంగా ఉంది. ఈ రేటు కన్నా తక్కువకు పర్సనల్ లోన్స్ ఇచ్చేందుకు అవకాశం లేదు. ఆపైన క్రెడిట్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ, రుణమొత్తం, టెన్యూర్ వంటి కీలక అంశా లను పరిగణనలోకి తీసుకుని ఎంత వడ్డీ రేటుకు లోన్ ఇవ్వాలని బ్యాంక్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం ఎంసీఎల్‌ఆర్ రేటులో మార్పు చేయలేదు కాబట్టి రుణాల వడ్డీ రేట్లలోనూ ఏ మార్పులు ఉండవు. ఇఎంఐలు సైతం పెరగడవు. ప్రస్తుతం చెల్లిస్తున్న ఇఎంఐలనే చెల్లించాల్సి ఉంటుంది.




## ఐపిఓకు ఎన్‌ఎసిడిఎసి ఇన్‌ఫ్రా

**ముంబై, డిసెంబరు 14:** ఎన్ఏసీడీఏసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఐపీవోకు రానుంది. కొత్తగా ఐపీవోపై బెట్టింగ్ వేయాలనుకుంటున్న వారికి ఇది ఒక శుభ సమయంగా చెప్పుకోవచ్చు. ఎస్ఎమ్ఈ కేటగిరీలో వస్తున్న ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.10.01 కోట్లను కమీకరించాలని చూస్తోంది. ఇందుకోసం కంపెనీ 28.6 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయిస్తోంది. ఈ క్రమంలో కంపెనీ ఐపీవో డిసెంబర్ 17 నుంచి డిసెంబర్ 19 వరకు బెట్టింగ్ వేసేందుకు దరఖాస్తుదారులకు అందుబాటులో ఉండనుంది. అలాగే షేర్ల అలాట్మెంట్ డిసెంబర్ 20న, కంపెనీ షేర్ల లిస్టింగ్ డిసెంబర్ 24న ఉండనుందని తెలుస్తోంది. కంపెనీ షేర్లు బీఎస్ఈ ఎస్ఎమ్ఈ కేటగిరీలో లిస్టింగ్ కోసం వస్తోంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.3335గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 4000 షేర్లుగా ఉంచింది. దీంతో సాధారణ ఇన్వెస్టర్లు కనీసం ఒకలాట్ కొనుగోలు చేయటానికి రూ.1.40 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రేమార్కెట్లో ఐపీవో ఓపెన్ కావటానికి ముందుగానే షేర్ రికార్డు ర్యాలీని చూస్తోంది. ఒక్కో షేరుపై దాదాపు 60శాతం ప్రీమియం ధర పలుకుతోంది. అంటే కంపెనీ షేర్లు ఒక్కోటి లిస్టింగ్ రోజున రూ.56 వద్ద జాబితా అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఇష్యూ గరిష్ఠ ప్రైస్ బ్యాండ్ ధరపై ఒక్కో షేరుకు రూ.21 ప్రీమియం పలుకుతోంది. కంపెనీ ప్రమోటర్లుగా ఉన్న హేమంత్ శర్మ, ఉమా శర్మ, ఆశిష్ సక్సేనాకు 95.9 శాతం వాటాను హోల్డ్ చేస్తుండగా.. ఐపీవో లిస్టింగ్ తర్వాత ఇది 67.13 శాతానికి తగ్గనుంది. ఈ క్రమంలో కంపెనీ రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం, క్యూఐబీలకు 50 శాతం, నాన్ ఇన్స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం షేర్లను రిజర్వు చేసింది.




# వాణిజ్యం

## జెఎస్‌డబ్ల్యూ నుంచి భూషణ్ స్టీల్‌కు వాటాల బదలీ

**ముంబై, డిసెంబరు 14:** సుప్రీం కోర్టు ఆమోదం మేరకు భూషణ్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్‌కు చెందిన రూ.4,025 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్ మెంట్రేట్(ఈడీ) జేఎస్‌ఐబ్ల్యూ స్టీల్‌కు అందజేసింది. దీనికి సంబంధించి ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ తాజా వివరాలు. ఎన్‌సీఎల్ ఆమోదం మేరకే జేఎస్‌క్యూబ్ల్యూ స్టీల్ కంపెనీలో మేజర్ వాటాలు కొనుగోలు చేసినట్లు గుర్తించడంతో ఆస్తులు అందజేస్తున్నట్లు గుర్తించారు. ఏ బ్యాంకు రుణ చెల్లింపుల్లో మోసం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలపై 2019లో భూషణ్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్‌పై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఈ) కింద ఆస్తులను జప్తు చేసింది. అంతకుముందు నెలలో ఆ రుణాలు చెల్లించలేక కంపెనీ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఆ సమయంలో భూషణ్ పవర్ అండ్ స్టీల్ సమస్యకు సంబంధించి జీఎస్ ఐబ్ల్యూ స్టీల్ పరిష్కార ప్రణాళికను ఎన్సీఎల్ ఆమోదించింది. తర్వాత ఈడీ ఆస్తులను జప్తు చేసింది. ఎన్సీఎల్ ఆమోదంతోనే కంపెనీలో వాటాను చేజిక్కించుకునేందుకు బిడ్ వేసినట్లు సుప్రీం కోర్టులో జేసీడబ్ల్యూ స్టీల్ స్పష్టం చేసింది. విచారణ జరిపిన కోర్టు ఇటీవల ఆమోదం తెలిపింది. జీఎస్‌డబ్ల్యూ స్టీల్‌ను 1982లో సజ్జన్ జిందాల్ స్థాపించాడు. జిందాల్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ (జిస్కో), జిందాల్ విజయనగర్ స్టీల్ లిమిటెడ్ (జేవీఎస్‌ఈఎల్) కలిసి జిందాల్ స్టీల్‌గా ఏర్పడ్డాయి. ఈ కంపెనీ యూఎస్‌లో ఏటా 35.7 మిలియన్ టన్నుల (ఎంటీపీఏ) ఉత్పత్తి కలిగి ఉంది. దీని అతిపెద్ద తయారీ యూనిట్ కర్ణాటకలోని విజయనగరంలో ఉంది. ఇది దేశంలోనే అతిపెద్ద సింగిల్ లొకేషన్ ఉక్కు ఉద్పోత్తి కేంద్రం.



## 3 బైక్‌లకు హీరో మోటోకార్ప్ గుడ్‌బై

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ హీరో మోటోకార్ప్ మూడు మోటార్ సైకిళ్లకు గుడ్‌బై చెప్పింది. 200 సిసి కేటగిరీలో రెండు, కమ్యూటర్ సెగ్మెంట్‌లో ఒక బైక్ ఉత్పత్తిని నిలిపివేసింది. 200సిసి సెగ్మెంట్‌లో ఎక్స్‌ట్రీమ్ 200ఎస్ 4వితో పాటు, హీరో ఎక్స్ పల్స్ 200టి హీరోగుడ్‌బై చెప్పింది. ఒకప్పుడు స్ప్లెండర్‌తో సమానంగా ఆదరణకు నోచుకున్న పాపులర్ బైక్ అయిన ప్యాషన్ ఎక్స్‌టెక్‌ను కూడా ఆపేసింది. మెరుగైన విక్రయాలు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు వెబ్‌సైట్‌లోనూ ఆయా మోడళ్లను తొలగించింది. హీరో మోటోకార్ప్ 200సిసి సెగ్మెంలో ఎక్స్‌పల్స్ 200 4వి, ఎక్స్‌పల్స్ 200టి, ఎక్స్‌ట్రీమ్ 200ఎస్ 4విని విక్రయిస్తోంది. ఇందులో ఎక్స్‌పల్స్ 200 4వి మినహా మిగిలిన రెండు బైక్స్‌ను హీరో నిలిపివేసింది. దీంతో ఈ సెగ్మెంట్‌లో ఎక్స్‌పల్స్ 200 4వి మాత్రమే అందుబాటులో ఉంది. దాన్ని కూడా త్వరలోనే ఆపేసే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దాని స్థానంలో 210 సిసిలో కొత్త ఎక్స్‌పల్స్‌తో రీప్లేస్ చేస్తారని తెలుస్తోంది. ఇక కమ్యూటర్ సెగ్మెంట్‌లో ప్యాషన్ ఎక్స్‌టెక్‌ను హీరో నిలిపివేసింది. ఈమోడల్ డ్రమ్, డిస్క్ వేరియంట్లో లభిస్తోంది. 113సిసి ఇంజిన్ కలిగిన ఈ బైక్, 4 స్పీడ్ గేర్‌బాక్స్ లతో బడ్జెట్ ఫ్రెండ్లీ మోటార్ సైకిల్‌గా గుర్తింపు పొందింది. అయితే ప్యాషన్ పేరుతో భవిష్యత్‌లో కొత్తగా ఏవైనా బైక్‌లు తీసుకొస్తారో, లేదో వేచిచూడాలి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14